WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, జూన్ 25, 2025 | సంపుటి - 21 | సంచిక 280 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## ప్రియుడితో కలసి తల్లిని చంపిన టెన్త్ విద్యార్థిని

- టీనేజ్ లవ్‌లో కూతురు
- మందలించినందుకు తల్లినే కాటికి పంపిన బాలిక
- మృతురాలు వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలుగా గుర్తింపు



02

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ఆరోపణ



# ఇరాన్-ఇజ్రాయిల్ యుద్ధం ముగిసింది

## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకారం

### ప్రకటించిన ఇరాన్, ఇజ్రాయెల్ అధికారిక మీడియా

- ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరిందన్న ట్రంప్
- చివరి క్షణం వరకు కొనసాగిన పరస్పర దాడులు
- కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు
- స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు

పశ్చిమాసియాలో యుద్ధం చల్లారినట్లే కన్పిస్తోంది. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు దేశాలు అంగీకరించాయి. ఇప్పటికే టెహ్రాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టగా.. సీజ్ ఫైర్‌ను తామూ అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ నుంచి అణుముప్పు తొలగిపోయిందని నెతన్యాహు అందులో పేర్కొన్నారు. ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించాడు. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసింది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించారు. ఆ పక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు. కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి.

వివరాలు 4లో..

## తొలి పిడి యాక్టు మిల్లర్

# ఆపని రేషన్ స్మగ్లింగ్

### ముప్పుతిప్పలు పెట్టి ముప్పై మందితో బెదిరింపు?



దాడులు జరిగిన హనుమాన్ సాయి రైస్‌మిల్



కొందరు అవినీతి అధికారులు, ప్రజాప్రతినిధుల స్వార్థం మూలంగా ఓ చిన్న కిరాణా కొట్టు నిర్వాహకుడు అతి పెద్ద అసాంఘిక శక్తిగా ఎదిగాడు. పేదల బియ్యాన్ని పెద్ద మొత్తంలో కొల్లగొడుతున్నాడు. ఈ విధంగా ఎనిమిదేళ్లలో వందల కోట్ల ఆస్తులు ఘడించి వీఐపీగా అవతారమెత్తాడు. రేషన్ అక్రమ దందాలో ప్రస్తుతం కొన్నిజిల్లాలనే శాసిస్తున్నాడు .వెరసీ డ్యూటీలోని ప్రభుత్వ అధికారుల్ని సైతం బెదిరించే స్థాయికి చేరాడు.కాగా ఇతగాడి వీఐపి ముసుగును సివిల్ సప్లై ఎన్ ఫోర్స్మెంట్ బృందం ఒకే రాత్రి తొలగించారు. ప్రత్యేక దాడులు జరిపి పట్ట పగలే చుక్కలు చూపించారు. ఇంతకీ ఎవరా అసాంఘిక శక్తి,అతను సాగిస్తున్న సామాజిక విధ్వంసమేంటి అనే ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే జగిత్యాల జిల్లాకు వెళ్లాల్సిందే.

## అధికారులనే బెదరగొట్టేందుకు యత్నం

- అయినా బెదరని ఎన్ ఫోర్స్మెంట్ బృందం
- ఎమ్మెల్యేలు,మంత్రుల పేర్లు వాడుకుంటూ దందా
- బంకరు సహా మిల్లులోగల భారీ నిల్వల స్వాధీనం
- జగిత్యాలలో సివిల్ సప్లై ఎన్ ఫోర్స్మెంట్ దూకుడు
- పక్కనే ఉండి పట్టించుకోని పోలీసులు



బియ్యాన్ని పరిశీలిస్తున్న అధికారులు

### ఎనిమిదేళ్లలో తొలిసారి..

సదరు మిల్లుకు చెందిన బాధ్యుడు ఓ చిల్లర కిరాణా కొట్టు నిర్వాహకుడిగా రేషన్ అక్రమ దందాలోకి దిగి పెద్దమొత్తంలో సంపాదించాడు.ఈ క్రమంలో 2017 లో ఇతనిపై పిడీ యాక్టు సైతం విధించబడింది. ఎలాగోలా అందులోంచి బయటపడ్డ సదరు ఈ అనకొండ ఇప్పటివరకూ రేషన్ స్మగ్లింగ్ సాగిస్తూనే ఉన్నాడు. ఎవరూ పట్టించుకోని ఈ దందాకు ఎన్ ఫోర్స్ మెంట్ బృందం ఎట్టకేలకు చెక్ పెట్టింది.

**కరీంనగర్ బ్యూరో,జూన్ 24(నినాదం):**

జగిత్యాల జిల్లా తిమ్మాపూర్,రఘురాముల కోటలో హనుమాన్ సాయి రైస్ మిల్లులో ఏండ్లతరబడి రేషన్ అక్రమ రవాణా జరుగుతోంది. ఇది అందరికీ తెలిసిన బహిరంగ రహస్యమే అయినా ఇప్పటివరకూ అడ్డుకున్నవారులేరు. గత టీఆర్ఎస్ ప్రభుత్వం మొదలు మిల్లులో దించుకున్న ప్యాడీ ఏనాడూ మిల్లింగ్ చేసిందేలేదని,రేషన్ బియ్యంతోనే వ్యవహారం చక్కబెడుతున్నారనేదానికి ఆధారాలున్నాయి. ఇలాంటివి అరికట్టేందుకు సర్కారు సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించినా సదరు ఈ మిల్లులో మాత్రం స్మగ్లింగ్ ఆగటంలేదు. స్థానికంగా దీనికి అడ్డుకట్టపడే అవకాశం లేదని భావించిన సివిల్ సప్లై ఎన్ ఫోర్స్ మెంట్ బృందం సోమవారం రాత్రి ఆకస్మిక దాడులు జరిపి పెద్ద మొత్తంలో రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు.

### కరెంటు బిల్లే పట్టిస్తది..

కాగా సదరు మిల్లులోకి అధికారులు ప్రవేశించారని తెలుసుకున్న ఆ మిల్లు యజమాని ఓ ముప్పై మందితో ఆగమేఘాలమీద అక్కడకు చేరుకుని అధికారులనే బెదరగొట్టి వెళ్లగొట్టేంత పనిచేసినట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డా అవిరేషన్ బియ్యం కాదని వారించినట్లు తెలిసింది. చివరగా మంగళవారం మిల్లులోని బియ్యంతో పాటు అప్పటికే నిండిఉన్న బంకర్ లోని బియ్యాన్ని సైతం అధికారులు స్వాధీన పరుచుకున్నారు. మిల్లు ఓనరు వాదన నేపథ్యంలో 2017 నుండి కరెంటు రీడింగ్ చెక్ చేస్తే అసలు బాగోతం బయటపడే ఛాన్సుంది.ప్రస్తుతం బంకర్ తో సహా స్వాధీన పర్చుకున్న మొత్తం బియ్యం,వాటిని మిల్లింగ్ చేస్తే ఎంత కరెంటు బిల్లు రావాలి, ఎంత ఉనుక రావాలి అనే మొదలగు లెక్కలు తీస్తే దొరికింది పిడిఎస్ బియ్యమా లేక మిల్లు బియ్యమా అనేది తేలిపోతుంది.



బంకరులో దాచిన బియ్యాన్ని బయటికి తీయిస్తున్న చిత్రం

**కాగా మంగళవారం మధ్యాహ్నాం మొదలైన పంచనామా ప్రక్రియ క్వాంటిటీ అధికంగా ఉండటంతో రాత్రయినా పూర్తికాలేదు. అదికాస్తా కంప్లీటయితే బాధ్యులపై అధికారులు ఏ ఏ కేసులు పెడతారనేది తేలనుంది. స్థానికులు మాత్రం గతంలో ఓసారి ప్రయోగించినా మార్పురాలేదని,కనుక మరోసారి పిడియాక్టు విధించాలని కోరుతున్నారు.**



# బనకచర్లకు తలూపిందే కెసిఆర్..

- దీనిపై అసెంబ్లీలో చర్చకు రావాలి
- రైతులే మా ప్రథమ ప్రాధాన్యం
- రైతును రాజు చేయడమే మా లక్ష్యం
- వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తున్నాం
- కెసిఆర్ ఎగ్గొట్టిన 7వేల కోట్లను కూడా జమచేసి చూపాం
- సన్నవడ్లకు 500 బోనస్ ఇస్తామని ఇచ్చిన ఘనత మా ప్రభుత్వానిదే
- రైతునేస్తం సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపేరిత ప్రసంగం

# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం

### నామినేటెడ్ పోస్టులు పొందిన వారు బాగా పనిచేయాలి
### జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రులు బాధ్యతగా వ్యవహరించాలి

- 18 నెలల కాంగ్రెస్ పాలన గోల్డెన్ పీరియడ్
- రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంది
- కులగణనతో మోడీకి సవాల్ విసిరిన ఘనత మనదే
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అభ్యర్థిని అధిష్టానం సూచిస్తుంది
- పార్టీ క్రమశిక్షణ తప్పిన వారిపై వేటుకు వెనకాడం
- పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**రాబోయే రోజుల్లో అనేక సవాళ్లు ఎదుర్కోబోతున్నామని సీఎం రేవంత్‌రెడ్డి పార్టీ నేతలకు తెలిపారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటి అనేక అంశాలు రాబోతున్నట్లు చెప్పారు. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పడు పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాలు నిర్దేశించుకొని పార్టీ నాయకులు పని చేయాలని సూచించారు.**



2లో..

**హైదరాబాద్,జూన్24(నినాదం):**

పదేళ్లపాటు తెలంగాలో కాంగ్రెస్‌దే అధికారమని, మరోమారు అధికారంలోకి తీసుకుని వచ్చేలా పార్టీనేతలు క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న వారు బాధ్యతలు తీసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత 18 నెలల కాంగ్రెస్ పాలన నిజంగానే గోల్డెన్ పీరియడ్ అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన పీఏసీ సమావేశంలో పలు కీలకమైన అంశాలపై చర్చించారు. పీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో సీఎం మాట్లాడారు. త్వరలో మార్కెట్, టెంపుల్ కమిటీల్లో నామినేషన్ పోస్టులు భర్తీ చేయాలన్నారు.



## ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులను ప్రోత్సాహించండి

- తెలంగాణలో ఉన్న అనుకూలతలను వివరించండి
- ఫ్రెంచ్ కంపెనీలు ఇక్కడికొచ్చేలా చొరవ తీసుకోవాలి
- 'ఇఫ్కీ' రౌండ్ టేబుల్ సమావేశంలో
- మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి


## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

జూలై 1నుంచే అమల్లోకి



# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు

- దీనిపై దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలి
- తెలంగాణ వాడుకోగా మిగిలిన నీటినే వాడుకుంటాం
- అనేక ప్రాజెక్టులు కడుతున్నా మేం అడ్డుకోవడం లేదు
- కేబినేట్‌లో సీఎం చంద్రబాబు వెల్లడి



5లో..

## మృత్యువులా దూసుకొచ్చిన లారీ

### వాహనాలపై దూసుకెళ్లడంతో ముగ్గురు మృతి

మృత్యువులా దూసుకువచ్చిన ఓ లారీ ముగ్గురిని పొట్టన పెట్టుకుంది. ఈ ప్రమాదంలో 16 మందికి గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా పరవాడ జాతీయ రహదారిపై లంకెలపాలెం కూడలి వద్ద సోమవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదం స్థానికులు, వాహనదారులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది.



5లో..

## కాంగ్రెస్ బలోపేతం అందరికీ అవసరం

- జగన్ కారణంగానే సింగయ్య మృతి
- వీడియో నిజాలను తప్పుపట్టడం దారుణం
- జిల్లా పర్యటనలో పిసిసి చీఫ్ షర్మిల

## దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

- విదేశాలకు పంపినట్లు పుకార్లు మాత్రమే
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్పష్టీకరణ



2లో..



## దేశంలోనే బ్లాక్ బాక్స్ విశ్లేషణ

పుణె, :

అహ్మదాబాద్ విమానప్రమాదం తరవాత విశ్లేషణ కోసం బ్లాక్ బాక్స్‌ను అమెరికా పంపినట్టు వస్తున్న ఊహాగానాలను కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్ నాయుడు మంగళవారంనాడు తోసిపుచ్చారు. 'అవన్నీ ఊహాగానాలే. బ్లాక్ బాక్స్ ఇండియాలోనే ఉంది. ప్రస్తుతం దీనిని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) పరిశీలిస్తోందని రామ్మోహన్ నాయుడు చెప్పారు. ఎప్పటిలోగా బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని వెలికితీసే అవకాశం ఉందని అడిగినప్పుడు, ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనీయండని అన్నారు. విమానం కూలిపోవడానికి ముందు ఏమి జరిగిందో లోతుగా తెలుసుకునేందుకు బ్లాక్ బాక్స్ డీకోడిరగ్ జరుగుతోందని ఇంతకుముందు మంత్రి చెప్పారు.అహ్మదాబాద్‌లో ఎయిరిండియా విమానం కుప్పకూలిన దుర్ఘటన యావత్ ప్రపంచాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే కుప్ప కూలడం వెనుక గల కారణాలను అన్వేషించేందుకు ఉన్నత స్థాయి దర్యాప్తును అధికారులు కొనసాగిస్తు న్నారు. ప్రమాదానికి కొద్ది క్షణాల ముందు ఈ విమానంలో అసలేం జరిగిందో తెలుసుకోనేందుకు అందరి దృష్టి ఇప్పుడు 'బ్లాక్ బాక్స్' విశ్లేషణపై పడిరది. ఈ నేపథ్యంలో బ్లాక్‌బాక్స్‌ను విచారణ కోసం విదేశాలకు పంపించారంటూ జరుగుతోన్న ప్రచారాన్ని కేంద్ర విమానయానశాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తోసిపుచ్చారు. అవన్నీ కేవలం ఊహాగానాలేనంటూ కొట్టిపారేశారు. ఫిక్కీ, కేంద్ర విమానయాన మంత్రిత్వశాఖ సంయుక్త ఆధ్వర్యంలో పుణెలో జరిగిన హెలికాప్టర్స్ అండ్ స్మాల్ ఎయిర్‌క్రాఫ్ట్స్ సమ్మిట్ 2025 సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా బ్లాక్ బాక్స్‌ను విదేశాలకు పంపిస్తున్నారా? అని విలేకర్లు అడగ్గా.. 'అవన్నీ కేవలం ఊహాగానాలే. బ్లాక్‌బాక్స్ భారత్‌లోనే ఉంది. దీన్ని ప్రస్తుతం ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో పరిశీలిస్తోంది' అని స్పష్టం చేశారు. ఎప్పటివరకు దీంట్లోని డేటాను పొందొచ్చని మరో ప్రశ్నకు స్పందిస్తూ.. 'ఇది చాలా సాంకేతికతతో కూడిన వ్యవహారం. ఏఏఐబీ దర్యాప్తు చేపట్టి మొత్తం పక్రియను పరిశీలించనివ్వండి' అన్నారు. జూన్ 12న లండన్ వెళ్లేందుకు అహ్మదాబాద్ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయిన విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే ఓ వైద్య కళాశాల వసతిగృహంపై కూలడం పెను విషాదం నింపింది. ఈ ఘటనలో 240 మంది ప్రయాణికులతో పాటు 270మంది ప్రాణాలు కోల్పోగా.. విమాన ప్రయాణికుల్లో ఒకే ఒక్కరు ప్రాణాలతో బయటపడ్డారు. ఈ క్రమంలో జూన్ 13న ఎయిరిండియా బోయింగ్ 787 -8 డ్రీమ్‌లైనర్ విమానం బ్లాక్ బాక్స్‌ను అధికారులు ఘటనా స్థలంలో స్వాధీనం చేసుకున్నారు. బ్లాక్ బాక్స్ అనేది విమానంలో ఏం జరిగిందో అన్న సమాచారాన్ని రికార్డు చేసే ఓ చిన్న పరికరం. ఇది విమాన ప్రమాదాల దర్యాప్తులో దీన్ని డీకోడ్ చేయడం వల్ల విమాన ప్రమాదానికి కొన్ని క్షణాల ముందే ఏం జరిగిందో తెలుసుకొనేందుకు ఉపయోగపడుతుంది.

## పెరగనున్న రైల్వే టిక్కెట్ ధరలు

న్యూఢిల్లీ :




రైల్వే ప్రయాణికులకు ఇది షాకింగ్ న్యూస్. జూలై 1వ తేదీ నుంచి రైల్వే టికెట్ ధరలు పెరగనున్నాయి. నాన్ ఎసి మెయిల్/ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధరపై కిలోమీటరకు పైసా, ఎసి తరగతి టికెట్ ధర కిలోమీటర్‌కు రెండు పైసలు పెరుగనుంది. ఈ విషయాన్ని కొన్ని మీడియా సంస్థలు వెల్లడిరచాయి. దీనిపై అధికారిక ప్రకటన ఇంకా రావాల్సి ఉంది. చాలా రోజుల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తున్నారు. తత్కాల్ టికెట్ బుక్ చేసుకోవాలంటే.. ఆధార్ అథంటికేషన్ తప్పనిసరని రైల్వే శాఖ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ మార్పు జూలై 1 నుంచి అమలులోకి రానుంది. దీంతో పాటే సమరించిన టికెట్ ధరలు కూడా అమలులోకి వస్తాయని తెలుస్తోంది. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకూ సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు.. 500 కిలోమీటర్లు దాటితే పైసా చొప్పున చెల్లించాలి. సెలవారీ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పు ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ప్రియుడితో కలసి తల్లిని చంపిన టెన్త్ విద్యార్థిని

**హైదరాబాద్, నినాదం:**

హైదరాబాద్ జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. సొంత కూతురే తల్లిని హత్య చేయించింది. అర్ధరాత్రి ఈ హత్య జరిగింది. హైదరాబాద్ శివారులోని జీడిమెట్లలో జరిగిన తల్లి హత్య కేసు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఓ పదో తరగతి చదువుతున్న బాలిక, ఆమె ప్రేమికుడు శివ, అతని తమ్ముడు కలిసి దారుణంగా తల్లి అంజలిని హత్య చేసిన ఘటన ఒక్కసారికి నగరాన్ని ఉలిక్కిపడేలా చేసింది. ప్రేమకు అడ్డు చెప్పిందనే కారణంతో కన్నతల్లిని పదో తరగతి చదివే కుమార్తె ప్రియుడితో కలిసి హతమార్చింది. మృతురాలు అంజలి.. తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ మునిమనవరాలు కావడం గమనార్హం. పోలీసుల కథనం ప్రకారం.. విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ యువకుడు పరిచయమయ్యాడు. అతడితో ప్రేమాయణం సాగించిన బాలిక ఇంటి నుంచి వెళ్లి పోయింది. తన కుమార్తె కనిపించడం లేదని తల్లి జీడిమెట్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు దర్యాప్తు చేస్తున్న క్రమంలో గత రాత్రి ప్రియుడితో కలిసి బాలిక ఇంటికి వచ్చింది. నిద్రిస్తున్న తల్లి అంజమ్మ గొంతు నులిమి, కర్రతో తలపై కొట్టి చంపినట్టు సమాచారం. ప్రియుడు, అతడి తమ్ముడితో కలిసి బాలిక ఈ దారుణానికి పాల్పడినట్టు పోలీసులు తెలిపారు. ఘటన అనంతరం నిందితులు అక్కడి నుంచి పరారయ్యారు. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం బాలికను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నట్టు సమాచారం. అయితే.. ఈ దారుణ ఘటనపై నిందితురాలు తేజశ్రీ చెల్లి ప్రియచెప్పిన వివరాల మేరకు ..ట్యూషన్ నుంచి వస్తున్న నన్ను మా అక్క గల్లీ లోనే ఆపిందని, అమ్మ ఒక ఐటమ్‌ను తీసుకుని రమ్మంది. పదా వెళ్దాం అని తీసుకెళ్లిందని తెలిపింది. 20 నిమిషాల తర్వాత అక్కా నేను ఇంటికి చేరుకున్నామని, అప్పటికే కిచెన్ లో అమ్మ స్పృహ లేకుండా పడి ఉందని పేర్కొంది. అమ్మను నేను చూసుకుంటా.. నువ్వు బయటకు వెళ్ళి మీ ఫ్రెండ్ ఎవరినైనా తీసుకుని రా.. గల్లీలో ఆంటీ వాళ్లకు ఎవరికీ చెప్పకు అని చెప్పిందని వెల్లడిరది. అంతేకాకుండా.. మా అమ్మ ఇంకా చనిపోలేదు అని తెలుసుకున్న అక్క.. మళ్ళీ శివకి కాల్ చేసిందని, అమ్మ ఇంకా చనిపోలేదు. కాళ్లు చేతులు ఆడిస్తోంది అని చెప్పింది. మళ్ళీ శివ, యశ్వంత్ వచ్చారు. సుత్తితో అమ్మ తలపై కొట్టారు.. చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత వెళ్ళిపోయారు.. నేను అప్పుడే వచ్చాను. చూసే సరికి అమ్మ రక్తపుమడుగులో పడి ఉంది.. వెళ్ళి చేతులు రుద్దాను.. లేపే ప్రయత్నం చేశాను. కానీ అక్క మాత్రం దగ్గరికి కూడా రాలేదు. అమ్మ చనిపోయింది లేపి వేస్ట్ అన్నదని ప్రియ వెల్లడించింది.

# పదేళ్లపాటు కాంగ్రెస్‌దే అధికారం



జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని చెప్పారు.'మరోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేలా పని చేయాలి. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి. పార్టీ కమిటీ నాయకులు క్షేత్రస్థాయిలో పని చేయాల్సిందే. నేను గ్రామాల్లోకి వెళ్లడానికి సిద్ధంగా ఉన్నాను. పార్టీ, ప్రభుత్వం సమన్వయంతో ముందుకెళ్తాయని రేవంత్‌రెడ్డి తెలిపారు. తెలంగాణలో కులగణన చేసి మోదీ ప్రభుత్వానికి సవాల్ విసిరాం. కేంద్రం కూడా జనగణనతోపాటు కులగణన చేసే పరిస్థితికి తీసుకువచ్చాం. ఎస్సీ వర్గీకరణలో దేశానికి తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోంది. తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ తీసుకువస్తున్నాం. పార్టీ నిర్మాణంలో కార్యకర్తలు క్రియాశీల పాత్ర పోషించాలి. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రియాశీలంగా ఉండాలి. పార్టీ పదవిని కార్యకర్తలు చిన్నచూపు చూడవద్దు. పదవుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కార్యకర్తలకే తీరని నష్టం అని సీఎం అన్నారు. రానున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై ప్రధానంగా చర్చ జరిగింది. ఈ ఉప ఎన్నికలో గెలవాల్సిందే అని ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షీ నటరాజన్ స్పష్టం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నిక కోసం గ్రేటర్ పరిధిలోని నాయకులందరినీ సమన్వయం చేయాల్సిందిగా మంత్రి పొన్నం ప్రభాకర్‌కు బాధ్యతలు అప్పజెప్పారు. ఇక.. అభ్యర్థి ఎంపికకు సంబంధించి గత కొన్ని రోజులుగా చర్చ నడుస్తోంది. తామే అభ్యర్థులమంటూ కొంతమంది తేల్చిచెబుతున్న నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి దీనిపై స్పష్టత ఇచ్చారు. ఇంకా అభ్యర్థిని ఖరారు చేయలేదని చెప్పారు. అభ్యర్థి ఎంపికపై ఎవరూ మాట్లాడకూడదని సీఎం ఆదేశించారు. ఏ ఎన్నిక జరిగినా ఒకే పక్రియ ప్రకారం అభ్యర్థి ఎంపిక ఉంటుందని, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు సంబంధించి కూడా అదే పక్రియ ఉంటుందని స్పష్టం చేశారు. పదవులు వచ్చిన వాళ్ళు రాష్ట్రమంతా తిరిగి పార్టీని బలోపేతం చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఇక.. పీఏసీ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికలపై హాట్ హాట్ చర్చ జరిగింది. వీలైనంత త్వరగా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మంత్రులు కోరారు. స్థానిక ప్రజాప్రతినిధులు లేకపోవడంతో తమపై ఒత్తిడి పెరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతి చిన్న పనికి మంత్రుల వద్దకు రావడంతో పని భారం పెరుగుతోందని వారు చెప్పుకొచ్చారు. మరోవైపు నిన్న గాంధీ భవన్‌లో గొర్రెలతో నిరసన చేయడంపై సీఎం చాలా సీరియస్ అయ్యారు. గాంధీ భవన్‌లో ఇలాంటివి ఎంటర్ టైన్ చేయొద్దని ఆదేశించారు. నిరసనకు ఓ పరిమితి ఉంటుందన్నారు. కాంగ్రెస్ అందరి అభిప్రాయం తీసుకుంటుందని.. అందరినీ గౌరవిస్తుందన్నారు. ఇది పార్టీ ఆఫీసా ఇంకా ఏమైనానా అని గాంధీభవన్ ఆఫీస్ బేరర్స్‌ను ప్రశ్నించారు. ఇష్టా రీతిలో నిరసనలు చేస్తుంటే ఏం చేస్తున్నారు అని సీఎం ప్రశ్నించారు. పార్టీలో క్రమశిక్షణ దాటితే వేటు తప్పదని సీఎం హెచ్చరించారు. అలాగే ఇంచార్జ్ మంత్రుల పనితీరుపై కూడా సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో నామినేటెడ్ పదవులు భర్తీ చేసే భాధ్యత ఇంచార్జ్ మంత్రులకు అప్పగించినా చేయడం లేదని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 99 శాతం గెలిచేలా ఇంచార్జ్ మంత్రులే బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా ఇంచార్జ్ మంత్రుల దగ్గర ఫండ్స్ పెట్టామని, వాటిని సరిగ్గా ఉపయో గించడం లేదని పీఏసీ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈ సమావేశంలో మీనాక్షి నటరాజన్, పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్, భట్టి విక్రమార్క తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్లకు తలూపిందే కెసిఆర్..

**హైదరాబాద్, నినాదం:**



రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. వ్యవసాయం అంటే.. రైతును రాజును చేయడం అని తెలుసన్నారు. రైతులకు అండగా నిలిచి, వారికి చేదోడువాదోడుగా కార్యక్రమాలు చేస్తున్నామని అన్నారు. వ్యవసాయాన్ని దండగ అనే స్థాయి నుంచి పండగ చేసేందుకే వైఎస్ఆర్ ఆనాడు ఉచిత విద్యుత్ అందించారని చెప్పారు. రైతుల ఆశీర్వాదం వల్లనే చిన్న వయస్సులో సీఎం అయ్యానని, రైతాంగం అభివృద్ధికి సాయశక్తులా కృషి చేస్తానని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన రైతు భరోసా నిధుల పంపిణీ కార్యక్రమం మంగళవారంతో పూర్తయింది. 9 రోజుల్లో 9 వేలకోట్ల మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతుభరోసా కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన సందర్భంగా సచివాలయం ఎదురుగా రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద 'రైతు నేస్తం'కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేసీఆర్ ఎగ్గొట్టిన రూ. 7 వేల కోట్ల రైతు భరోసా తమ ప్రభుత్వం ఇచ్చిందని అన్నారు. 70 లక్షల మంది రైతుల కళ్ళల్లో సంతోషం చూస్తున్నామని.. రైతుభరోసా కోసం 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నిధులు రిలీజ్ చేయడం రికార్డ్ అని అన్నారు. 70 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఇచ్చామని.. కోటి 49 లక్షల ఎకరాలకు రైతు భరోసా ఇచ్చామని అన్నారు. తెలంగాణ చరిత్ర అంతా రైతులదే అని... భూమి చుట్టూనే మన పోరాటాలు, జీవితాలు ముడిపడ్డాయని అన్నారు. రైతులను ఆదుకున్న చరిత్ర కాంగ్రెస్‌దే అని అన్నారు. మా ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యం రైతులే. రైతుల తర్వాత మహిళలు, యువత మా ప్రాధాన్యం. రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో మాట ఇచ్చాం.. నిలబెట్టుకున్నాం అని సిఎం అన్నారు.. 25 లక్షల మందికిపైగా రైతులకు రుణమాఫీ చేశాం. గత ముఖ్యమంత్రి వరి వేసుకుంటే ఉరి వేసుకోవడమే అని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సన్నవడ్లు పండిస్తే బోనస్ ఇస్తామని చెప్పాం. అంతేకాకుండా 48 గంట్లలో డబ్బు జమ చేశాం. దేశంలోనే అత్యధికంగా వరి పండిరచే రాష్ట్రమని గర్వంగా చెప్పుకొంటున్నాం.

గత ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8 లక్షల కోట్లకుపైగా అప్పులు మా నెత్తిన పెట్టి వెళ్లారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం కట్టడం.. కూలడం కూడా జరిగిపోయింది. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావుకు ఫామ్‌హౌస్‌లు ఎలా వచ్చాయి? రాష్ట్రం దివాలా తీస్తే వాళ్లంతా ఎలా సంపన్నులయ్యారు? కేసీఆర్ వేలాది ప్రభుత్వ పాఠశాలలు మూత వేయించారు. కానీ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. గ్రామాల్లో అమ్మ ఆదర్శ పాఠశాలలు తీసుకువచ్చామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ ధ్యేయం. మహిళలు సౌర విద్యుత్ ఉత్పత్తి చేసేలా చర్యలు చేపట్టాం. వెయ్యి మెగావాట్ల సౌర విద్యుత్‌పై విద్యుత్‌శాఖతో ఒప్పందం కుదుర్చుకున్నాం.

మహిళలకు రూ.21వేల కోట్ల వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నాం. మహిళా స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల విక్రయానికి చర్యలు చేపట్టాం. శిల్పారామంలో 150 షాపుల ఏర్పాటుకు స్థలం కేటాయించాం. వెయ్యి బస్సులు కొని ఆర్టీసీకి మహిళలు అ దదెకు ఇచ్చేలా చర్యలు చేపట్టాం. 8 వేల ఐకేపీ కేంద్రాలను మహిళల చేతుల్లో పెట్టాం. పాఠశాలల్లో ఆహార పదార్థాల సరఫరా బాధ్యతను స్వయం సహాయక సంఘాలకు అప్పగించాం. పదేళ్ల భారాస పాలన, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చ పెట్టాలి.' కృష్ణానదిపై కేసీఆర్ ఏ ఒక్క ప్రాజెక్టు కూడా పూర్తి చేయలేదని అన్నారు. గోదావరి బనకచర్ల విషయంలో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని.. చంద్రబాబుతో ఉండేవాడిని అయితే.. అక్కడే ఉండేవాడినని అన్నారు. బనకచర్లపై అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా అని ప్రశ్నించారు సీఎం రేవంత్. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనే దమ్ము కేసీఆర్ కు ఉందా అని అన్నారు. నీటి హక్కుల విషయంలో తెలంగాణకు మరణశాసనం రాసిందే కేసీఆర్ అని మండిపడ్డారు.

# ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులను ప్రోత్సాహించండి




భావితరాల అవసరాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మించబోతున్న ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ఫ్రెంచ్ కంపెనీలను ప్రోత్సహించాలని 'ఇండో – ఫ్రెంచ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఇండస్ట్రీ(ఇఫ్కీ)' ప్రతినిధులను మంత్రి శ్రీధర్ బాబు కోరారు. మంగళవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఇఫ్కీ ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, ప్రభుత్వం తరఫున అందిస్తున్న ప్రోత్సాహకాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. 'తెలంగాణ బ్రాండ్ ను విశ్వవ్యాప్తం చేయాలనే దూరదృష్టితోనే సీఎం రేవంత్ రెడ్డి 30వేల ఎకరాల్లో పీపీపీ విధానంలో ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ఇది ఒక నగరం కాదు. భవిష్యత్తు. అంతర్జాతీయ భాగస్వామ్యంతో ఈ నగరాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలన్నదే మా సంకల్పం' అని వివరించారు. 'ఏడాదిన్నర వ్యవధిలోనే తెలంగాణకు రూ.3 లక్షల కోట్ల పెట్టుబడులొచ్చాయి. గతేడాది హైదరాబాద్‌లో 70 జీసీసీలు ప్రారంభమయ్యాయి. పారిశ్రామికవేత్తలకు మా ప్రభుత్వంపై ఉన్న నమ్మకానికి ఇది నిదర్శనం. పరిశ్రమలకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి. ప్రతిభ గల సరళంగా.. పారదర్శకంగా అనుమతులిచ్చేందుకు టీజీ – ఐపాస్ ను ఏఐతో అనుసంధానం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం' అని చెప్పారు. 'ఏరో స్పేస్, ఫార్మా, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ లాంటి రంగాల్లో పలు ఫ్రెంచ్ కంపెనీలు ఇప్పటికే తెలంగాణలో పెట్టుబడులు పెట్టాయి. సనోఫి, మోనిన్, సఫ్రాన్, క్యాప్ జెమినీ, డసాల్ట్, టెలీ పర్ ఫార్మెన్స్, ఓపెల్లా హెల్త్ కేర్ లాంటి దిగ్గజ సంస్థలు తమ కార్యకలాపాలను ఇక్కడ నిర్వహిస్తున్నాయి. ఎమర్జింగ్ టెక్నాలజీస్, క్లీన్ ఎనర్జీ, గ్రీన్ మొబిలిటీ, డిజిటల్ గవర్నెన్స్, ఆగ్రో ఇన్నోవేషన్, స్మార్ట్ హెల్త్ సిస్టమ్స్, ఫ్యూచర్ రెడీ ఎడ్యుకేషన్, సస్టైనబుల్ మ్యానుఫాక్చరింగ్ తదితర రంగాల్లో మంచి అవకాశాలున్నాయి. దీన్ని ఫ్రాన్స్ పారిశ్రామికవేత్తలు సద్వినియోగం చేసుకునేలా చొరవ చూపండి' అని ఇఫ్కీ ప్రతినిధులను కోరారు. 'తెలంగాణ – ఫ్రెంచ్' మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని మరింత మెరుగు పర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. కార్యక్రమంలో ఇఫ్కీ నుంచి యోహాన్ సామ్యూల్, ప్రియాంక్ ప్రకాష్, నకుల్ దల్వాలా, మోనిన్, ఓపెల్లా హెల్త్ కేర్, సఫ్రాన్ ఎయిర్ క్రాఫ్ట్ ఇంజిన్ సర్వీసెస్ ఇండియా, సనోఫీ ఇండియా, టెలిపర్ ఫార్మెన్స్, వార్ ఎలక్ట్రోకెమ్ ప్రైవేట్ లిమిటెడ్, జీగ్లర్ ఏరోస్పేస్ తదితర పలు ఫ్రెంచ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్

**తమ ఫోన్లు ట్యాప్ చేసినట్లు వాంజ్ఞూలం**
**నత్తనడకన సాగుతోన్న ట్యాపింగ్ కేసు**
**బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య మ్యాచ్ ఫిక్సింగ్**
**బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ ఆరోపణ**

హైదరాబాద్, నినాదం:




దమ్ము, ధైర్యం లేక తమ ఫోన్లను ట్యాపింగ్ చేశారని ఎంపి ఈటల రాజేందర్ మండిపడ్డారు. బిఆర్ఎస్ హయాంలో తమ ఫోన్లు ట్యాప్ చేశారని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వల్ల రాష్ట్రంలో భాజపా చాలా చోట్ల ఓడిపోయిందని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..ఫోన్ ట్యాపింగ్ కేసులో దర్యాప్తు నత్తనడక సాగుతోందని, బిజెపి, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం ఉందని విమర్శించారు. అందుకే ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో వేగం లేదని అన్నారు. ప్రభాకర్ రావు నిబంధనలు అతిక్రమించి మాజీ సిఎం కెసిఆర్ కోసం పని చేశారని ఈటల రాజేందర్ ఆరోపించారు. ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు ఎవరి ఆదేశాలతో ఫోన్లు ట్యాపింగ్ చేశారని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు వాంగ్మూలం ఇచ్చిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 'మా పార్టీ నాయకుల మధ్య జరిగిన సంభాషణను కూడా కాల్ డేటాలో చూపించారు. హుజూరాబాద్‌లో, 2023లో గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు దుర్మార్గమైన పద్ధతిలో నా ఫోన్ ట్యాప్ చేశారు. మునుగోడు ఉప ఎన్నిక వచ్చినప్పుడు మేం.. ఎవరితో మాట్లాడుతున్నాం, ఏం చేస్తున్నామనేది ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నారు. ధైర్యంగా ఎదుర్కోలేని వారే ఇలాంటి అక్రమాలకు పాల్పడతారని మండిపడ్డారు. ప్రభాకర్‌రావు ఐపీఎస్ అధికారి కాదు. అయినా, ఎస్ఐబీ చీఫ్‌గా నియమించారు. విశ్రాంత అధికారిని అక్రమంగా నియమించారు. మార్గదర్శకాలను తుంగలో తొక్కారు. ఫోన్లు ట్యాప్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధం. జడ్జిలు, మంత్రులు, పార్టీ ముఖ్యనేతల ఫోన్లు ట్యాప్ చేశారు. గతంలో ఇంటెలిజెన్స్ మొత్తం కేసీఆర్ వద్దే ఉండేది. కాళేశ్వరంపై కమిటీ నివేదికను ఇంకా బయటపెట్టలేదు. ఫోన్ ట్యాపింగ్‌పై విచారణ కమిషన్ వేసి ఏడాదిన్నర కావొస్తుంది. భారాస, కాంగ్రెస్ లాలూచీపడకపోతే విచారణ నివేదికలు ఎందుకు బ య ట పెట్ట డ లేదో సీఎం రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో తన రెండు ఫోన్లు ట్యాప్ చేశారని సిట్ అధికారులు చెప్పారని భాజపా నేత ప్రేమేందర్ రెడ్డి మీడియాకు వెల్లడిరచారు. రాజకీయ పార్టీ నేతలు, ఉద్యమకారులు, జర్నలిస్టులు, సినీ ప్రముఖుల ఫోన్ కాల్స్ వినడం దారుణమన్నారు. 'భాజపాను దెబ్బ తీయడానికే ఫోన్ ట్యాపింగ్‌కి పాల్పడ్డారు. ఫోన్ ట్యాపింగ్‌పై కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో విచారణ జరపాలి. బాధితులు వేల సంఖ్యలో ఉన్నారు. కానీ, కొద్ది మందిని మాత్రమే సాక్షులుగా పిలుస్తున్నారు. దేశ రక్షణ, భద్రత కోసం చేయాల్సిన ఫోన్ ట్యాపింగ్‌ను రాజకీయం కోసం వాడుకున్నారు. ఈ కేసులో అసలైన దోషులు తెలియాలంటే సీబీఐతో విచారణ చేయించాలి. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడే అవకాశం ఉంది.

# కృష్ణా, గోదావరి జలాలపై కుట్రలు

**ఎపి సిఎం తీరు నమ్మదగినదిగా లేదు**
**బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్, నినాదం:

గోదావరి,కృష్ణ జలాల వినియోగానికి సంబంధించిన అంశంలో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వ్యవహరిస్తున్న తీరును బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. నీటి వాటా విషయంలో ఏపీ సీఎం చంద్రబాబు తెలంగాణకు నష్టం చేయాలని కుట్ర పూరితంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కీలక అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి చురుగ్గా స్పందించాల్సిన అవసరం ఉన్నా, కేబినెట్ సమావేశంలో దీనిపై ఎలాంటి చర్చ జరగకపోవడం బాధాకరమన్నారు. తెలంగాణ భవన్‌లో జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్రం ఎదుర్కొంటున్న కీలక సమస్యలపై తీవ్ర స్థాయిలో ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఇప్పటికే కృష్ణా జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ దోచుకున్న తీరును గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు అదే పరిస్థితి గోదావరి జలాలపై పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు ఒక్కటై గోదావరి జలాలను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు. బీజేపీ నేతలూ నిర్లక్ష్యంగా మాట్లాడకూడదని, కేంద్రంలో మంత్రి స్థాయిలో ఉన్న వారు కూడా వాస్తవ పరిణామాలు తెలుసుకోకుండా వ్యాఖ్యలు చేయడం హాస్యాస్పదమన్నారు. గోదావరి–కావేరీ లింక్ అంశాన్ని గొడవగా మార్చి, తన ప్రయోజనాలకు అనుగుణంగా వాడుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తున్నారని విమర్శించిన జగదీష్ రెడ్డి, అపెక్స్ కమిటీ సమావేశం కోసమే ప్రయత్నించాలే తప్ప, చంద్రబాబుతో ప్రత్యక్ష సమావేశం అనే ఆలోచనే తప్పు అని అన్నారు. చంద్రబాబుతో చర్చలకు వెళ్లడం అంటే దాసోహంగా మారిపోయినట్టేనని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఈ విషయంలో గట్టిగా స్పందించాలంటూ డిమాండ్ చేశారు. కేసీఆర్ చేసిన సూచనలతో ఇప్పటి పరిస్థితులను పోల్చుతూ, అప్పట్లో కేసీఆర్ సముద్రంలో వృథాగా పోతున్న నీటిని రెండు రాష్ట్రాలు కలిసి ఎలా వినియోగించుకోవాలో ఆలోచించాలని లేఖ రాశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు చంద్రబాబు చేస్తున్న ప్రయత్నం పూర్తిగా వక్రదిశలోనిదని, ఆయన లక్ష్యం తెలంగాణ ప్రజల హక్కులను పక్కదారి పట్టించడమేనన్నారు. రైతుల సంక్షేమం పేరుతో ప్రభుత్వం చేస్తున్న సంబరాలపై కూడా జగదీష్ రెడ్డి కఠినంగా స్పందించారు. 'రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేసినందుకా సంబరాలు? రైతు భరోసా మూడు విడతలు వాయిదా



వేసినందుకా సంబరాలు?' అని ప్రశ్నించారు. రైతులు అంటే కేవలం కొన్ని రాజకీయ నేతల కుటుంబాలేనా అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలు నమ్మి గెలిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పుడు ఆంధ్ర ప్రయోజనాలను కాపాడేలా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తూ, రాష్ట్ర ప్రజల హక్కులను కాపాడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.

# సీఎం రిలీఫ్ ఫండ్‌ను అర్హులు సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**అల్వాల్, జూన్ 24 (నినాదం న్యూస్) :** తెలం గాణ రాష్ట్ర ప్రభు త్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మల్కాజ్గిరి నియోజకవర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. బుధవారం బోయిన్పల్లి లోని సౌజన్య కాలన ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు



మంజూరైన చెక్కులన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా

లబ్దిదారులకు అందజేశారు. మౌలాలి డివిజన్ కీ చెందిన లబ్దిదారులు వరుసగా చంద్రకళ 21000, సునీత 21000, మోహన్ 21000, వినాయక్ నగర్ డివిజన్ కి చెందిన ఇందిరా 60000, ఈ యొక్క కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జేపీసీ వెంకన్న, అమీనుద్దీన్, భాగ్యనందరావు ఉస్మాన్ , మారుతి ప్రసాద్ , వంశీ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల అనుమతి పత్రాల పంపిణీ

- జేఎంసీ కమిషనర్ వసంత

**జవహర్ నగర్, జూన్ 24 (నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బుధవారం ఉదయం 10:30 గంటలకు ఇందిరమ్మ ఇండ్ల అనుమతి పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో



మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసిందని ఈ అవకాశాన్ని కార్పొరేషన్ పరిధిలో ఉన్న పేద లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని. ఇది తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతిష్టాత్మకమైన పథకమని ఇల్లు లేని నిరుపేదలు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలి

- ఎరువుల గోదాంను తనిఖీ చేసిన కలెక్టర్

**భీమదేవరపల్లి జూన్ 24 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమ దేవరపల్లి మండలంలోని ములు కనూరు గ్రామంలో ములుకనూరు సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ ఆధ్వ ర్యంలో నిర్వహిస్తున్న ఎరువుల గోదాం ను హనుమ కొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మంగళవారం రోజున పరిశీలించారు. గోదాం లోని ఎరువుల బస్తాలు, యూరియా బస్తాలు, ఇతర ఎరువులను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎరువులకు సంబంధించిన క్రయవిక్ర యాలకు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు. రికార్డులు తనిఖీ చేసిన కలెక్టర్ ఇప్పటివరకు ఈ సీజన్లో ఎంత ఎరువులు అమ్ముడయ్యాయని, ఇంకా ఎంత మొత్తం స్టాక్ ఉందని, నిర్వహణ చేస్తున్న తీరు, గత సంవత్సరంలో ఎరువుల క్రయవిక్రయాలు, ఈ గోదాం



నుండి ఎరువులను ఎక్కడెక్కడికి తీసుకెళ్తారని వివరాల ను వ్యవసాయ అధికారులతో పాటు గోదాం నిర్వాహ కులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సీజన్ లో ఎరువుల విక్రయాలు సాఫీగా నిర్వహించాలని, ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, స్థానిక తహసీల్దార్ రాజేష్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



- రైతు భరోసాతో కర్షకుల కళ్ళల్లో ఆనందం
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు

**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్) :** రైతు భరోసా తో రైతుల కండ్లల్లో ఆనందం కనబడుతుందని ఇచ్చిన మాట తప్పని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట మండల పట్టణ అధ్యక్షులు వీరమనేని పరశు రామారావు సుంకరి రమేష్ లు అన్నారు. రాష్ట్రంలో రైతు భరోసా నిధులు విడుదలైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల నాయకుల చిత్రపటాలకు పట్టణం లోని గాంధీ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు. అనంతరం టపాసులు కాల్చి మిఠాయిలు పంచిపెట్టి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ రాష్ట్రంలో ప్రజలు మెచ్చే విధంగా ప్రజాపాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఆరు గ్యారంటీలతోపాటు ఎన్నో సంక్షేమ పథకాలను అందిస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు కొనసాగుతుందని అన్నారు. రైతు భరోసాతో రైతులు ఆనందంగా ఉన్నారని పార్టీలకు అతీతంగా ప్రతి రైతుకు భరోసా అతని ఖాతాలో సీఎం నిధులు విడుదల చేసి జమ చేయడం సంతోషంగా ఉందని అందుకే ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబ రాలు చేయడం జరిగిందని అన్నారు. రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ప్రతిపక్షాల మాటలను నమ్మే పరిస్థితిలో రైతులు ప్రజలు లేరని వారు తెలిపారు. డిసిసి అధ్యక్షులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారా యణ, హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ బాబు ఆదే శాల మేరకు నియోజకవర్గంలోని ప్రతి మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించామని వారు అన్నారు. రాబోయే రోజుల్లో యువ నాయకుడు ప్రణవ్ బాబు సార థ్యంలో పార్టీని మరింత ముందుకు తీసుకు వెళ్తామని ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీ ఇదే అని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త నాయకుడు ప్రజల కు అందుబాటులో ఉండి పార్టీ సంక్షేమానికి కృషి చేయాలని కార్యకర్తకు కష్టం వస్తే పార్టీ అండగా ఉంటుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ మండల అధ్యక్షుడు పరశు రామారావు మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట స్వప్న యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పంజాల అజయ్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి రాష్ట్ర ఫిషరీస్ కార్యదర్శి పింగళి రాకేష్ ముదిరాజ్ మార్కెట్ డైరెక్టర్ నాయినేని రాజేశ్వరరావు నాయకులు పాతకాల అనిల్ ఎనిమిదో వార్డు కాంగ్రెస్ నాయకులు పిడుగు గట్టయ్య భాగ్యలక్ష్మి పాతకాల ప్రవీణ్ శ్రీనివాస్ యాదవ్ మాజీ సర్పంచ్ రాజ్ కుమార్ జంపయ్య కోడి గూటి మొగిలయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల వెలికితీతలో విలేకరుల పాత్ర కీలకం

- పోస్ట్ ఆఫీస్ బీమా బాండ్లను అందజేస్తున్న బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టర్ రఘు

**మల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్) :** ప్రజా సమస్యలు వెలికితీతలో విలేకరులు కీలక పాత్ర పోషిస్తారని బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు. మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో అధ్యక్షుడు గోపిటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో మల్లాపూర్ మండలంలోని సుమారు 40 మంది మంది విలేకరులకు ప్రధానమంత్రి పోస్టల్ బీమా పథకాన్ని స్వంత ఖర్చులతో చేయించి మంగళ వారం అందజేశారు. అనంతరం ఆయ న మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టులు అంద రికీ రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని



అన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో జర్నలిస్టులు ఎనలేని సేవ లను చేశారని గుర్తు చేశారు. ఇందూరు జిల్లాకి పసుపు బోర్డు కేంద్రీ య కార్యాలయాన్ని ప్రక టించి ఈనెల 29వ తేదీన కేంద్రీయ కార్యాలయం ప్రారంభో త్సవానికి కేంద్ర హోం మంత్రి వర్యులు అమిత్ షా వస్తున్నా రని నియోజకవర్గ రైతులు ప్రజలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయగల రని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుగ్గిళ్ల రాజశేఖర్, ముత్యాల రమేష్, ఉపాధ్యక్షుడు సభావత్ మల్లేష్, ప్రధాన కార్య దర్శి నిమిషకవి రాజేష్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి ఎర్ర లక్ష్మి, బీజేవై ఎం మండల అధ్యక్షుడు పందిరి నాగరాజు, బిజెపి పార్టీ మండల ఉపాధ్యక్షులు లవంగ శివకుమార్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## దంపతుల మధ్య గొడవ : భార్య అదృశ్యం

- పీఎస్‌లో ఫిర్యాదు చేసిన బంధువులు

**జవహర్ నగర్ జూన్ 24 (నినాదం న్యూస్):** భార్యాభర్తల మధ్య గొడవ కారణంగా భార్య అదృశ్యమైన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య



తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దుండతోట సమీపంలో పొర్ల శ్రీను భార్య భాగ్యలక్ష్మి పిల్లలతో కలిసి నివసిస్తున్నారు. ఈనెల 19న రాత్రి భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. 20న ఉదయం శ్రీను పనికి వెళ్ళాడు. ఈ క్రమంలో భార్య భాగ్యలక్ష్మి (35) ఇంట్లో చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ సరఫరాలో నేడు అంతరాయం

- బాలాజీ నగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు

**జవహర్ నగర్, జూన్ 24 (నినాదం న్యూస్):** 11 కేవీ శివాజీన గర్ ఫీడర్లో చెట్లకొమ్మ లను కత్తిరించడం, విద్యుత్ లైన్ల మెయింట నెన్స్ పనుల కారణంగా సంతోష్ నగర్, సుక్కమ్మ కుంట, విఘ్నేశ్వరకాలనీ, భద్ర య్యావెంచర్, సుభద్రమ్మ కాలనీ ప్రాంతాల్లో బుధవారం ఉదయం 10గంటల నుంచి 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. 11 కేవీ సంతోష నగర్ ఫీడర్లో సంతోష్ నగర్, చెన్నాపురం ప్రధాన చౌరస్తా, బీజేఆర్ నగర్, పాపయ్యనగర్, నందమూరి నగర్, సత్యనారాయణకాలనీ, మల్లికార్జున్ నగర్, దుర్గాభవా నికాలనీ, జ్యోతిరావ్కాలనీ ప్రాంతాల్లో మధ్యాహ్నం 2గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నా మని వినియోగదా రులు సహకరించాలని బాలాజీనగర్ విద్యుత్ ఏఈ సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు.

# తల్లి పేరు పైన మొక్కలు నాటండి

- మున్సిపాలిటీ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి

**చేవెళ్ల జూన్ 24(నినాదం న్యూస్) :** ప్రతి ఒక్కరు మీ తల్లి పేరు మీద ఒక మొక్క నాట్టాలని బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు అత్తెల్లి అనంతరెడ్డి అన్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మున్సిపాలిటీ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో అనంతరెడ్డి, డాక్టర్ వైభవ్ రెడ్డి మొక్క లు నాట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లికి వందనం కార్యక్రమంఅంటే ప్రతి ఒక్క భారతీయుడు వాళ్ళ తల్లి పేరుపై చెట్లు నాట్టాలిన్నారు. ఈ కార్యక్రమంలో శర్వలింగం, అశోక్, మధుసూదన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, కృష్ణమోహన్,



గణేష్, మహేశ్వర్, ప్రకాష్, శంకర్ చారి, జై సింహ, హన్మంత్, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్‌కు శుభాకాంక్షలు

**అల్వాల్, జూన్ 24(నినాదం న్యూస్) :** మాజీ ఎంఎల్ఏ,మైనంపల్లి హన్మంతరావు గృహంలో బుధవారం కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామిని అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి.నాగేశ్వర్ రావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.



# రైతుల పక్షపాతి కాంగ్రెస్ ప్రభుత్వం



**కొడంగల్,జూన్ 24 (నినాదం న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతులకు వానకా లం పంట పెట్టుబడి సాయం అందించడం లో తెలంగాణ ప్రభుత్వం సరికొత్త రికార్డును నమోదు చేసిందని మాజీ ఎంపీపీ ముద్దప్ప దేశ్ముఖ్, యువజన కాంగ్రెస్ జాతీయ కోఆర్డినేటర్ కృష్ణంరా జు లు అన్నారు, మంగళవారం మండల కేంద్రం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద రైతు భరోసా నిధుల జమా పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అన్నదాతలకు రైతు భరోసా పథకం కింద ఎకరానికి రెండు పంటలకు రూ. 12వేలను రైతు ఖాతాలో జమ చేసిందన్నారు, రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందన్నారు, ఈ కార్యక్రమంలో పిసిసిఎస్ చైర్మన్ కటకం శివకుమార్. మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్. పట్టణ కార్యదర్శి రాము. యువజన కాంగ్రెస్ నియోజకవర్గ కార్యదర్శి జూనియర్ కృష్ణంరాజు. అశ్వక్ ఓం ప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

**Chola** Enter a better life
**చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్**
కార్పొరేట్ ఆఫీస్ : చోళ క్రెస్ట్, సూపర్ బి, సి54 & సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032,టి.ఎన్.

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 ("చట్టము") మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 ("రూల్స్")లోని నిబంధనల క్రింద
చట్టం క్రింద మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన డిమాండ్ నోటీసు(ల)లోని రూల్ 3తో చదువబడు విధంగా చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు అందిన తేది నుండి 60 రోజులలోగా సంబంధిత నోటీసులలో తెలిపిన మొత్తాన్ని తిరిగి చెల్లించవల్సిందిగా క్రింద తెలిపిన రుణగ్రహీతలను కోరడమైనది. డిమాండ్ నోటీసు(లు) స్వీకరించకుండా రుణగ్రహీత(లు) తప్పించుకుంటున్నారని క్రింది సంతకందారు విశ్వసనీయంగా భావిస్తున్నారు. అందువలన రూల్స్ ప్రకారం అతికించడం మరియు ప్రచురణ ద్వారా నోటీసు యొక్క సర్వీసును అందజేస్తున్నారు. డిమాండ్ నోటీసు(ల) అంశాలు దిగువ పేర్కొనబడినవి.

| క్ర. సం. | రుణగ్రహీత/లు మరియు సహ-రుణగ్రహీత/లు పేరు మరియు చిరునామా | రుణ మొత్తం | డిమాండ్ నోటీసు తేది & బకాయి మొత్తం | ఆస్తి/ సెక్యూర్డ్ ఆస్తి వివరణ |
|---|---|---|---|---|
| 1. | రుణ ఖాతా నెం.(లు): HL01KHL000070562 1. శ్రీ/ శ్రీమతి నాగుల్ మీరా షేక్ 2. శ్రీ/ శ్రీమతి కౌషర్ షేక్ అందరి నివాసం : 8-6-27/1, తుమ్మలగడ్డ, మసీదు, ఖమ్మం, ఖమ్మం, తెలంగాణ - 507001 మరియు సర్వే నెం.47 & 48, పాకబండ బజార్, ఖమ్మం, ఖమ్మం 507001 | రూ. 37,00,000/- | 19.06.2025 తేది: 11.06.2025 నాటికి రూ. 38,70,238/- (రూపాయలు ముప్పై లక్షల డెబ్బై వేల రెండు వందల ముప్పై ఎనిమిది మాత్రమే) | తెలంగాణ, ఖమ్మం జిల్లా, ఖమ్మం మున్సిపాలిటీ, టౌన్ పాకబండ బజార్ వద్ద గల సర్వే నెం.47 & 48లలో 80.00 చ.అ. కారు పార్కింగ్‌తో పాటు 720.00 చ.గ.లలో 47.23 చ.గ.ల భూమి అవిభాజ్యవాటాతో పాటు ఎస్‌విసి సాయి రెసిడెన్సీలోని 1188.00 చ.అ.ల బిల్టప్ ఏరియాతో (కామన్ ఏరియాతో కలిపి మొదటి అంతస్తులో ఫ్లాట్ నెం.102, సగంపూర్తయిన అపార్ట్‌మెంట్ ఇం.నెం.5-7-182/ఎ/5 యావత్తు. సరిహద్దులు :తూర్పు : 30' వెడల్పు రోడ్, పడమర : ఓపెన్ ప్లాట్ నెం.83, ఉత్తరం : ఓపెన్ ప్లాట్ నెం.114, దక్షిణం : ఓపెన్ ప్లాట్ నెం.118. |
| 2. | రుణ ఖాతా నెం.(లు): HL02ALG000058638 1. శ్రీ/ శ్రీమతి దుబ్బాక నరేందర్ 2. శ్రీ/ శ్రీమతి గీత ముడిగ అందరి నివాసం : ప్లాట్ నెం.45, ఇం.నెం.6-2-1098/1, కొత్త తిరుమల, నగర్, నల్గొండ, నల్గొండ, వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ దగ్గర, నల్గొండ, తెలంగాణ - 508001 మరియు ఓపెన్ హౌస్ ప్లాట్ (పాక్షికంగా), సర్వే నెం.1502, వార్డ్ నెం.6, బ్లాక్ బ్లాక్ నెం.2, కొత్తది తిరుమల నగర్, అర్జలాబాయి, నల్గొండ పట్టణం మరియు జిల్లా నల్గొండ రోడ్డు దగ్గర, నల్గొండ 508001. | రూ. 25,00,000/- | 19.06.2025 తేది: 11.06.2025 నాటికి రూ.26,38,654/- (రూపాయలు ఇరవై ఆరు లక్షల ముప్పై ఎనిమిది వేల ఆరు వందల యాభై నాలుగు మాత్రమే) | తెలంగాణ, నల్గొండ టౌన్, జిల్లా తిరుమలనగర్ వద్ద గల 733.13 చ.అ.ల ప్లింత్ ఏరియా (గ్రౌండ్ ఫ్లోర్‌తో సర్వే నెం.1502లో 140.00 చ.గ.ల విస్తీర్ణం గల ప్లాట్‌పై నిర్మించబడిన గృహము యావదాస్తి. సరిహద్దులు : తూర్పు : వెంకట్ రెడ్డి ఇల్లు, పడమర : మురళీ యొక్క ఓపెన్ ప్లాట్, ఉత్తరం : 25' వెడల్పు రోడ్, దక్షిణం : సురేందర్ యొక్క ఓపెన్ ప్లాట్. |
| 3. | రుణ ఖాతా నెం.(లు): HL30MIR000076653 1. శ్రీ/ శ్రీమతి కొండోజు కృష్ణయ్య 2. శ్రీ/ శ్రీమతి కొండోజు స్వాతి అందరి నివాసం : ఇం.నెం.6-43, నిడమనూరు మండలం, గ్రామపంచాయత్ రోడ్, నల్గొండ, గ్రామపంచాయతీ దగ్గర, మిర్యాల్‌గూడ, తెలంగాణ - 508278 మరియు ప్లాట్ నెం: 8 & 9, బ్లాక్ నెం: 06 నిడమనూరు, నిడమనూరు, నిడమనూరు నల్గొండ, తెలంగాణ -508278 | రూ. 20,00,000/- | 19.06.2025 తేది: 11.06.2025 నాటికి రూ.20,64,327/- (రూపాయలు ఇరవై లక్షల అరవై నాలుగు వేల మూడు వందల ఇరవై ఏడు మాత్రమే) | తెలంగాణ, నల్గొండ జిల్లా, నడిమానూరు గ్రామం, నడిమానూరు పంచాయతీ, బ్లాక్ నెం.6 వద్ద గల సర్వే నెం.157లో ప్లాట్ నెం.8, 9, 227.3 చ.గ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్ యావత్తు. సరిహద్దులు : తూర్పు : 25' వెడల్పు రోడ్, పడమర : ఓపెన్ ప్లాట్ నెం.10, ఉత్తరం : మిర్యాలగూడ నుండి దేవరకొండ రోడ్డు, దక్షిణం : 25' వెడల్పు రోడ్. |
| 4. | రుణ ఖాతా నెం.(లు): HL05ALG000059251 1. శ్రీ/ శ్రీమతి శివ కుమార్ పిల్లి 2. శ్రీ/ శ్రీమతి మౌనిక పిల్లి 3. శ్రీ/ శ్రీమతి అనంతమ్మ పిల్లి అందరి నివాసం : 3-7-29, శ్రీకృష్ణ నగర్, పాత నగరం, నల్గొండ, నల్గొండ, తెలంగాణ, మెయిన్ రోడ్ దగ్గర, నల్గొండ, తెలంగాణ- 508001 మరియు సర్వే నెం. 713, వార్డు నెం.3, బ్లాక్ నెం.6, నల్గొండ, నల్గొండ, తెలంగాణ మెయిన్ రోడ్ దగ్గర, నల్గొండ -508001. | రూ. 18,70,000/- | 19.06.2025 తేది: 11.06.2025 నాటికి రూ.20,11,716/- (రూపాయలు ఇరవై లక్షల పదకొండు వేల ఏడు వందల పదహారు మాత్రమే) | తెలంగాణ, నల్గొండ జిల్లా, టౌన్ ఫీఖానా ఏరియా వద్ద గల 265 చ.మీ.లు, 318.00 చ.గ.ల విస్తీర్ణం బ్లాక్ నెం.6, వార్డు నెం.3 వద్ద గల సర్వే నెం.713లో నెం.3-6-102 గల గృహము యావదాస్తి. సరిహద్దులు : తూర్పు : 6'-0 లేన్, పడమర : అంజయ్య ఓపెన్ ప్లాట్, ఉత్తరం : నాలా, దక్షిణం : 25 అడుగల వెడల్పు రోడ్. |

డిమాండ్ నోటీసు(ల)ను పాటించవలసిందిగా మరియు చెల్లింపు వసూలయ్యే తేది వరకు వర్తించు వడ్డీ అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, వ్యయం మరియు ఖర్చులతో పాటు అందులో మరియు ఇకమీదట పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి **60 రోజులలోగా** చెల్లించవల్సిందిగా రుణగ్రహీత(ల)కు ఇందుమూలంగా తెలియజేయడమైనది. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సెక్యూర్డ్ క్రెడిటార్ అని మరియు రుణగ్రహీత(లు) వినియోగించుకున్న రుణ సదుపాయం రుణగ్రహీత(ల)చే తనఖా పెట్టబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) అయినటువంటి స్థిరాస్తి/ ఆస్తులపై సెక్యూర్డ్ రుణమని రుణగ్రహీతలు గమనించవలెను. రుణగ్రహీత(లు) నిర్దీత కాలవ్యవధిలోగా పూర్తిగా, రుణ బాధ్యతలు చెల్లించడంలో విఫలమైతే అందులోని చట్టం క్రింద మరియు అందులోని నిబంధన క్రింద అమ్మకం లేదా లభించే ఏదేని ఇతర పరిష్కారం కోరడం ద్వారా దానిని పరిమిత బదిలీ కాకుండా దానితో పాటు సెక్యూర్డ్ ఆస్తు(ల)ను స్వాధీనం చేసుకొనుటకు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అన్ని హక్కులను వినియోగించుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్ హక్కు కలిగియుంటారు మరియు చెల్లింపు వసూలు చేసుకుంటారు. అమ్మకం లేదా బదిలీకి గల హక్కులు వినియోగించుకునే ముందుకు సెక్యూర్డ్ ఆస్తి(ల) **అటాచ్ చేయుటకు మరియు/ లేదా సీలు** వేయుటకు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ సాధికారత కలిగియున్నారు.
సెక్యూర్డ్ ఆస్తు(ల) అమ్మకం తరువాత సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్ కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్‌కు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీతలను కోరడమైనది. దీని ద్వారా సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/ నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలలో తీసుకోవచ్చును.

సం/-
అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరఫున

ప్రదేశం : ఖమ్మం, నల్గొండ, తెలంగాణ
తేది : 19.06.2025

## మంత్రి పొన్నం ప్రభాకర్ కృషి అభినందనీయం

- అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వీఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వీ.నరేందర్ రెడ్డి

**కరీంనగర్, జూన్ 24(నినాదం న్యూస్) :** హుస్నాబాలోని ఇంజనీరింగ్ కళాశా లకు కోర్సుల కేటాయించినందుకు శాతవాహన విశ్వవిద్యాల యంలో లా కోర్సులను ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, కృషిచేసిన రవాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ, ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ, విద్యా వ్యవస్థను పటిష్ట పరుస్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కృషి చాలా అభినందనీయమని, ఇతర రాష్ట్రాలకు సైతం ఆదర్శనీయమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత విఎన్ఆర్ ఫౌండే షన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంత్రివర్గంలో తనకంటూ ప్రత్యేకతను చాటుకుంటూ నియోజకవర్గ అభి



వృద్ధికి నాందిగా ఎన్నో విశిష్టమైన సేవలను అందిస్తూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకుంటున్న రవాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ప్రభాకర్ గౌడ్ హుస్నాబాద్ లో ప్రతిపాదిత ఇంజనీరింగ్ కళాశాలలో కోర్సు లు కేటాయింపుకై అహర్నిశలు కృషిచేసి కోర్సుల అమలను పరచడానికి ప్రణాళికలు రూపొందించడం హర్షించ దగ్గ విషయమని తెలుపుతూ, అదే విధంగా కరీంనగర్ లో ఉన్న ప్రతిష్టాత్మక శాతవాహన యూనివర్సిటీకి సైతం లా కోర్సులను ప్రవేశపెట్టడానికి వారు చేసిన కృషి ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవను అభినందించారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని విద్యా సంస్థల పటిష్ట పరచడానికి నిధులు కేటాయించడం జరుగుతుందని వారు తెలిపిన విషయం విదితమే మరి ఇచ్చిన మాట ప్రకారం నేడు సాకారం చేయడం చాలా అభినందనీయమని తెలుపుతూ, ఈ విధంగా విద్యారంగా అభివృద్ధికి తాము ఎల్లప్పుడూ ముందంజలో ఉంటామని ముఖ్యమంత్రి అనుసరిస్తున్న పలు విద్యావిధానాలకు తాము ఎల్లప్పుడూ అండగా ఉంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## పుస్తకాలు నోట్ బుక్‌లను విక్రయిస్తున్న కృష్ణవేణి స్కూల్ యాజమాన్యం

- సీజ్ చేసిన విద్యాధికారి పురన్ దాస్

**చేవెళ్ల జూన్ 24( నినాదం న్యూస్) :** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మున్సిపాలిటీపరిధిలో ఉన్న కృష్ణవేణి ప్రవేట్ పాఠశాలలో విద్యార్థుల పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు, యూనిఫాం లను పాఠశాలలో నే అమ్ముతున్నారు అనే సమాచారంతో తనిఖీ నిర్వహించిన విద్యార్థి నాయకులు నిజంగానే అమ్ముతున్నడంతో విద్యా అధికారికి సమాచారం ఇవ్వడంతో విద్యా అధికారులు గదిని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎఫ్ ఐ నాయకులు బేగరి అరుణ్ మాట్లాడుతూ ఎటువంటి అనుమతులు



లేకుండా స్కూల్ లోనే అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్నారు. సాధారణంగా 50రూపాయలు నోట్ బుక్ 100 రూపాయలకు అమ్ముతున్నారు. అంతకంటే ఎక్కువనే అమ్ముతున్నారు. ఇందులో స్కూల్ లోగో ఉంటుంది అందువల్ల ఎక్కువ ధరకు అమ్ముతున్నాము అని విద్యా సంస్థ సమర్థించుకుంటున్నయి అన్నారు. వ్యవసాయం చేసుకునే తల్లిదండ్రులకు భారంగా ఉంటుందిన్నారు. విద్యా సంస్థలు తల్లిదండ్రుల నుంచి ఎక్కువ మొత్తం లో వసూల్ చేస్తే చేవెళ్ల లో పెద్ద ఎత్తున్న ఉద్యమం చేస్తామున్నారు. ఈ కార్యక్రమంలో ఎండి సమీర్, చందు, తేజ, చిరంజీవి, ఇర్ఫా, విష్ణు, మునీర్, సాయి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వినియోగంతో భవిష్యత్ అంధకారం : సీఐ సురేష్

**ఆళ్లపల్లి జూన్ 24 (నినాదం న్యూస్) :** నేటి యువతరం వయసుతో సంబంధం లేకుండా మాదకద్రవ్యాలకు బానిసలవుతున్నారని, డ్రగ్స్ కు ప్రజలందరూ దూరంగా ఉండాలని తన భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని టేకులపల్లి సిఐ సురేష్ పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని రాఘవపురం గొత్తికోయగుంపు, సుద్ధరేవు గ్రామాల్లో గంజాయి డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన సదస్సు కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మాదకద్రవ్యాల వాడకంతో మనిషి జీవన విధానంపై తీవ్ర దుష్ప్రభావం చూపుతుందని అన్నారు. బాదకద్రవ్యాల వల్ల నాడి వ్యవస్థ దెబ్బ తింటుందని చెడు అలవాట్లకు బానిసై అసాంఘిక కార్యక్రమాలకు అలవాటు పడుతున్నారని ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై సోమేశ్వర్, కానిస్టేబుల్ ఉపేందర్ టిఎస్ఎస్ పి పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## హమ్మయ్య యుద్ధం ముగిసింది !



ఇది యుద్ధాల కాలం. ఎవరు ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తారో తలియని కాలమిది. ఉక్రెయిన్ రష్యాల మధ్య మాత్రం యుద్ధం ఇంకా కొనసాగుతోంది. గత నాలుగైదేళ్లుగా పరస్పరం ఆయుధాలతో తలపడుతూనే ఉన్నారు. ఇజ్రాయిల్ పాలస్తీన మధ్య యుద్ధం నిరంతరంగా సాగుతూనే ఉంటుంది. ఈ క్రమంలో భారత్‌లో ఉగ్రవాదుల దాడికి ప్రతీకారంగా భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలపై దాడి చేసింది. కానీ పాక్ ప్రతిగా ఇండియాపై దాడికి తెగించింది. దీంతో భారత్ ధీటుగా స్పందించి, పాక్ రెక్కలు విరిచింది. దీంతో దిక్కుతోచని పాక్ కాళ్ల బేరానికి వచ్చింది. యుద్ధం ఆపాలన్న వినతిపై మరోమాట లేకుండా భారత్ కాల్పుల విరమణకు అంగీకరించింది. దీంతో జరగాల్సిన యుద్ధం ఆగిపోయింది. అయితే ఈ యుద్ధాన్ని తానే ఆపించానని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు భంగపాటు తప్పలేదు. కాల్పుల విరమణలో ట్రంప్ పాత్ర లేదని ప్రదాని మోడీ తేల్చేశారు. ఇకపోతే ఇది ముగిసిన కొన్నాళ్లకే ఇజ్రాయిల్ ఇరాన్‌పై దాడి చేసింది. ఇరాన్ కూడా ప్రతిదాడులతో తెగబడింది. చివరకు అమెరికా కూడా రంగంలోకి దిగి ఇరాన్‌పై ప్రతాపం చూపింది. చివరకు పక్షం రోజులకు కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి. ఇక్కడా తానే యుద్ధాన్ని ఆపాలని కోరినట్లుగా ట్రంప్ ప్రకటించారు. మొత్తంగా పశ్చిమాసియాలో యద్ధభయం ముగిసింది. లేకుంటే చమురు ధరలపై విపరీత ప్రభావం పడేది. అలాగే ప్రపంచ ఆర్థిక వ్యవస్థపైనా ఇది ప్రభవం చూపేది. ఆయుధ సంపత్తి కలిగిన దేశాలు తమ ఆయుధాలను పరీక్షించు కోవడానికి ఇలాంటి ప్రయత్నాలు చేస్తున్నాయి. రష్యా దాడులు మాత్రం ఆపడంలేదు. ఉక్రెయిన మాదేనంటూ రష్యా అధ్యక్షుడు పుతిన్ ప్రకటన చేశాడు. నిజానికి ఆయా దేశాల నేతల యుద్ధకాంక్షల వల్ల సామాన్యులు నలిగి పోతున్నారు. పూర్వం కూడా రాజులు ఇలాగే నిరంతరంగా యుద్ధాలతో కాలం గడిపేవారు. రాజ్యాలను కొల్లగొట్టేవారు. ఇప్పుడు మరో రూపంలో సామ్రాజ్యవాదం కొనసాగుతోంది. తమ పెత్తనాన్ని అంగీకరించడం లేదన్న ఏకైక కారణంతో ఉక్రెయిన్‌పై రష్యా దాడికి తెగించింది. ఇరాన్ అణ్వస్త్ర ప్రయోగాలు చేస్తోందన్న కారణంతో ఇజ్రాయిల్, అమెరికాలు దాడికి తెగించాయి. ఈ దాడలతో ఇరాన్‌కు జరగాల్సిన నష్టం జరిగింది. అయితే పెద్దన్న పాత్రను పదిలపర్చుకోవాలన్న అమెరికా ఈ తరహా దాడులను ప్రోత్సహించడం సరికాదు. ఇజ్రాయెల్–ఇరాన్ యుద్ధంలో, పరోక్షంగా అన్నీతానై ఇజ్రాయెల్‌తో కథనడిపించిన అమెరికా, ప్రత్యక్షంగా దిగాలా వద్దా అన్న నిర్ణయాన్ని ఓ రెండువారాల్లో తీసుకుంటానని ట్రంప్ ప్రకటించాడు. జి7 సదస్సు నుంచి అర్థాంతరంగా అమెరికా చేరుకున్నారు. వచ్చీ రాగానే పథక రచన చేసి గత ఆదివారం ఇరాన్‌పై బాంబుల వర్షం కురిపించారు. అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనను తాను యుద్ధవ్యతిరేకిగా ప్రచారం చేసుకున్న ట్రంప్ స్వయంగా యుద్ధానికి సై అన్నాడు. అయితే ఇరాన్ దెబ్బతినడంతో ఇక లాభం లేదనుకునీ యుద్ధాన్ని ముగిస్తున్నట్లుగా ప్రకటించారు. అమెరికా నిరంతర యుద్ధాల్లో మునిగితేలడంతో ప్రపంచంలో అశాంతి చెలరేగిందంటూ ఆరోపిస్తూ వచ్చిన ట్రంప్ , తాను అధికారంలోకి రాగానే అన్ని యుద్ధాలనీ ఆపేసి ప్రపంచానికి శాంతినిస్తానన్నాడు. ఆర్నెల్లకాలం లోనే ఆయన తన అసలు రంగును బయటపెట్టాడు. ఆదివారం తెల్లవారు జామున ఏడు బి2 స్పిరిట్ బాంబర్లు ఇరాన్‌లోకి ప్రవేశించి, మూడు అణుస్థావరాలమీద బంకర్ బస్టర్ బాంబులు కురిపించాయి. ఇజ్రాయెల్ చేద్దామనుకున్న పనిని తానే స్వయంగా పూర్తిచేశారు. ఫర్డో, నతాంజ్ పాటు, శుద్ధిచేసిన యురేనియంను భారీ ఎత్తున నిల్వచేసిన ఇసఫహాన్ అణుకేంద్రాన్ని నాశనం చేయడానికి అదనంగా సబ్‌మెరైన్లనుంచి ప్రయోగించిన టామాహాక్ క్రూయిజ్‌మిసైళ్ళను ఉపయోగించారని వార్తలు వచ్చాయి. బీటూ బాంబర్లు, వందలాది యుద్ధవిమానాలు, సబ్‌మెరైన్లతో సహా సర్వశక్తులనూ వాడి అమెరికా జరిపిన ఈ దాడిలో ఇరాన్ అణుస్థావరాలు ధ్వంసమైపోయాయి. పూర్తిగా, సమూలంగా వాటిని తుడిచిపెట్టేసినట్టు ట్రంప్ ప్రకటించాడు. చివరకు ఫలితం తేలింది కనుక యుద్ధం ముగిస్తున్నట్లు ప్రకటించాడు. అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం ఎన్‌పిటీలో భాగస్వామి కాకుండా, భారీగా అణ్వాయుధాలు పోగేసుకున్న ఇజ్రాయెల్, ఆ ఒప్పందంమీద సంతకం చేసిన ఇరాన్ దగ్గర అణ్వాయుధాలు పోగు బడివున్నాయన్న ఆరోపణతో, ఇరాన్‌ను నిరాయుధం చేయడమే తన లక్ష్యంగా ప్రకటించి జూన్ 13నఈయుద్ధంలోకి దిగింది. కదనరం గంలోకి అమెరికా ప్రత్యక్షప్రవేశంతో ఆమూడు అణుకేంద్రాలను నాశనం చేయడమనే లక్ష్యం పరిపూర్ణమైంది. అందుకే వెంటనే యుద్ధం ఆగిపోవాలి. ప్రపంచం ఇక కంటినిండా నిద్రపోవచ్చునని ప్రకటించి యుద్ధ విరమణను ప్రకటించేశాడు. అణుస్థావరాల నాశనంతో ఇరాన్ కాళ్ళబేరా నీకి వస్తుందని ట్రంప్ నమ్ముతున్నారు. శాంతిచర్చలకు, ఒప్పందాలకు కాలం చెల్లిందని, ఇక ప్రతీకారమే మిగిలిందని ప్రకటించిన ఇరాన్ కూడా శాంతిని కోరుకుంటూ యుద్ధవిరమణకు ముందుకు రావడం ఆహ్వానిం చదగ్గ పరిణామం. ఎందుకంటేఇందులో ఎవరు పట్టుదలకు పోయినా మారణహోమం తప్పదు. ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ హెచ్చిరిం చినా ఆపని చేసే శక్తి లేదనే చెప్పాలి. దోహాలో ఉన్న అమెరికా స్థావరంపై దాడి చేసినా అది కూడా నామమాత్రమనే చెప్పుకోవాలి. ఇరాన్‌కు అత్యంత సమీపంలోనే అది గట్టిగాదెబ్బతీయగల దూరంలోనే అమెరికా స్థావరాలు అనేకంఉన్నాయి. అయినా సాహసం చేయలేకపోయింది. హోర్ముజ్ జల సంధి మూతబడే ప్రమాదం ఉందంటూ వార్తలు రావడంతో స్టాక్ మార్కెట్లు తలకిం దులయ్యాయి. చమురుధరలు అమాంతంగా పెరిగాయి. ఎగబాకు తున్నాయి. ఇరాన్‌కుమాటసాయం చేస్తున్న దేశాలు ఆయుధాలతో ఆదు కుంటాయన్న నమ్మకం లేకుండా పోయింది. ఈక్రమంలో ప్రపంచానికి ఇంధనాన్ని సమకూర్చే ఈ కీలకమైన ప్రాంతం యుద్ధజ్వాలల్లో కొనసాగడం సరికాదు. ఇదే ప్రపంచ దేశాలూ కోరుకున్నాయి. దీంతో ఎట్టకేలకు యు ద్ధం ముగిసిందన్న ప్రకటన ప్రపంచ దేశాలకు ఊరటనిచ్చే అంశంగా చూడాలి.

# ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య ముగిసిన యుద్ధం

## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకారం
### కీలక ప్రకటన చేసిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్

న్యూయార్క్: ఇరాన్–ఇజ్రాయెల్‌యుద్ధంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన జారీ చేశారు. యుద్ధం ముగిసిందంటూ ట్రంప్ పోస్ట్ పెట్టారు. కాల్పుల విరమణకు రెండు దేశాలు అంగీకరించాయని వెల్లడించారు. 24 గంటల్లో సీజ్ ఫైర్ అమలులోకి వస్తుందని చెప్పారు. 12 రోజుల యుద్ధానికి ఇది ముగింపు అని ప్రకటించారు. పశ్చిమాసియాలో ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. ఇరాన్ పై అమెరికా నుంచి తీవ్రస్థాయి దాడులు చేసిన వెంటనే మరుసటి రోజు ఇజ్రాయెల్ ఆ దేశంపై ముప్పేట దాడులు చేయడంతో ఇరాన్ విలవిలలాడిపోయింది. ఇజ్రాయెల్ చేసిన ఎదురుదాడులను ఇరాన్ ప్రతిఘటించింది. అత్యంత వ్యూహాత్మకంగా ఇజ్రాయెల్ సోమవారం ఇరాన్ సైన్యం ఇరానియన్ రెవెల్యూషనరీ గార్డు (ఐఆర్‌జి) ప్రధాన కార్యాలయంపై బాంబుల వర్షం కురిపించింది. మరో వైపు ఇరాన్‌లోని అత్యంత కీలకమైన ఎవిన్ ప్రిజన్‌ను కూడా ధ్వంసం చేసింది.



ఇజ్రాయెల్, ఇరాన్‌తో సహా మధ్యప్రాచ్యం, ప్రపంచ దేశాలతోపాటు అమెరికాకు దేవుడి దయ ఉంటుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

ఇరాన్ తాజాగా ఇజ్రాయెల్‌పై ట్రూప్రామిస్ త్రీ పేరిట సైనిక చర్యకు దిగిందని సైనిక వర్గాలు తెలిపాయి. ఇజ్రాయెల్ నగరాలు జెరూసలెం, హాఫియా, టెల్ అవీవ్‌పై ఇరాన్ దాడులకు పాల్ప డింది. ఈ క్రమంలో ఇరాన్ ,ఇజ్రాయెల్ యుద్ధం ముగిసిందంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సోషల్ మీడియా 'ట్రూత్'లో మంగళవారం పోస్టు చేశారు. 'అందరికీ అభినందనలు. ఇజ్రాయెల్, ఇరాన్‌లు పూర్తి కాల్పుల విరమణకు అంగీకరిం చాయి. మరో ఆరు గంటల్లో చర్యలు ప్రారంభం కానున్నాయి. 12గంటల్లో యుద్ధం అధికారికంగా ముగియనుంది. తొలుత ఇరాన్ కాల్పుల విర మణను ప్రారంభించనుంది. అనంతరం ఇజ్రా యెల్ దాన్ని అనుసరించనుంది. దీంతో 12 రోజు ల యుద్ధానికి ముగింపు కార్డు పడనుంది. ఒక దేశం కాల్పుల విరమణ పాటించేప్పుడు మరో దేశం శాంతి, గౌరవంతో ఉండాల్సి ఉంటుంది. ప్రతిదీ సరిగ్గా జరుగుతుందనే భావిస్తున్నాను. ఇందు కోసం నేను రెండు దేశాలను అభినందిం చాలనుకుంటున్నాను. ఈ యద్ధం ఏళ్ల తరబడి కొనసాగి ఉంటే పశ్చిమాసియా నాశనమయ్యేది. కానీ అలా జరగలేదు. ఇక ముందూ అలా జం^గదు.

### ట్రంప్ ప్రకటనపై సానుకూలత
#### యుద్ధాన్ని ఆపేస్తున్నట్లు ఇరాన్ అంగీకారం

టెహ్రాన్‌పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు క్షణక్షణానికో మలుపు తిరుగుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణకు ఒప్పందం జరిగినట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించి నప్పటికీ.. ఇంకా ఘర్షణలు కొనసాగాయి. ఈ క్రమంలోనే ఇరాన్ తాజాగా కీలక ప్రకటన చేసిం ది. ఇజ్రాయెల్‌తో కాల్పుల విరమణ ఒప్పందం మొదలైనట్లు అధికారికంగా ప్రకటించింది. ఈమేరకు టెహ్రాన్ అధికారిక మీడియా వెల్లడించింది. అటు ట్రంప్ కూడా దీనిపై స్పందించారు. 'కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చింది. దయచేసి దాన్ని ఉల్లంఘించొద్దు' అని అమెరికా అధ్యక్షుడు తన ట్రూత్ పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒ ప్పందం కుదిరినట్లు ట్రంప్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ ఎలా జరగనుందనే దాన్ని కూడా ఆయన అందులో వివరించారు. 'ఇప్పటినుంచి దాదాపు ఆరు గంటల తర్వాత ఇరాన్–ఇజ్రాయెల్ పరస్పరం తుదివిడత దాడులు పూర్తి చేసుకొని కాల్పుల విరమణ ఒప్పందానికి వస్తాయి. తొలుత అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టాల్సిఉంటుంది. ఆ తర్వాత మధ్యాహ్నం 12 గంటల నుంచి ఇజ్రాయెల్ కాల్పుల విరమణను మొదలుపెడుతుంది. అలా 12 గంటలు ముగిసిన తర్వాత 12 రోజుల యుద్ధానికి అధికారిక ముగింపు లభిస్తుంది. ఈ ఒప్పందం అమల్లో ఉన్న వేళ పరస్పరం శాంతియుతంగా, గౌరవ ప్రదంగా వ్యవహరించాలి' అని ట్రంప్ పేర్కొన్నారు. అన్నట్లుగానే ఇరాన్ తొలుత కాల్పుల విరమణను ప్రకటించింది. ఇక్కడి నుంచి 12 గంటల తర్వాత ఇజ్రాయెల్ కూడా దీన్ని పాటించాల్సి ఉంటుంది.

అయితే, తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ (ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందనా రాలేదు. అయితే, కాల్పుల విరమణను ప్రకటించడానికి చివరి నిమిషం వరకు టెహ్రాన్ దాడులకు పాల్పడింది. పలు దఫాలుగా ఇజ్రాయెల్ పైకి క్షిపణులు ప్రయోగించింది. దీని కారణంగా బీర్‌షెబాలోని ఓ భవనం తీవ్రంగా దెబ్బతింది. ఈ ఘటనలో నలుగురు మృతిచెందగా.. పలువురు గాయపడినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది. ఈ కాల్పుల విరమణ ఒప్పందం గురించి తొలుత ఇరాన్ చేసిన ప్రకటనలు గందరగోళానికి గురిచేశాయి. తాము ఎలాంటి ఒప్పందం చేసుకోలేదని, ఇజ్రాయెల్ దాడులు ఆపితేనే తామూ ఆపేస్తామని టెహ్రాన్ విదేశాంగ మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత కాసేపటికే.. టెల్‌అవీవ్‌పై టెహ్రాన్ సైనిక కార్యకలాపాలు ముగిశాయని అర్థం వచ్చేలా పేర్కొన్నారు. ఇజ్రాయెల్ దురాక్రమణకు వ్యతిరేకంగా తమ సాయుధ దళాలు చివరి వరకు శక్తిమంతమైన పోరాటం కొనసాగించాయని చెబుతూ.. కాల్పుల విరమణకు సిద్ధమేనన్న సంకేతాలిచ్చారు.

### కాల్పుల విరమణను అంగీకరించిన ఇజ్రాయిల్



**టెల్‌అవీవ్:** పశ్చిమాసియాలో యుద్ధం చల్లారినట్లే కన్పిస్తోంది. ఇజ్రాయెల్–ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు దేశాలు అంగీకరించాయి. ఇప్పటికే టెహ్రాన్ కాల్పుల విరమణను మొదలు పెట్టగా.. సీజ్ ఫైర్‌ను తామూ అంగీకరిస్తున్నట్లు ఇజ్రాయెల్ తాజాగా ప్రకటించింది. ఈమేరకు ఆ దేశ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇరాన్ నుంచి అణుముప్పు తొలగిపోయిందని నెతన్యాహు అందులో పేర్కొన్నారు. ఇందుకు సహకరించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# నలుపు తెలుపు నుండి.. రంగుల వైభవం దాకా
## మన టీవీ ప్రయాణం కలర్ టీవీ డే



కలర్ టీవీ డే ప్రతి సంవత్సరం జూన్ 25న జరుపుకోవడం ప్రపంచ టెలివిజన్ చరిత్రలో జరిగిన ఒక విప్లవాత్మక ఘట్టాన్ని గుర్తు చేసుకునే సందర్భం. గృహ వినోద ప్రపంచంలో ఒక కీలక మైలురాయిని సూచించే నేపథ్యం. మనం నల్లని తెల్లని తెర నుంచి రంగుల ప్రపంచానికి ప్రయాణం చేసిన ఆవిర్భావ ఘట్టాన్ని గుర్తుచేసుకునే అనుభూతికరమైన జ్ఞాపకం. ఇది కేవలం ఒక సాంకేతిక పురోగతికే కాదు,మానవ జీవితాల్లో రంగులను ప్రవేశ పెట్టిన మహత్తర పరిణామానికి అంకితం. 1954 జూన్ 25న అమెరికాలో 'ఎన్‌బీసీ' టెలివిజన్ చానల్ ద్వారా 'ది మ్యారేజ్' అనే కార్యక్రమా న్ని రంగుల్లో ప్రసారం చేయడం ద్వారా ప్రపంచపు తొలిరంగుల టెలివిజన్ ప్రసారానికి నాంది పలికింది. ఇది ఆ కాలపునల్లతెల్ల దృశ్య జాలాన్ని మానవ కళ్ళ ముందే రంగుల ప్రపంచంగా మార్చిన ఘట్టం. ఈ రంగుల ప్రసారాల ఆవిర్భావం తదనంతర దశాబ్దాల్లో ప్రపంచ వ్యాప్తంగా టెలివిజన్ రంగాన్ని ప్రభావితం చేయడమే కాదు, సామాజిక, సాంస్కృతిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి కూడా కారణమైంది.

భారత దేశంలో కలర్ టీవీ ప్రయాణం 1982లో ప్రారంభమైంది. అదే సంవత్సరంలో న్యూఢిల్లీ నగరంలో నిర్వహించిన 9వ ఆసియా క్రీడల సందర్భంగా దూరదర్శన్ రంగుల ప్రసారాలను ప్రారంభించింది. అప్పటి వరకు నల్ల తెల్ల టీవీలతో మాత్రమే అలవాటుపడ్డ ప్రేక్షకులకు ఇది ఓ అద్భుత అనుభూతిగా నిలిచింది. భారత ప్రభుత్వం తక్కువ సమయంలో ఈ టెక్నాలజీని అందుబాటు లోకి తెచ్చేందుకు ప్రత్యేక ప్రయత్నాలు చేసి, టీవీ ఉత్పత్తికి అనేక దేశీయ సంస్థలకు అను మతులు ఇచ్చింది. భారతీయ ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఇసిల్), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వంటి సంస్థలురంగులో టీవీలను ఉత్పత్తి చేయడం ప్రారంభించాయి. వీటితో పాటుడైనోరా, వెస్టన్,బీపీఎల్, ఒనిడా, విడియోకాన్‌వంటి బ్రాండ్లు మార్కెట్‌ను ఆక్రమించాయి. 1982 నాటికి దేశవ్యాప్తంగా సుమారు మూడు లక్షల టీవీ సబ్‌స్క్రైబర్లు ఉన్నప్పటికీ, 1990 నాటికి ఈ సంఖ్య కోటి దాటి వెళ్ళడం ఈ రంగంలో కలర్ టీవీ ప్రభావాన్ని చూపుతుంది. కలర్ టీవీ మన జీవితాల్లో కేవలం వినోద పరికరంగా మాత్రమే కాక, ఒక భావోద్వేగ కేంద్రంగా మారింది. కుటుంబ సభ్యులు టీవీ ముందే చేరి సినిమాలు, సీరియల్స్, క్రీడా ప్రోగ్రా ములు చూసే ఆనందం ఒక సంస్కా రంగా మారింది. అది వినోదానికి వేదిక మాత్రమే కాకుండా, రాజకీయ ప్రచారాలకు, సామాజిక అవగా హ నకు, విద్యా కార్యక్రమాలకు, ఆధ్యా త్మిక సందేశాల వ్యాప్తికి కేంద్ర బిందు వుగా మారింది. ప్రజల ఆలోచనా విధానాన్ని, జీవిత దృక్పథాన్ని మార్చిన సాధనంగా ఇది నిలిచింది.

ప్రస్తుతమార్కెట్లో అనేక దేశీయ, విదేశీ కంపెనీలు ఈ రంగంలో పోటీప డుతూ నూతన సాంకేతికతను ప్రవేశపెట్టి వినియోగదారులను ఆకట్టుకుం టున్నాయి. దక్షిణ కొరియాకు చెందిన సంస్థలు అత్యున్నత నాణ్యత గలతెరలు,శబ్దవ్యవస్థలు కలిగిన మోడళ్లను విడుదల చేస్తూ టీవీ మార్కెట్‌ను ఆధిపత్యంగా ఆక్రమించాయి. ఇతర కొరియా సంస్థలు తమ సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి డాల్బీ ధ్వని, మృదువైన రంగుల విన్యాసం వంటి ఫీచర్లతో టీవీలను తయారు చేస్తున్నాయి. జపాన్‌కు చెందిన ప్రముఖ సంస్థలు సుదీర్ఘ అనుభవంతో రూపొందించిన బ్రావియా సిరీస్ టీవీలతో రంగుల ప్రదర్శనలో కొత్త ప్రమాణాలు ఏర్పరు స్తున్నాయి. చైనాకు చెందిన షియోమీ, టీసిఎల్, ఐఫాల్కన్, ఇన్ఫినిక్స్ వంటి సంస్థలుతక్కువ ధరలో అధిక ఫీచ ర్లతో కూడిన టీవీలను భారత విని యోగదారులకు అందుబాటులోకి తెచ్చాయి. దేశీయంగా రియల్మీ, లావా, నోకియా (ఫ్లిప్ కార్ట్‌భాగస్వామ్యంలో), వీవూ, థాంసన్ వంటి బ్రాండ్లు సైతం ఈ పోటీలో తమ స్థానాన్ని బలపరుస్తున్నాయి.

ఈ ప్రగతికి మూలం 1954లో ప్రారంభమైన రంగుల ప్రసారం, దాని భారతీయ రూపాంతరం 1982లో మనదేశాన్ని చేరింది. అప్పటి చిన్న తెర నేడు స్మార్ట్ టెక్నాలజీతో ఇంటి గదిలో ఉండే పెద్ద తెరగా, ప్రపంచాన్ని చూపించే కిటికీగా మారింది. ఒకప్పుడు వార్తలు, సినిమాలు చూసే సాధనంగా ఉన్న టీవీ, నేడు ఇంట్లో విద్యా పాఠాల నుంచి ఆధ్యాత్మిక సత్సంగాలకు, భవిష్యత్తు తరం బుద్ధి వికాసానికి దోహదపడే పరికరంగా రూపాంతరం చెందింది. రంగుల టీవీ మన జీవితాల్లోకి రంగులు మాత్రమే కాదు, అనుభవాలను, అభిరుచులను, సంబంధాలను కూడా తీసుకు వచ్చింది. మన భావాలను, జ్ఞాపకా లను, కలలను రంగుల చిత్రంగా చూపే ఈ మాధ్యమం మనజీవితాల్లో ఓ భా గంగా మారిందంటే అతిశయోక్తి కాదు. ఈ నేపథ్యంలో జూన్ 25 కలర్ టీవీ డేను కేవలం ఓచారిత్రక దినోత్స వంగా కాక, టెక్నాలజీ ప్రగతికి, భావ ప్రకటన స్వేచ్ఛకు, సామూహిక అనుభవాల పునర్నిర్మాణానికి ప్రతీ కగా పరిగణించాలి. ఈ నేపథ్యంలో కలర్ టీవీడేను మనం ఒక సందర్భగా కాక, ఒక సంస్కృతి చరిత్రగా, మానవ విజ్ఞానశక్తికి అద్దంపట్టిన ఘట్టంగా పరిగణించాలి. టీవీమానవ జీవితాల్లో వెలిగించిన రంగుల వెలుగు నిరంతరం వెలిగిపోవాలి. మన కళ్ళను మాత్రమే కాదు, మన హృద యాన్ని కూడా రంగుల్లో ముంచెత్తిన ఈ మాధ్యమం అర్హతగల అభినం దనకు పాత్రం. జూన్25న కలర్ టీవీ డేను మనం జరుపుకోవడం ద్వారా ఆవిష్కరణలపట్లకృతజ్ఞత, విజ్ఞాన పట్ల గౌరవం, భావోద్వేగాల పట్ల అపారమైన ప్రేమను వ్యక్తపరచవచ్చు. రంగుల తెర పుట్టిన రోజు జ్ఞాపకంగా మన జీవితాల్లో స్థిరపడిన ఈ పండు గను మరింత అర్థవంతంగా చేసుకోవాలి.

–రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్
జర్నలిస్ట్,కాలమిస్ట్..
.9440595494

## మౌనం



దళసరి ఉక్కు తెరల్లా
దట్టమైన చీకటి పొరల్లా
తమ మధ్యన నిలుస్తూ
తమను వేరు చేసే మౌన వ్రతాల అడ్డంకులను
జనులు తొందరగా తొలగించుకుంటే జయం!

గుండె గుండెకూ నడుమ
దూరాన్ని పెంచుతూ
శూన్యాన్ని నింపుతూ
మనిషితనాన్ని మలినపరచే
నీచ, నిర్దయ, నిరుపయోగ మౌనవ్రతాన్ని
నరులు సత్వరం విరమించుకుంటే నయం!

తీరైనా చూపుల సంభాషణలతో
పచ్చని పరిచయానికి స్వీకారాన్ని అందించేందుకూ,
తీయని పలుకుల కలయికతో
బలీయ బంధానికి ఆకారాన్ని అందించేందుకు
మౌన ధారణ మౌఢ్యాన్ని మనిషి విడనాడడం న్యాయం!

మూగతనం కూడా సైగలతో ముచ్చటిస్తుండగా
పువ్వులు సైతం పరిమళాల భాషలతో
పరిసరాలతో సల్లాపిస్తుండగా
మాట నేర్చిన మనిషికెందుకు
మౌన దీక్షల జాడ్యం?
తమ జాతికే దక్కిన
వాగ్విద్యను శోభిల్లజేసేందుకు
జనులకెందుకు జాప్యం?

వై. గోపీనాథ రావు
98482 93119

### కాల్పు విరమణ ప్రకటనతో
## దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు
#### స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు



**న్యూఢిల్లీ, (నినాధం):** కాల్పు విరమణ ప్రకటనతో దిగొస్తున్న క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టాయి. స్టాక్ మార్కెట్లలో సానుకూల పవనాలు మొదలయ్యాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా కలవరపెట్టిన క్రూడాయిల్ ధరలు ఒక్కసారిగా దిగొచ్చాయి. ఇజ్రాయెల్–ఇరాన్ కాల్పుల విరమణకు అంగీకరించా యంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడంతో ముడిచమురు ధరలు 5 శాతం మేర తగ్గుముఖం పట్టాయి. ఈ ప్రకటన అనంతరం బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ 3.53 డాలర్లు లేదా 4.94 శాతం తగ్గుముఖం పట్టి 67.95 డాలర్లు వద్ద ట్రేడవుతోంది. యూఎస్ వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ క్రూడ్ రకం కూడా 5 శాతం మేర క్షీణించి బ్యారెల్ 65 డాలర్ల వద్ద కొనసాగుతోంది. వారం కనిష్ఠానికి చేరాయి. ఇరాన్–ఇజ్రాయెల్ యుద్ధంలో ఇటీవల అమెరికా కూడా జత కలిసిన సంగతి తెలిసిందే. ఇరాన్ అణుస్థావరాలపై యూఎస్ దాడి చేసింది. దీంతో హర్మూజ్ సంధిని మూసివేత దిశగా ఇరాన్ అడుగులు వేసింది. ఇదే జరిగితే బ్యారెల్ చమురు ధర 80 డాలర్లు దాటుతుందని విశ్లేషకులు అంచనా వేశారు. దీనివల్ల ప్రధానంగా దిగుమతులపై ఆధారపడే మన దేశానికి ద్రవ్యలోటు పెరగడంతో పాటు ద్రవ్యోల్బణమూ పెరుగుతుందన్న ఆందోళనలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించా యంటూ ట్రంప్ ప్రకటించడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. మరోవైపు ఈ వార్తల నేపథ్యంలో స్టాక్ మార్కెట్లు కూడా దూసుకెళుతున్నాయి. మధ్యాహ్నం సమయానికి సెన్సెక్స్ 945 పాయింట్ల లాభంతో 82,842.37 వద్ద కొనసాగుతుండగా.. నిఫ్టీ సైతం 302 పాయింట్ల లాభంతో 25,274.55 వద్ద ట్రేడయ్యింది.

# స్థానిక సంస్థల ఎన్నికలు బీసీ రిజర్వేషన్ల పై భిన్న స్వరాలు

స్థానిక సంస్థల ఎన్నికలు ప్రజాస్వామ్య నిర్మాణానికి మూలాధార స్తంభాలు. పంచాయతీలు, మున్సిపాలిటీలూ, నగరపాలక సంస్థలూ ప్రజలకు దగ్గరగా ఉండి సేవలు అందించే నియంత్రణ వ్యవస్థలుగా పనిచేస్తాయి. ప్రజల ప్రత్యక్ష ఓట్లతో ఏర్పడే ఈ శక్తి కేంద్రాల్లో అన్ని సామాజిక వర్గాలకూ సమాన ప్రాతినిధ్యం కల్పించాలన్నదే రాజ్యాంగ లక్ష్యం. అందుకే ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రిజర్వేషన్లు అమలులో ఉన్నాయి. అయితే ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 42శాతం పెంచిన చట్టం చేసిన నేపథ్యంలో చట్టబద్ధత, ఎన్నికల నిర్వహణ, రాజకీయ ఉద్దేశ్యం వంటి అంశాల్లో వివాదాలు చెలరేగాయి. తెలంగాణ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయం తీసుకుంది. గతంలో అమలులో ఉన్న 34 శాతంతో పోలిస్తే ఇది 8 శాతం పెంపు. బీసీలకు ప్రాధాన్యతనిచ్చే ఉద్దేశంతో పాటు, రాజకీయంగా వారిని ఆకర్షించాలన్న వ్యూహాత్మక దృష్టితోనే ఈ నిర్ణయం తీసుకున్నట్టుగా విశ్లేషకులు భావిస్తున్నారు. కానీ ఇది న్యాయపరంగా నిలబడగలదా? అన్న ప్రశ్న తీవ్రంగా ఉత్పన్నమవుతోంది. భారత రాజ్యాంగంలోని 73వ, 74వ సవరణలు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించేందుకు మార్గనిర్దేశం చేస్తాయి.

అయితే సుప్రీం కోర్టు పలు తీర్పుల ద్వారా కొన్ని ప్రమాణాలను ఖరారు చేసింది ౹ రిజర్వేషన్ల మొత్తం 50 శాతాన్ని మించకూడదన్నది ప్రధాన నిబంధన. అయితే తప్పని సందర్భాల్లో మూడు కీలక ప్రమాణాలు నిరూపించాల్సిన అవసరం ఉంది: (1) బీసీ జనాభా ఆధారిత విశ్లేషణ, (2) బీసీల రాజకీయ వెనుకబాటు నిర్ధారణకు నిపుణుల కమిషన్ నివేదిక, (3) 50 శాతం మించకుండా నియంత్రణ. తెలంగాణ ప్రభుత్వం తాజా నిర్ణయంలో ఈ మూడు ప్రమాణాల్లో ఏదీ నిరూపణకు నోచుకోలేదన్నది న్యాయవాదుల అభిప్రాయం. ఈ పరిస్థితుల్లో ఎన్నికల నిర్వహణ వ్యవధిపై ప్రభుత్వ అఫిడవిట్, ఎన్నికల కమిషనర్ అభిప్రాయాల్లో కూడా భేదాలు కనిపిస్తున్నాయి. ప్రభుత్వం 30 రోజులు అవసరమని పేర్కొంటే, ఎన్నికల కమిషనర్ ప్రకారం రిజర్వేషన్ల పునర్విభజన, గెజిట్ ప్రకటన, డేటా పరిశీలన వంటి ప్రక్రియల నిమిత్తం 60 రోజులు అవసరమని స్పష్టం చేశారు. ఈ సమయ ప్రమాణాల మధ్య ఉన్న వ్యత్యాసం ఎన్నికల ప్రక్రియను మరింత ఆలస్యానికి గురిచేసే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల పదవులకు ఎన్నికలు జరగాల్సి ఉంది. అందులో 42 శాతం స్థానాలకు బీసీలకు రిజర్వేషన్ చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉంది. కొత్త రిజర్వేషన్ అమలుతో ఈ సంఖ్య మరింత పెరగనుంది. అయితే ఈ మొత్తాన్ని సమర్థవంతంగా నిర్వహించాలంటే ప్రభుత్వం నుంచి ఎన్నికల కమిషన్‌కు సరైన సమాచారం, సకాలంలో డేటా అందాల్సిన అవసరం ఉంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర నిర్ణయంపై కేంద్రం స్పందించే విధానం విశేష చర్చకు దారి తీస్తున్నది. సాధారణంగా రాష్ట్రాల ఎన్నికల ప్రక్రియలో కేంద్ర ప్రమేయం ఉండదు. కానీ రిజర్వేషన్ల విధానం రాజ్యాంగ పరిమితులకు విరుద్ధమైతే కోర్టు అభ్యర్థించిన సందర్భంలో కేంద్రం తన అభిప్రాయాన్ని తెలియజేస్తుంది. తుది విశ్లేషణలో చూస్తే బీసీ రిజర్వేషన్ అంశం ఒక సామాజిక న్యాయ విధానం అయినప్పటికీ, అది రాజ్యాంగ ప్రమాణాలకు లోబడి అమలవ్వాలి. బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరగడం ప్రజాస్వామ్యంలో అవసరమే కానీ, చట్టపరమైన ప్రమాణాలను పక్కన పెట్టి ఆ లక్ష్యాన్ని సాధించలేం. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సామాజికంగా సమర్థనీయమైనదైనా, న్యాయస్థానాల్లో నిలబడగలగాలంటే ప్రక్రియా పరంగా పటిష్టత అవసరం. కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో వైఖరిని స్పష్టం చేసి, న్యాయ ప్రమాణాలను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్టు, కాలమిస్ట్
9440595494

# బనకచర్లతో తెలంగాణకు నష్టం లేదు

- దీనిపై దుష్ప్రచారాన్ని అడ్డుకోవాలి
- తెలంగాణ వాడుకోగా మిగిలిన నీటినే వాడుకుంటాం
- తెలంగాణ అనేక ప్రాజెక్టులు కడుతున్న అడ్డుకోవడం లేదు
- కేబినేట్‌లో సీఎం చంద్రబాబు వెల్లడి



**అమరావతి, జూన్ 24(నినాదం న్యూస్):** పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని అన్నారు. ఏపీ కూడా మన వాదనలు వినిపించాలని సూచించారు. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశర చేశారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై తెలంగాణకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాలని సీఎం చంద్రబాబు మంత్రులు, నేతలకు సూచించారు. ఈ ప్రాజెక్టు ద్వారా వరద జలాలే వాడుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాజెక్టు వల్ల తెలంగాణకు ఎలాంటి నష్టమూ లేదని అన్నారు. సచివాలయంలో రాష్ట్రమంత్రివర్గ సమావేశం ముగిసింది. మొత్తం 42 అజెండా అంశాలకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం రాజకీయ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 'తెలంగాణలో అనుమతులు లేకుండా ఎన్నో ప్రాజెక్టులు చేపట్టినా అభ్యంతరం చెప్పలేదు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టుపై నేతలంతా మాట్లాడాలి. కేవలం రాజకీయం కోసమే తెలంగాణలో కొందరు అభ్యంతరాలు చెబుతున్నారు. ప్రజలకు వాస్తవాలు వివరించాల్సిన బాధ్యత మంత్రులు, నాయకులపై ఉంది.' అని అన్నారు. అమరావతిలో మలివిడత భూసేకరణపై మంత్రివర్గంలో చర్చ జరిగింది. తొలివిడత నిబంధనలే మలివిడతకూ వర్తింపజేయాలని నిర్ణయించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాలను ఇన్‌ఛార్జి మంత్రి నేతృత్వంలో జిల్లాస్థాయిలో నిర్వహించాలని కేబినెట్ నిర్ణయించింది. ఆ తర్వాత నియోజకవర్గ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణకు ఆమోదం తెలిపారు. ఏడాదిలోగా రెవెన్యూ సమస్యలన్నీ పరిష్కరించాలని సీఎం తేల్చి చెప్పారు. సాంకేతిక సమస్యల సాకుతో దాటవేత ధోరణి సరికాదని, ఇబ్బందులుంటే తనతో మాట్లాడవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై తరచూ అడుగుతూనే ఉంటానని గట్టిగా చెప్పారు. కూటమి ఏడాది విజయాలు ఇంటింటికీ తీసుకెళ్లే కార్యాచరణ రూపొందించామన్న సీఎం.. జులై 1 నుంచి ఎమ్మెల్యేలు ఆ బాధ్యత తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశాల్లో ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. ఈ నెలాఖరులోపు ఈ సమావేశాలు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశిరచారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు.


NEOGROWTH
Lending simplified. Growth amplified.

**మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059.
T: 91 22 4921 9999 www.neogrowth.in CIN: U51504MH1993PTC251544

**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) రూల్ 8-(1)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదువబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు నోటీసు తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ నోటీసు జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారు పైన పేర్కొన్న రూల్స్‌లోని రూల్ 8తో పాటు చదవబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ క్రింద పేర్కొన్న ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు సదరు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాము మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ఇక్కడ క్రింద పేర్కొన్న మొత్తానికి వడ్డీతో సహా మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క ఛార్జీకి లోబడి ఉంటాయి.
"రుణగ్రహీత సదరు చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు గమనించవల్సిందిగా కోరబడుతున్నారు. రుణగ్రహీత "మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్" యొక్క బకాయిలను అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి, అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందు ఏ సమయంలోనైనా చెల్లించినట్లయితే, సెక్యూర్డ్ ఆస్తులను "మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్" విక్రయించదు లేదా బదిలీ చేయదు మరియు సెక్యూర్డ్ ఆస్తుల బదిలీ లేదా అమ్మకం కోసం "మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్" ఎటువంటి తదుపరి చర్య తీసుకోదు.

| క్ర. సం. | రుణగ్రహీత/ హామీదారు/ తనఖాదారు పేరు & చిరునామా | సెక్యూర్డ్ ఆస్తుల (స్థిరాస్తి) వివరణ | బకాయి మొత్తం | డిమాండ్ నోటీస్ తేదీ / స్వాధీనత తేదీ |
|---|---|---|---|---|
| 1.<br>2. | లక్ష్మీ శ్రీనివాస గోల్డ్ వర్క్స్,<br>సత్యనారాయణ రాపర్తి,<br>రాపర్తి మాణిక్యాలరావు | ఆంధ్ర ప్రదేశ్, గుంటూరు- 522503, గుంటూరు జిల్లా, ఎస్ఆర్ఓ మంగళగిరి, మంగళగిరి మున్సిపల్ ఏరియా, ఇందిరా నగర్, అస్సెస్‌మెంట్ నెం. 1023002474, ఆర్.ఎస్.నం. 232/1ఇ, డి.నం. 5-165-బి-24 లో ఉన్న భవనముతో పాటు 116.6 చ.గ.ల విస్తీర్ణము గల స్థలము యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు:- బజార్, పశ్చిమం:- దిబ్బయ్య ఆస్తి, ఉత్తరం:- ఆర్ సత్యనారాయణ బి షెడ్యూల్ ఆస్తి, దక్షిణం:- కంచెర్ల రోశయ్య ఆస్తి. | రూ.36,66,567.51/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల అరవై ఆరు వేల ఐదు వందల అరవై ఏడు మరియు పైసలు యాభై ఒకటి మాత్రమే) | 19-03-2025<br>20-06-2025 |
| 1.<br>2. | ది గుడివాడ ఆటో ఏజెన్సీస్,<br>వెలగల హరి కృష్ణ మూర్తి | ఆంధ్ర ప్రదేశ్, కృష్ణా- 521301, కృష్ణా జిల్లా, ఎస్ఆర్ఓ గుడివాడ, గుడివాడ మున్సిపల్ ఏరియా, ఆర్.ఎస్. నం. 144/1, డి.నం. 13/34సి, అస్సెస్‌మెంట్ నెం. 1068013280లో ఉన్న భవనముతో పాటు 73.0 చ.గ.ల విస్తీర్ణము గల స్థలము యావదాస్తి. సరిహద్దులు:- తూర్పు:-ఉమ్మడి గోడ, పశ్చిమం:-ఉమ్మడి గోడ, ఉత్తరం:-మునిసిపల్ బజార్, దక్షిణం:-కృష్ణా సహకార బ్యాంకు ఆస్తి. | రూ.62,04,385.44/- (రూపాయలు అరవై రెండు లక్షల నాలుగు వేల మూడు వందల ఎనభై ఐదు మరియు పైసలు నలభై నాలుగు మాత్రమే) | 28-03-2025<br>21-06-2025 |

మరిన్ని వివరాల కొరకు సంప్రదించండి: అధీకృత అధికారి శ్రీ బొల్లా సురేష్ & ఆలూరు శ్రావణ్ కుమార్, రిజిస్టర్డ్ ఆఫీస్, టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059, మొబైల్: +91 9160204488, 9985351116. వెబ్‌సైట్: www.neogrowth.in

తేది: 25.06.2025
ప్రదేశం: గుంటూరు & కృష్ణా

సం/-
అధీకృత అధికారి
మెస్సర్స్ నియో గ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్


## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**అనకాపల్లి, జూన్ 24 (నినాదం న్యూస్):** మృత్యువులా దూసుకువచ్చిన ఓ లారీ ముగ్గురిని పొట్టన పెట్టుకుంది. ఈ ప్రమాదంలో 16 మందికి గాయాలయ్యాయి. అనకాపల్లి జిల్లా పరవాడ జాతీయ రహదారిపై లంకెలపాలెం కూడలి వద్ద సోమవారం రాత్రి జరిగిన ఈ ప్రమాదం స్థానికులు, వాహనదారులను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. కూడలి వద్ద సిగ్నల్ పడడంతో వాహనాలు ఆగి ఉన్న సమయంలో గాజువాక నుంచి అనకాపల్లి వైపు ఓ లారీ అమితవేగంతో వచ్చి ముందు ఆగి ఉన్న మూడు కార్లు, 10 వరకు ద్విచక్రవాహనాలను ఢీకొడుతూ దూసుకుపోయింది. అదే సమయంలో పరవాడ వైపు వెళ్తున్న కంటెయినర్ లారీని ఢీకొని ఆగింది. ఈ ప్రమాదంలో అనకాపల్లి మండలం రేబాకకు చెందిన పచ్చికూర గాంధీ (52), అనకాపల్లిలోని రింగురోడ్డు ప్రాంతానికి చెందిన కొణతాల అచ్చయ్యనాయుడు (55), విశాఖపట్నం జిల్లా అగనంపూడికి చెందిన యర్రప్పుడు (30) మృతిచెందారు. గాయపడిన ఏడుగురు అనకాపల్లి ఆసుపత్రిలో, మరో తొమ్మిదిమంది అగనంపూడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాదానికి కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## రియల్ మోసంలో వైకాపా నేత తనయుడు

- ఒంగోలులో ఎపి ఇన్‌ఫ్రాకాన్ నేత విజయ్ అరెస్ట్
- గాలింపుతో పట్టుకున్న సైబరాబాద్ పోలీసులు

**ఒంగోలు, జూన్ 24(నినాదం న్యూస్):** రియల్ ఎస్టేట్ పేరుతో ఘరానా మోసానికి పాల్పడిన విజయవాడ వైసీపీ నేత, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణారావు కుమారుడు లక్ష్మి విజయ్ కుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ స్కీంల పేరుతో విజయ్ చీటింగ్‌కు పాల్పడ్డాడు ఏపీ ఇన్ ఫ్రాన్ పేరుతో 22 రకాల ప్రాజెక్టుల పేర్లు చెప్పి కోట్ల రూపాయలు వరకు ప్రజల నుంచి వసూలు చేశాడు. అయితే పెట్టుబడి పెట్టిన వారికి ప్లాట్లు ఇవ్వకుండా మోసానికి పాల్పడ్డాడు. కాలం గడుస్తున్నప్పటికీ తమకు ప్లాట్లు రాకపోవడంతో మోసపోయినట్లు గుర్తించిన బాధితులు సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు ఎట్టకేలకు ఒంగోలులో లక్ష్మి విజయ్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లో దాదాపు 200 మంది బాధితులను లక్ష్మి విజయ్ కుమార్ మోసం చేసినట్లు తెలుస్తోంది. వెయ్యి కోట్లు టర్నోవర్ ఉన్న పెద్ద రియల్ ఎస్టేట్ సంస్థ అంటూ జోరుగా ప్రచారం చేశాడు. ఎత్తైన భవనాలు, ఆకర్షణీయ వెంచర్లను చూపి ప్రజలను ఆకర్షించే ప్రకటనలు చేశాడు. పథకాల పేరుతో దగా చేసిన వైనం బయటపడింది. అమ్మకాలు అద్భుతంగా ఉన్నాయంటూ మోసం చేసి ప్రజల నుంచి కోట్లలో వసూలు చేశాడు. విజయ్ కుమార్‌ను నమ్మి అద్భుతమైన ప్లాట్లు సొంతమవుతాయని భావించిన బాధితులు తమ దగ్గర ఉన్నదంతా పెట్టుబడిగా పెట్టేశారు. అయితే ఎన్ని రోజులైనా విజయ్ కుమార్ ప్లాట్లు ఇవ్వకపోవడంతో అతడిని నిలదీశారు. అడిగిన వారిని వాట్సప్ గ్రూపుల్లో తొలగించి, కార్యాలయానికి రాకుండా ఆంక్షలు విధించాడు విజయ్. స్కీమ్-1లో రూ.2 నెలవారి వడ్డీ, స్కీమ్-3లో రూ.3 వడ్డీ మూడు నెలలకు ఒకసారి చెల్లింపులు అంటూ చేతులెత్తేశాడు. దీంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ప్రభుత్వం కూడా స్పందించి తమకు న్యాయం చేయాలని వారు కోరుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసి లక్ష్మి విజయ్‌ను అరెస్ట్ చేసేందుకు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. అయితే కేసు నమోదు అవడంతో పోలీసులకు చిక్కకుండా తప్పించుకునే ప్రయత్నం చేశాడు. కానీ చివరకు ఒంగోలులో విజయ్ కుమార్‌ను సైబరాబాద్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# అమరావతిలో మరో 44వేల ఎకరాల సేకరణ

- స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు
- పోలవరం ప్రాజెక్ట్ 2027లో పూర్తి అయ్యేలా చర్యలు
- కేబినేట్‌లో పలు నిర్ణయాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి



**అమరావతి, జూన్ 24 (నినాదం న్యూస్):** రాజధాని రెండో విడత భూసేకరణను కేబినెట్ ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర పి4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఏపీ కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు.. కీలక నిర్ణయాలకు ఆమోముద్ర వేశారు.. మంత్రివర్గ సమావేశం ముగిసిన తర్వాత.. మీడియాతో మాట్లాడిన మంత్రి కొలుసు పార్థసారథి.. కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను వెల్లడించారు.. ఈ ఏడాదిలో 25 కేబినెట్ సమావేశాలు జరిగాయి.. కొన్ని వందల నిర్ణయాలు ఇప్పటి వరకు తీసుకున్నాం.. ఏపీ సీఆర్డీఏ ల్యాండ్ పూలింగ్ స్కీమ్ ప్రకారం మరో విడత భూ సమీకరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. అమరావతిలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్.. విద్యా సంస్థలు.. ఆస్పత్రులు అందించే విధంగా భవిష్యత్ అవసరాల కోసం.. ల్యాండ్ పూలింగ్ జరుగుతుందన్నారు.. 2015లో కూడా 35 వేల ఎకరాల ల్యాండ్ పూలింగ్ జరిగింది.. అసైన్‌మెంట్, భూముల విషయంలో స్థానిక అధికారులతో విచారణ తర్వాత భూ సమీకరణ జరుగుతుందన్నారు. అన్ని నియమ నిబంధనలు ప్రకారం.. ఆధార్, పాస్‌పోర్ట్ వివరాల ఆధారంగా ల్యాండ్ పూలింగ్ జరుగుతుంది.. రైతులకు సంబంధించి ల్యాండ్ పూలింగ్ కు ఇచ్చే వారికి మెరుగైన ప్యాకేజ్ అందిస్తున్నాం అన్నారు.. అమరావతిలో జీఏడీ టవర్.. హెచ్‌వోడీ టవర్.. ఎన్సీసీ షాపూర్జీ పల్లంజీకి, ఎల్ అండ్ టీకి టెండర్ ఆర్డర్ ఇవ్వడానికి కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.. ఇక, మున్సిపల్ శాఖలో 40 టౌన్ ప్లానర్ పోస్టుల మంజూరుకు కేబినెట్ ఆమోదం తెలిపింది.. భవన నిర్మాణంలో ఉన్న సమస్యలకు పరిష్కారం కోసం మున్సిపల్ నిబంధనల సవరణకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. టెన్నిస్ క్రీడాకారుడు మైనేని సాకేత్ కు డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం ఇచ్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. గండికోట ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకునేలా సీఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు. కరోన వల్ల నిర్మాణ సంస్థల పనులు నిలిచి పోయాయి.. కరోన వల్ల వ్యాపారం దెబ్బ తిన్న కాంట్రాక్టర్లకు పనులకు సంబంధించిన టెండర్లలో ప్రాధాన్యత ఇచ్చేలా కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు.. పోలవరం ప్రాజెక్ట్ 2027లో పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను సూచించారని తెలిపారు. . ఇక, బనకచర్ల ప్రాజెక్ట్ కు సంబంధించి చర్చ జరిగింది. రెండు రాష్ట్రాలకు నష్టం జరగకుండా వృథాగా పోయే నీటిని రెండు రాష్ట్రాల సంక్షేమం దృష్టిలో పెట్టుకుని నిర్ణయం తీసుకోవాలని సీఎం ఆలోచన. ఎవరికి నష్టం చెయ్యాలని. హక్కులు తీసుకోవాలని ఆలోచన లేదని స్పష్టం చేశారు.. అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకు సీఎం సూచన చేశారు.. విజయవాడలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో సాంస్కృతిక శాఖకు బాధ్యతలు అప్పగిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అమరావతిలో స్టార్ హోటల్ నిర్మాణానికి ఎస్ఐపీబీ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు.. రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశిరచారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. వాణిజ్య పంటలని కొనుగోలు చేసింది కూడా ఏపీనేనని గుర్తుచేశారు. ప్రజలకు ఈ విషయం మాత్రం ఎందుకు చెప్పుకోలేక పోతున్నామని నేతలను అడిగారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. మచిలీపట్నం బీచ్ ఫెస్టివల్ సక్సెస్‌పై నేతలను సీఎం చంద్రబాబు ప్రశంసించారు. ఈ తరహా కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తూ రాష్ట్రంలో పర్యాటకాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్ల రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. బిల్డింగ్ రూల్స్‌ను మరింత సరళతరం చేయాలని కేబినెట్ నిర్ణయించింది. గుజరాత్‌లో మాదిరిగా బిల్డింగ్ రూల్స్‌ను సరళతరం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. రాజధాని అమరావతిలో కన్వెన్షన్ సెంటర్ ఏర్పాటుకి వెంటనే ప్లాన్ చేయాలని సీఎం ఆదేశించారు.

## రాజకీయ నిరసనకు బడిపిల్లలు..

- ఆలస్యంగా వెలుగులోకి సంచలన ఘటన



**అమరావతి, జూన్ 24(నినాదం న్యూస్):** జిల్లా కలెక్టరేట్ వద్ద జరిగిన ఆందోళనకు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీసుకు వెళ్లారు. వారు తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగి గాయాలపాలయ్యారు. ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మంత్రి నారా లోకేష్ స్పందించి విచారణకు ఆదేశించారు. వివరాల్లోకి వెళితే .. నిన్న అన్ని జిల్లా కేంద్రాల్లో వైసీపీ ఫీజు పోరు పేరుతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టింది. ఈ క్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా, పార్వతీపురం నియోజకవర్గం, బలిజిపేట మండలం పెద్దపెంకి గ్రామంలోని ఎంపీపీ స్కూల్‌కు చెందిన విద్యార్థులను కలెక్టరేట్ వద్ద జరిగే ఆందోళనకు ఆ పార్టీ నేతలు తీసుకు వెళ్లారని శ్యామ్ అనే వ్యక్తి సోషల్ మీడియాలో ఓ పోస్టు చేశాడు. ఈ సందర్భంగా జరిగిన ఆందోళనకర సంఘటన గురించి మీ దృష్టికి తీసుకొస్తున్నాను అంటూ మంత్రి నారా లోకేష్‌ను ఉద్దేశించి ఓ ట్వీట్ చేశారు. నిన్న, స్కూల్ యూనిఫామ్‌లో ఉన్న విద్యార్థులను మాజీ ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరసనకు తీసుకెళ్లారని తెలిపారు. ఎంఈవో, హెచ్‌ఎం కూడా ఈ రాజకీయ నిరసనకు విద్యార్థులను అనుమతించడం ఆశ్చర్యకరం అని పేర్కొన్నారు. తిరిగి వస్తుండగా జరిగిన ఒక దుర్ఘటనలో ఏడుగురు విద్యార్థులు గాయపడి ఆస్పత్రిలో చేరారని ఆయన పేర్కొన్నారు. వీరిలో ఇద్దరి పరిస్థితి సీరియస్?గా ఉందన్నారు. ఎంఈవో, హెచ్?ఎం బాధ్యతారహిత ప్రవర్తనపై తీవ్ర ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి అని పేర్కొన్నారు. విద్యార్థుల భద్రతను పణంగా పెట్టి, స్కూల్ సమయంలో రాజకీయ నిరసనకు అనుమతించడం చట్ట విరుద్ధం అని ఆయన తెలిపారు. ఈ ఘటనను వెంటనే విచారణ జరిపి బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భద్రతతో రాజీ పడే ఇటువంటి నిర్లక్ష్యాన్ని సహించ రాదని సూచించారు. ఈ ట్వీట్‌కు వెంటనే నారా లోకేష్ స్పందించారు. 'ఇది చాలా దారుణం, నేరం కూడా..! దీనిపై అర్జెంటుగా విచారణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశిస్తున్నాను. ' అని ఆయన ఎక్స్‌వేదికగా ప్రకటించారు. గాయపడిన పిల్లలు, తల్లిదండ్రులకు మెరుగైన చికిత్స అందిస్తాం అన్నారు. పాఠశాలల్లో దురదృష్టకరమైన ఈ జోక్యం రాజకీయ పార్టీల నేతలు- అధికారులకు హెచ్చరిక కావాలని పేర్కొన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా దయచేసి మీ స్వప్రయోజనాల కోసం పాఠశాలల జోలికి పోవద్దు. విద్యార్థుల భవిష్యత్తు తో ఆడుకోవద్దు అని ఆయన అన్నారు. బాధ్యులపై కఠినంగా వ్యవహరిస్తామని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## జగన్ కారణంగానే సింగయ్య మృతి

- వీడియో నిజాలను తప్పపట్టడం దారుణం
- కాంగ్రెస్ బలోపేతం అందరికి అవసరం
- జిల్లా పర్యటనలో పిసిసి చీఫ్ షర్మిల



**నెల్లూరు, జూన్ 24 (నినాదం న్యూస్):** మాజీ సీఎం జగన్ పర్యటనలో సింగయ్య మృతి చెందడం దారుణమని, దీనికి జగన్ బాధయత వహించాలని పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు.. జగన్ సైడ్ బోర్డు మీద నిలబడి ప్రయాణం చేయడమే తప్పని... జగన్ షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే సంఘటన జరిగిందన్నారు. ఫేక్ వీడియో అనడం దురదృష్టకరమన్నారు. జిల్లాలో వైఎస్ షర్మిలా రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆకుతోట గిరిజనకాలనీ నుంచి ఇందిరా భవన్ వరకు ర్యాలీగా వెళ్లారు. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు షర్మిల. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి విస్తృతస్థాయి సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏపీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం అందరికీ అవసరమన్నారు. జగన్ ప్రతీ విషయంలోనూ ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు జనంలోకి వచ్చిన పరిస్థితి లేదని... ఇప్పుడేమో జనసమీకరణతో బలప్రదర్శన చేస్తున్నారని ÷ర్ అయ్యారు. 'జగన్‌కు నిబంధనలు, ఆంక్షలు ఉండవు. మూడు బండ్లు అంటే, ముప్పై బండ్లతో వెళతారు. జగన్ మోదీ దత్తపుత్రుడనా? కార్ల కింద మనుషులని నలుపుకుంటూ పోతూ, మానవత్వం గురించి మాట్లాడుతారా? జగన్‌కు అసెంబ్లీకి వెళ్లి సమాధానం చెప్పే దమ్ము లేదు. రుషికొండలని ఎందుకు గుండుగొరిగారు? మద్యపాన నిషేధం చేస్తామని ఎందుకు కుంభకోణానికి పాల్పడ్డారు?' అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. కాంగ్రెస్‌ను నిలబెట్టడానికి తన అవసరం ఉందని పంపించారని తెలిపారు. తనకు, జగన్‌కు ఉన్న విభేదాలు, రాష్ట్ర సమస్యలతో పోల్చితే చాలా చిన్నవన్నారు. జగన్ సీఎం అయిన వెంటనే తమకు విభేదాలు వచ్చాయన్నారు. బీజేపీకి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఒక్కటే పోరాడగలదని స్పష్టం చేశారు. జగన్, వైఎస్ కుమారుడు అయినా మోదీకి దత్తపుత్రుడిగా ప్రతి బిల్లులోనూ బీజేపీకి మద్దతిచ్చారన్నారు. అదానీ, అంబానీలతో పాటు ఎవరికి ఏ మేలు కావాలన్నా చేశారని.. మెడలు వంచుతానని చెప్పి.. తానే మెడలు వంచారంటూ వ్యాఖ్యలు చేశారు. మన రాష్ట్రానికి ఏ మేలూ చేయని పార్టీ బీజేపీ అని విమర్శించారు. పదిహేనేళ్లుగా ఏపీ ప్రజలను బీజేపీ వెన్నుపోటు పొడుస్తుందన్నారు. ఇప్పుడు పోలవరానికి డబ్బులు ఇస్తామంటున్నారని... అయితే పార్లమెంటులో ఒక్క ఎంపీ కూడా పోలవరం ఎత్తు 45 ఉండాలని ప్రశ్నించే వారేలేరన్నారు. న్యూఢిల్లీని మించిన రాజధానిని నిర్మిస్తామన్నారని తెలిపారు. అన్నదాత సుఖీభవ కింద రైతుకి రూ.20వేలు ఇస్తామని, ఇప్పటికీ ఇవ్వలేదని విమర్శించారు. 80 లక్షల మంది రైతులు ఉంటే, 45 లక్షలకు కుదించారన్నారు. కర్నాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు మహిళలకు ఉచిత బస్సు బ్రహ్మాండంగా అమలు చేస్తుంటే, ఏపీలో ఇప్పటికీ అమలు కాలేదన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు 50 ఏళ్లకే ఫించను ఇస్తామన్నారని అన్నారు. 'మిమ్మల్ని ప్రశ్నిస్తున్న మా నాలుకలు మందమా? ప్రజలని మోసం చేస్తున్న మీ నాలుకలు మందమా? వెంటనే అన్ని పథకాలు, హామీలని నెరవేర్చాలని' వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. కాగా.. గాంధీబొమ్మ సెంటర్ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన షర్మిల.. పక్కనే ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులర్పించడాన్ని ఏపీసీసీ చీఫ్‌తో పాటు కాంగ్రెస్ నేతలు మరవడం చర్చకు దారి తీసింది.

### ఇప్పుడు పవన్ ఎందుకు నోరెత్తడం లేదు

- పేర్ని నాని

**అమరావతి, జూన్ 24(నినాదం న్యూస్):** ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై వైసీపీ నాయకుడు పేర్ని నాని తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ఈ చట్టాన్ని రద్దు చేస్తామని చంద్రబాబు నాయుడు , పవన్ కల్యాణ్ హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చాక రద్దు చేసినట్లు ఉత్తిత్తిగా ప్రకటించారని ఎద్దేవా చేశారు. కానీ ఇప్పుడు "ఆంధ్రప్రదేశ్ రీసర్వే ప్రాజెక్ట్" పేరుతో భూసర్వేను తిరిగి చేపడుతున్నారని కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. ఈ భూసర్వేపై చంద్రబాబు, పవన్ సమాధానం చెప్పాలని పేర్ని నాని డిమాండ్ చేశారు. ఈ రీసర్వే గత వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వ "జగనన్న శాశ్వత భూ హక్కు" పథకానికి సమానమని తెలిపారు. ఎన్నికల్లో దీనిని విషంగా చిత్రీకరించిన చంద్రబాబు, పవన్ ఇప్పుడు చేస్తున్నదేమిటని మండిపడ్డారు. ప్రభుత్వం వందల కోట్ల రూపాయలతో అప్పులు చేసి ఈవెంట్‌లు నిర్వహిస్తూ, విమానాలు, హెలికాప్టర్లకు డబ్బు వృథా చేస్తోందని విమర్శలు చేశారు. ఏడాదిగా సంపద సృష్టి శూన్యమని, అప్పులు తప్ప ఏమీ లేదని ఆరోపించారు. రాష్ట్రంలో ఆడపిల్లలపై దాడులు జరుగుతున్నా పవన్ కల్యాణ్ ఎందుకు నోరెత్తకుండా ఉన్నారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఆయనకు రాష్ట్ర సమస్యలు కనిపించక పోగా.. మాజీ సీఎం జగన్ పైనే విమర్శలు చేస్తూ కూర్చుంటున్నారని మండిపడ్డారు.

## మిర్చియార్డులో వైకాపా నేతల హంగామా

- జగన్‌పై, అనుచరులపై పోలీసుల కేసు



**గుంటూరు, జూన్ 24 (నినాదం న్యూస్):** మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై మరో కేసు నమోదు అయ్యింది. జగన్ మిర్చి యార్డ్ పర్యటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే ఈ వ్యవహారానికి సంబంధించి వైసీపీ కీలక నేతలకు నల్లపాడు పోలీసులు నోటీసులు ఇస్తున్నారు. గత ఫిబ్రవరి 19న మిర్చి రైతుల పరామర్శ కోసం యార్డ్‌కు వెళ్లారు జగన్. కానీ అనుమతి లేకుండా యార్డ్‌లోకి వచ్చి వైసీపీ నేతలు నానా హంగామా సృష్టించారు. దీంతో జగన్‌తో పాటు పలువురు వైసీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఫ్యాన్ పార్టీ నేతలకు 41 ఏ నోటీసులు అందజేస్తున్నారు. మాజీ మేయర్ కావటి మనోహర్ నాయుడు, అప్పిరెడ్డి, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి , అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డితో పాటు, కృష్ణా జిల్లాకు చెందిన కీలక నేతలు పేర్నినాని, కొడాలి నాని, తలశిల రఘురాంతో పాటు జగన్‌పై గతంలోనే నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లోనే కేసు నమోదు అయ్యింది. ఇప్పుడు నాలుగు నెలల తర్వాత అందుబాటులో ఉన్న నేతలకు నోటీసులు జారీ చేశారు. పిలిచినప్పుడు నల్లపాడు స్టేషన్‌కు విచారణకు రావాల్సిందిగా నోటీసుల్లో పేర్కొన్నారు. ÷ూగా.. మిర్చి రైతులను పరామర్శించేందుకు గత ఫిబ్రవరి 19న గుంటూరులోని మిర్చియార్డుకు వచ్చారు వైఎస్ జగన్. ఆ సమయంలో గుంటూరు - కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నేపథ్యంలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని పెద్ద సంఖ్యలో ర్యాలీలు, పరామర్శకు అనుమతి లేదని పోలీసులు ముందుగానే చెప్పారు. అయినప్పటికీ... జగన్, వైసీపీ నేతలతో కలిసి భారీగా మిర్చియార్డుకు వచ్చి నానా హంగామా సృష్టించారు. మిర్చి బస్తాలను ధ్వంసం చేశారు. అంతేకాకుండా కొన్ని మిర్చి బస్తాలను అపహరించారనే ఆరోపణలు వచ్చాయి. ఈ క్రమంలో నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 19న తొమ్మిది మందిపై కేసు నమోదు చేసిన నల్లపాడు పోలీసులు.. వారికి నోటీసులు పంపిస్తున్నారు. ఎప్పుడు పిలిస్తే అప్పుడు విచారణకు రావాలని, తమకు చెప్పకుండా ఊరు వదిలి, దేశం వదిలి పోవొద్దని నోటీసుల్లో స్పష్టంగా పేర్కొన్నారు. వైసీపీ నేతలకు నోటీసులు ఇస్తున్న పోలీసులు జగన్‌కు నోటీసులు ఇస్తారా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది. గతంలో నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో రఘురామకృష్ణం రాజుపై కస్టోడియల్ టార్చర్ కేసుకు సంబంధించి జగన్‌పై కేసు నమోదు చేసి ఏడాది దాటింది. ఇంత వరకు ఆయనకు నోటీసులు ఇవ్వలేదు. ఇప్పుడు నాలుగు నెలల క్రితం మిర్చి యార్డులో ఎన్నికల కోడ్ నిబంధనలను ఉల్లంఘించి యార్డులో హంగామా సృష్టించిన కేసులో వైసీపీ నేతలకు నోటీసులు ఇవ్వడం మొదలు పెట్టారు. మరి జగన్‌కు నోటీసులు ఇవ్వడంపై ఉత్కంఠ నెలకొంది.

# రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**భూ నిర్వాసితులతో చర్చలు జరపాలి**

**భూ నిర్వాసితులకు ఇవ్వనున్న స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్ అనుదీప్**



**ఖమ్మం, జూన్ 24(నినాదం న్యూస్) :** మున్నేరు నది కిరువైపులా చేపట్టిన రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి మున్నేరు రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల పురోగతి, భూ నిర్వాసితులకు పోలేపల్లి వద్ద కేటాయించనున్న ప్రభుత్వ స్థలాన్ని మంగళ వారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. కలెక్టర్ కరుణగిరి, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి వద్ద క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. రిటైనింగ్ వాల్, డ్రెయిన్, రోడ్డు నిర్మాణాలు, పరిహార భూమి అభివృద్ధి పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎర్త్ వర్క్ 41 శాతానికి పైగా, సిమెంట్ కాంక్రీట్ పనులు 32 శాతం మేర పూర్తయినట్లు, నగరం నుండి వివిధ డ్రెయిన్ల నుండి వచ్చే వరద నీరు నిర్వహణ గురించి, రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులు వేగవంతం చేయడానికి చర్యల గురించి అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మున్నేరు నదికి ఇరువైపులా ఎనిమిదిన్నర కిలో మీటర్ల చొప్పున మొత్తం 17 కిలో మీటర్లు రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని, దీని కోసం 138 ఎకరాల పట్టా భూమి సేకరించాల్సి ఉందని తెలిపారు. ప్రభుత్వ భూమి, అభ్యంతరం లేని చోట్ల పనులు జరుగుతున్నాయని అన్నారు. పోలేపల్లి రెవెన్యూ గ్రామంలో అందుబాటులో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్టు 300 ఎకరాల ప్రభుత్వ భూమిని అన్ని విధాల అభివృద్ధి చేసి, భూ నిర్వాసితులకు పరిహారంగా అందించేలా ఒప్పించాలని కలెక్టర్ అన్నారు. పరిహారంగా ఇవ్వనున్న భూమిని చదును చేసి, ప్లాట్లుగా విభజించి, రోడ్లు, ప్రభుత్వ పరంగా అన్ని సదుపాయాల కల్పన చేసి, భూ విలువ గురించి భూ నిర్వాసితులకు అవగాహన కల్పించాలని అన్నారు. ఇప్పటి వరకు 70 ఎకరాల వరకు భూములు ఇవ్వడానికి పట్టాదారులు ఒప్పుకున్నట్లు, మిగతా వారితో చర్చలు జరిపి ఒప్పించాలని కలెక్టర్ తెలిపారు. మున్నేరు వరదలతో నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మున్నేరు వరదలకు పై నుండి వచ్చే ఆకేరు తదితర నీటి మట్టాలను, ప్రవాహ ఉధృతులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లాలో జలాశయాలు, నదుల నీటి మట్టాలపై ప్రతిరోజు నివేదిక ఇవ్వాలని, ప్రమాద స్థాయిసీ ముందస్తుగానే సమాచారం ఇచ్చినచో, ప్రభావిత ప్రాంతాల ప్రజల తరలింపు ప్రక్రియతో నష్టం జరగకుండా చర్యలు చేపట్టవచ్చని కలెక్టర్ అన్నారు. ఇరిగేషన్ అధికారులు ఈ దిశగా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, ఇఇ అనన్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం అర్బన్, రూరల్ మండల తహశీల్దార్లు సైదులు, రాంప్రసాద్, ఇరిగేషన్ డిఇ రమేష్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవం సందర్భంగా బ్లాక్ ప్లాంటేషన్ కింద

# పెద్ద ఎత్తున మొక్కలు నాటాలి..

**రైతులకు సమృద్ధిగా ఎరువుల సరఫరాకు పకడ్బందీ చర్యలు**

**సీఎస్ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, జూన్24(నినాదం న్యూస్) :** వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా బ్లాక్ ప్లాంటేషన్ క్రింద పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఆన్ లైన్ నుంచి అటవీ పర్యావరణ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ హాజరయ్యారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్లు, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, టీబీ ముక్త్ భారత్, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో సీఎస్., అటవీ పర్యావరణ శాఖ మంత్రిలి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సి.ఎస్. మాట్లాడుతూలి పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు పూర్తి అయ్యేటట్లు చూడాలని అన్నారు. జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై సమీక్షించాలని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధులను కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించి నియంత్రించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జూన్ 21 నాటికి రెవెన్యూ సదస్సులను పూర్తి చేసుకున్నామని, ఖమ్మం జిల్లాలో 73 వేల 463 దరఖాస్తులను స్వీకరించామని అన్నారు. దరఖాస్తులను ఆన్ లైన్ లో నమోదు చేసి నోటీసులు జారీ చేసి నిబంధనల ప్రకారం సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. గత 3 సంవత్సరాల పాటు సీజనల్ వ్యాధులు వచ్చిన ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ప్రతి శుక్రవారం ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పకడ్బందీగా ఖమ్మం జిల్లాలో అమలు అవుతుందని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో భాగంగా మొబైల్ టీం పెంచి త్వరితగతిన అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తామని అన్నారు. వైద్య కళాశాలకు సంబంధించి మెడికల్ కౌన్సిల్ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు చేపట్టి ఎటువంటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ వన మహోత్సవం కార్యక్రమం క్రింద నాటే ప్రతి మొక్క జియో టాగింగ్ చేసి ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. రఘునాథ పాలెం, తిరుమలాయపాలెం మండలాలలో 15 ఎకరాల ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ క్రింద మియావాకి విధానంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లాక్ ప్లాంటేషన్ లో అవసరమైన మొక్కలు నాటేందుకు గుంతల తవ్వకం ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని, మధ్యలో వాకింగ్ ట్రాక్ కూడా ఏర్పాటు చేయాలని, అర్బన్ పార్క్ లాగా తయారు చేయాలని కలెక్టర్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం సంబంధించిన రిపోర్ట్ పకడ్బందిగా అందించాలని అన్నారు. వైరల్ ఫీవర్ ఉన్న ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా డెంగ్యూ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ప్రతి రోజు ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయో ప్రైవేట్ ఆసుపత్రుల నుంచి కూడా పక్కా సమాచారం అందేలా ఆదేశాలు జారీ చేయాలని, ఫ్రై డే డ్రై డే కార్యక్రమం పక్కాగా జరగాలని అన్నారు. టీబీ ముక్త్ భారత్ లో నిర్దేశిత లక్ష్యం ప్రకారం స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, డీపీఓ ఆశాలత, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఈ.డి. హౌసింగ్ భూక్యా శ్రీనివాస్, డి.సి.హెచ్.ఎస్. డా. రాజశేఖర్, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, ఆర్డీఓ లు నరసింహా రావు, రాజేందర్ గౌడ్, హార్టికల్చర్ అధికారిణి అనిత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ సుపరిపాలనపై సంకల్ప సభ



**వైరా జూన్ 24 (నినాదం న్యూస్) :** మంగళ వారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ఆదేశానుసారం. వైరా బిజెపి టౌన్ అధ్యక్షులు మనుబోలు వెంకటకృష్ణ అధ్యక్షతన 11 సంవత్సరాల బిజెపి పాలనలో జరిగిన అభివృద్ధి గురించి మోదీ అందించిన సు ఉపరిపాలనపై సంకల్ప సభ ప్రోగ్రాం సాయిబాబా టెంపుల్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర నాయకులు దేవకి వాసుదేవరావు విచ్చేసి ఈ 11 సంవత్సరాల మోదీ పాలనలో జరిగిన అభివృద్ధి గురించి చాలా క్షుణ్ణంగా అందరికీ అర్థమయ్యే లాగా వివరించడం జరిగినది, బిజెపి పాలనలోనే ఈ దేశం ప్రపంచంలో అగ్రగామిగా నిలబడగలదని కొనియాడారు. ఈ కార్యక్రమం లో విశిష్ట అతిథిగా తొండపు సాయి చౌదరి, మరియు జిల్లా నాయకుల నరుకుల వెంకటేశ్వరరావు, దుద్దుకూరి కార్తీక్, చింత నిప్పు రామారావు,సీనియర్ నాయకులు తొండపు నరేంద్ర చౌదరి,మండల నాయకులు పల్లె పోగు వెంకటేష్ యాదవ్. వల్లెపు అనిల్ కుమార్. ఓర్సు శ్రీనివాస్. మాదినేని సత్యనారాయణ, చెరుకూరి కృష్ణారావు, రాయల కృష్ణారావు, మద్దినేని సుభాష్, మనుబోలు ఉదయ్ కిరణ్, రంగు రమేష్, మెరుగు ముత్తయ్య, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

## సమ్మె నోటీసు అందజేసిన మున్సిపల్ కార్మిక సంఘాల జేఏసీ

**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 24 (నినాదం న్యూస్) :** మున్సిపల్ కార్మిక సంఘాల (ఏఐటి యూసి, టీయూసిఐ, సిఐటీయూ) జేఏసీ ఆధ్వ ర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మేనేజర్ జులై 9న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వై.ఓమయ్య, టీయూసీఐ జిల్లా కార్యదర్శి ఎం.సుధాకర్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఏ.రమేష్ బాబులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కనీస వేతనాల అమలు కోసం, కనీస పెన్షన్ 9 వేల అమలు కోసం, కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, పని గంటల పెంపుదలకు వ్యతిరేకంగా జాతీయ కార్మిక సంఘాలు జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు. ఈ సమ్మెలో మున్సిపల్ కార్మికులు, డ్రైవర్లు, సిబ్బంది పాల్గొంటారన్నారు. మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు 26వేలు ఇవ్వాలని, ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు పి.హన్మండ్లు, రాధాకుమార్, భానుచందర్, డి.కిరణ్, ఎన్.రవికుమార్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకు ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలి

**డ్రగ్స్ నియంత్రణకు 6 నెలల్లో యాక్షన్ ప్లాన్**

**సైబర్ క్రైంపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి**

**నిజామాబాద్ సీపీ సాయి చైతన్య**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 24 (నినాదం న్యూస్) :** ప్రతి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ లు లక్ష్యాలు పెట్టుకొని నేరాల నియంత్రణ కోసం ఒక ప్రణాళికను ఏర్పాటు చేసుకోవాలని ఇందులో ప్రధానంగా రోడ్డు ప్రమాదాల నివారణ, నేరాల నియంత్రణ కోసం పూర్తిగా కంట్రోల్ ఉండే విధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి బందోబస్తును సమర్థవంతంగా నిర్వహించేటట్లు సిబ్బందికి సంబంధించిన వెల్ఫేర్ ఒక ప్రణాళిక ప్రకారంగా ప్లాన్ ఆఫ్ యాక్షన్ నిర్వహించాలని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. పోలీస్ కార్యాలయంలో కమిషనరేటు పరిధిలోని నేరాల నియంత్రణ కోసం సంబంధిత నిజామాబాద్ డివిజన్ ఎ.సి.పి, సి.ఐలు, ఎస్.హెచ్.ఓలు, ఎస్.ఐలతో మంగళవారం “నెలవారి సమీక్ష సమావేశం” నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డ్రగ్స్ నియంత్రణకు 6 నెలల్లో ప్లాన్ ఆఫ్ యాక్షన్ ఉంటుందని నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య అన్నారు. వచ్చే ఆరు నెల లో ప్రాపర్టీ అఫెన్సులలో ఉన్న ట్రెండ్ అర్థం చేసుకొని ప్రొట్రోలింగ్ విధానంలో మార్పుల గురించి క్షుణ్ణంగా చర్చించారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బ్లాక్ స్పాట్లను గుర్తించి ప్రతి ఎస్ హెచ్ ఓ అధికారికి వాటి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆ చోట రోడ్డు ప్రమాదాలు జరగకుండా కావలసినటువంటి ఏర్పాట్లు చేసి, రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నియంత్రించాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌ల వారిగా పెండింగ్‌లో ఉన్న కేసులను క్షుణ్ణంగా సమీక్షించి త్వరితగతిన దర్యాప్తు ముగించాలన్నారు. అండర్ ఇన్వేస్టిగేషన్ కేసులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కోర్టులలో ఉన్న కేసుల త్వరితగతిన పరిష్కారానికి కృషిచేయాలన్నారు. మహిళల భద్రతకోసం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, వారికి అన్ని రకాల భద్రతల విషయంలో ఎల్లప్పుడు సహకారాం అందించాలని తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన నేరాలలో త్వరితగతిన “విచారణ” పూర్తిచేసి పెండింగ్ నేరాల శాతం తగ్గించాలని సూచించారు. సైబర్ మోసగాండ్ల నుండి ప్రజలు మోసపో కుండా ప్రతీ ఒక్కరిని అప్రమత్తం చేయాలని సూచించారు. మట్కా, గ్యాంబ్లింగ్, గంజాయి వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ప్రత్యేకమైన “నిఘా” ఏర్పాటు చేసి లాడ్జీలలో ఎప్పటికప్పుడు ముమ్మరంగా తనిఖీలు చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఎన్.బి. డబ్ల్యూ లపై ప్రత్యేకంగా డివిజన్ పరిధిలో టీమ్స్ ఏర్పాటుచేసి త్వరితగతిన ఎగ్జిక్యూట్ చేయాలని గురించి సూచించారు. ముఖ్యంగా గ్రేవ్ కేసులలో చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న ఎన్.బి.డబ్ల్యూ చేయాలన్నారు. అవసరం అయిత ఎల్.ఓ.సి లు పెట్టాలన్నారు. సైబర్ మోసాల నియంత్రన కోసం 1930 ఫోన్ నెంబర్ గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అన్ని పోలీస్ స్టేషన్ పరిధులలో “ పెట్రోలింగ్ ముమ్మరం చేయడం, బీట్ల ఏర్పాటు, రాత్రి సమయా లలో వాహనాల తనిఖీ చేసి దొంగ తనాల నివారణకు కృషి చేయాలన్నారు. ఎటువంటి చిన్న నేరాలు జరుగకుండా సంబంధిత అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలో” నిఘా వ్యవస్థ పటిష్ట పరచాలన్నారు. డయల్ 100 ఫిర్యాదుల పట్ల త్వరితగతిన స్పందించాలని అన్నారు. ఈ సమావేశంలో నిజామాబాద్ అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి , ఎ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐలు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ శ్రీశైలం పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ నీటి దోపిడీని నిలుపుదల చేయాలి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు న్యాయం చేయాలి మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు**



**మణుగూరు జూన్ 24 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో అశ్వాపురం మండలం అమ్మగారి పెల్లి వద్ద గోదావరి నదిపై నిర్మించిన సీతారామ ప్రాజెక్ట్ నీటి దోపిడిని వెంటనే నిలుపుదల చేయాలని. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు నీటి సరఫరాను చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ పినపాక నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు డిమాండ్ చేశారు. మంగళవారం మణుగూరులో తెలంగాణ భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... సీతారామ ప్రాజెక్టు నీటిని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గానికి నీటి సరఫరాన్ని ఇవ్వకుండా ఖమ్మం జిల్లాకి నీటి దోపిడీ జరుగుతుందని దీనినివెంటనే నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండి సీతారామ ప్రాజెక్టు నీటిని పరిసర ప్రాంతాలకు ఇవ్వకుండా, ముగ్గురు మంత్రులు స్వార్థం కోసం ఖమ్మం జిల్లాకి తరలించుకొనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్టు కోసం అనేకమంది రైతులు భూములు త్యాగం చేసి ప్రాజెక్టు నిర్మాణంలో భాగస్వాములుగా మిగిలారని ఆయన అన్నారు. గత ప్రభుత్వం కేసీఆర్ హయాంలో నిర్మించిన సీతారామ ప్రాజెక్టుకి స్థానిక రైతులు భూములు ఇచ్చి కేసీఆర్ని ఆశీర్వదించడం జరిగిందని అని అన్నారు. స్థానికుల ఆశీర్వాదాలు తోనే గోదావరి నదిపై సీతారామ ప్రాజెక్ట్ నిర్మించడం జరిగిందని ఆయన అన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత జలదోపిడిని కొనసాగిస్తూ స్థానిక రైతులకు తీవ్ర అన్యాయం చేస్తుందని అని ఆరోపించారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా సైడ్ కెనాల్ ద్వారా తుమ్మల చెరువుకి నీటిని నింపి తద్వారా చుట్టుపక్కల ప్రాంతాల్లోఉన్న అన్ని చెరువులను నింపే విధంగా ప్రాజెక్టు డిజైన్ లో కేసీఆర్ పొందుపరచడం జరిగిందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు మూడు రకాలుగా జలదోపిడి చేస్తూ ఖమ్మం జిల్లాకు తరలించుకుపోయి అక్కడ భూములను సస్యశ్యామలం చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 30వ తారీఖున పూసుగూడెం వద్ద నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ ధర్నాకు అధిక సంఖ్యలో కార్యకర్తలు ప్రజలు పాల్గొని కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు చర్యను నిలదీయాలని ఆయన పిలుపునిచ్చారు.

**రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ డ్రామాలు నిలుపుదల చేయాలి**

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆర్గారంటీలను అమలు చేయకుండా ప్రజలకు రైతులకు మొండి చూపించిందని టిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ఆరోపించారు. రైతు భరోసా పేరుతో రాష్ట్ర ప్రభుత్వము కాంగ్రెస్ పార్టీ తరపున ఆడుతున్న డ్రామాలను వెంటనే నిలుపుదల చేసి రైతులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. గత ఏడాది వర్షాకాలంలో రైతు భరోసా ఎగగొట్టి ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాలు పేరట సంబరాలు జరపటం రైతులను మోసగించడమేనని ఆయన అన్నారు. రైతులకు ఏం న్యాయం చేశారని సంబరాలు చేసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. రెండు సీజన్లో రైతు భరోసా ఎగగొట్టినందుకా, లేక కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా, రైతు కూలీలు అందరికీ ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకు రైతులు సంబరాలు జరుపుకోవాలని ఆయన ప్రశ్నించారు. రైతులకు రుణమాఫీ చారణ చేసి భారాన మందిని మోసం చేసినందుకా లేక అన్ని పంటలకు బోనస్ అని సన్నాళ్లకే పరిమితం చేసినందుకు సంబరాలు జరుపుకోవాలని అని ప్రశ్నించారు. అలాగే పంట బీమా అని చెప్పి రైతులు ఉసురుపోసుకున్నందుకా ధాన్యం కొనుగోలు సక్రమంగా జరపనందుకా ఈ కాంగ్రెస్ పార్టీకి ఉత్సవాలు జరుపుకోవాలని అని ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నరని ఎందుకు సంబరాలు జరుపుకోవాలని ఆయన రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని నేరుగా ప్రశ్నిస్తున్నారు. టిఆర్ఎస్ పార్టీ రైతు సంక్షేమ ప్రభుత్వము అయితే కాంగ్రెస్ పార్టీ రైతు సంక్షోభ పార్టీనాఅని ప్రశ్నించారు. కెసిఆర్ నాట్లకు మధ్య నాట్లకు రైతుబంధు ఇస్తే, కాంగ్రెస్ ప్రభుత్వము ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇచ్చి రైతులను మబ్బిపెట్టి మోసం చేయాలని చూస్తున్నారని ఆయన ఆరోపించారు. రాబోవు స్థానిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రైతు భరోసా పేరట జిమ్మిక్కులు చేస్తూ రైతులను నమ్మించి స్థానిక సంస్థలు ఎన్నికల్లో గెలిచేందుకు కాంగ్రెస్ పెద్ద ఎత్తున కుట్ర చేస్తున్నట్లు ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వంలో మహిళకే పెద్దపీట

**మహిళలను కోటీశ్వర్లుగా చేయడమే ప్రభుత్వ ధ్యేయం**

**కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి**



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 24 (నినాదం న్యూస్) :** తెలంగాణలో ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని, తెలంగాణ లో ఉన్న ప్రతి మహిళా కోటీశ్వరులుగా చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షిస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం క్యాంపు కార్యాలయంలో మంగళవారం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 లక్షల మంది డ్రాక్వా గ్రూపులలో ఉన్నారని, వారికి రుణాలు ఇచ్చి, సోలార్ వంటి ప్లాంట్లను వ్యాపారం చేయడానికి ప్రోత్సహిస్తున్నమని అన్నారు. మహిళ లు బస్సులు కొనుక్కొని ఆర్టీసీలో అద్దెకు ఇవ్వాలని రుణాలు ఇస్తున్నామని అన్నారు. ఇందిరా శక్తి క్యాంటీన్ల ద్వారా మహిళలకు ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. మొత్తం 281 చెక్కులు మండల వారీగా సిరికొండ మండలం 44 చెక్కులు, ధర్పల్లి మండలం 73 చెక్కులు, డిచ్పల్లి మండలం 31 చెక్కులు,మోపాల మండలం 40 చెక్కులు,నిజామాబాద్ రూరల్ మండలం 49 చెక్కులు 2 కోట్ల 80 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలికేట్ శేఖర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొలసాని శ్రీనివాస్, యువజన నాయకులు ఉమ్మాజీ నరేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బాలాజీ, సాయి రెడ్డి, అమృతపూర్ గంగాధర్, నవీన్ గౌడ్, పి ఎ సి ఎస్ చైర్మన్లు గోవర్ధన్, శ్రీనివాస్, శ్రీధర్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు వాసుబాబు,శాంసన్, రాజేంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, చెక్కుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ కులస్తులను కాంగ్రెస్ పార్టీ అణిచివేస్తుంది

**ఈనెల 30న ఇందిరాపార్క్ వద్ద 26 మహాధర్నా**

**యాదవ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజారామ్ యాదవ్**




**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 24 (నినాదం న్యూస్) :** గతంలో ఎన్నడు లేని విధంగా కాంగ్రెస్ పార్టీ యాదవ కులస్తులను అణిచివేస్తుందని రాజారాం యాదవ్ ఘాటుగా విమర్శించారు. యాదవులపై కాంగ్రెస్ ప్రభుత్వం వివక్షత చూపుతుందని రాష్ట్ర అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో మంగళవారం యాదవ సంఘం ప్రతినిధులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యాదవులను, మున్నూరు కాపులను ఇతర కులాలను అణిచివేస్తుందని అన్నారు. బీసీలను అణగదొక్కడమే సామాజిక న్యాయమా అంటూ ఆయన ప్రశ్నించారు. మంత్రివర్గంలో, కార్పొరేషన్, పార్టీ పదవులలో యాదవులకు అన్యాయం చేస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పడానికి హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద ఈనెల 30న కాంగ్రెస్ ప్రభుత్వ తీరుకు నిరసనగా మహా ధర్నా చేపడుతున్నట్లు వెల్లడించారు. యాదవ కులస్తుల ఐక్యమత్యాన్ని చాటే విధంగా చేపడుతున్న ధర్నాకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి యాదవ సోదరులు తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. అత్యధిక జనాభా ఉన్న యాదవులను రేవంత్ రెడ్డి కించపరుస్తూ మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం, కనీసం ఎమ్మెల్సీ, నామినేటెడ్ పోస్టుల్లో అవకాశం కల్పించకపోవడం యాదవులను అవమానించడమేన న్నారు. యాదవ లోకాన్ని అవమానపరిచే విధంగా వివరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి సరైన బుద్ధి చెప్పాలని రాజారామ్ యాదవ్ పిలుపునిచ్చారు. అనంతరం 30న హైదరాబాద్లో జరిగే మహా ధర్నా కు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. బీసీలకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆపేది లేదని హెచ్చరించారు కార్యక్రమంలో యాదవ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మహిపాల్ యాదవ్, జిల్లా కన్వీనర్ బాపూరావు యాదవ్, యాదవ సంఘం ప్రతినిధులు రాజన్న యాదవ్, జనార్ధన్ యాదవ్, లింగన్న యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## రేణుక చౌదరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు భరోసా సంబరాలు

**స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేసిన కార్యకర్తలు**

**మణుగూరు జూన్ 24 (నినాదం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు భరోసా కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు. రైతు భరోసాని రైతులు ఖాతాల్లో 9,000 కోట్లను రైతులు ఖాతాలో వేయడం రైతుల కళ్ళల్లో ఆనందం వెల్లువిరుస్తుంది. మంగళవారం మణుగూరు రేణుకా చౌదరి మహిళా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు భరోసా సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా వ్యూహకర్త సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు గురజాల గోపి మాట్లాడుతూ రైతుల బాధలను కష్టాలను భరోసాగా భావించిన సీఎం రేవంత్ రెడ్డి వాళ్ల కలలు ఆనందం చూసే వరకు పట్టువదలని విక్రమార్కుల వ్యవహరించినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన దానికంటే ఎకరానికి 12,000 రైతు భరోసా ఏసి రైతును పూర్తిస్థాయిలో ఆదుకున్నారని ఆయన పేర్కొన్నారు. జూన్ నెల ఆరంభం నుంచే వర్షాలు ప్రారంభం కావడంతో రైతులు పెట్టుబడి సాయం కోసం ఎదురుచూసే తరుణంలో రైతు భరోసాని ఇచ్చి రైతులను పూర్తిస్థాయిలో ఆదుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పేదల కష్టాలు వాళ్ళ బాగోగులను చూసుకుని పార్టీ దేశంలో కాంగ్రెస్ పార్టీ తప్ప వేరే పార్టీ లు ఆదుకోవడం జరగదని ఆయన పేర్కొన్నారు. రైతులందరినీ ధనికుల్లా చేయడమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని అని సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రేణుక అక్షర మహిళ అధ్యక్షురాలు పూణ్యం సరోజ, ఉపాధ్యక్షురాలు బొడ్డు సౌజన్య, జనరల్ సెక్రెటరీ రెడ్డి బోయిన రేణుక, నాంపల్లి రమణ వసంత కళ్యాణి ముస్లిం మైనార్టీ అధ్యక్షుడు ఎండి నూరుద్దీన్ సీనియర్ నాయకులు పింగళి మాధవరావు మధు బుర్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వ్యక్తి పట్టుబడి..



**ఖమ్మం, జూన్ 24 (నినాదం న్యూస్) :** అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న వ్యక్తిని జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి భాయ్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. మంగళవారం ఖమ్మం నగర పరిధిలోని పంపింగ్ వెల్ రోడ్డు నందు అన్నవరపు అంజిరెడ్డి సన్నాఫ్ వెంకట నరసింహారెడ్డి 45 సంవత్సరాలు ప్రైవేట్ ఎలక్ట్రిషన్. తన ఇంట్లో అక్రమంగా లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తూ జాయింట్ ఆపరేషన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని, డాక్టర్ కళావతి భాయ్, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంహెచ్ఎన్ డాక్టర్ సైదులు, మరియు టాస్క్ ఫోర్స్ సిబ్బంది తో కలిసి ఈరోజు సాయంత్రం నాలుగు గంటలకు అక్రమంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నటు వంటి నిందితుడు అన్నపురెడ్డి అంజిరెడ్డిని అతనితోపాటు అతని నిర్వహిస్తున్న స్కానింగ్ మిషన్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగింది. నిందితుడిని త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో అప్పగించి కేసు నమోదు చేయడం జరిగింది. స్కానింగ్ మిషన్ దానికి సంబంధించిన పరికరాలని పంచినామా చేసి సీజ్ చేయటం జరిగింది. పిసి అండ్ పిఎన్డిటి యాక్ట్ 1994 చట్టం ప్రకారం నిందితుడికి పిసి పెయింట్ యాక్ట్ సెక్షన్ సిక్స్ చట్టరీత్యా లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం నేరంగా పరిగణించి అలాగే సెక్షన్ 23 సెక్షన్ నిర్ధారణ చేస్తున్న సెక్షన్ 23 ప్రకారం మూడు సంవత్సరాలు జైలు శిక్ష మరియు 10 వేల రూపాయల వరకు ఫైన్ అలాగే సెక్షన్ 25 ప్రకారం అతడు స్కానింగ్ మిషన్ ని అనధికారికంగా పర్చేస్ చేసి ఇటువంటి అర్హత లేకుండా లింగ నిర్ధారణ పరీక్షలకు పూనుకోపటం వల్ల సెక్షన్ 25 ప్రకారం ఐదు సంవత్సరాల వరకు జైలు శిక్ష లక్ష రూపాయలు అపరాధ రుసుము ఇది ఇచ్చే అవకాశం ఉంది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డాక్టర్ కళావతి భాయ్ మాట్లాడుతూ జిల్లాలో ఇలా అక్రమంగా స్కానింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నటువంటి నిందితులని వదిలే ప్రసక్తే లేదని, వారిని దోషులు చట్టం ముందు నిలబెట్టి కఠినమైన శిక్షలు వేయించే విధంగా కృషి చేస్తామని తెలియజేశారు. ఈ ఆపరే ఈ ఆపరేషన్ లో పాల్గొన్న ఏసిపి టాస్క్ ఫోర్స్ ఏసిపి రవి గారికి మరియు వారి సిబ్బందికి అలాగే త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్, సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఇరాన్ సార్వభౌమాధికారంపై అమెరికా దాడిని ఖండించండి

**సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యుడు దొంగల తిరుపతిరావు**

**ఖమ్మం,జూన్ 24(నినాదం న్యూస్):** ఇరాన్ పై ఇజ్రాయిల్ గత 12 రోజులుగా యుద్ధం చేస్తుంటే దాన్ని నిలువరించి ప్రపంచంలో శాంతిని నెలకొల్పాల్సిన అమెరికా తానే స్వయంగా ఇరాన్ పై యుద్ధం చేయడం అంటే ఇరాన్ సార్వభౌ మాధికారంపై దాడి చేయడమేనని, ఈ అమెరికా ఇజ్రాయిల్ దురాక్రమణ దాడులను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని సిపిఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు దొంగల తిరుపతిరావు కోరారు. మంగళవారం సిపిఐ(ఎం) ఖానాపురం హవేలీ కమిటీ ఆధ్వర్యంలో ఇందిరానగర్ సెంటర్లో ఇరాన్ పై ఇజ్రాయిల్ అమెరికా దాడులను నిరసిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ దిష్టిబొమ్మ దగ్ధం చేసారు. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి దొంగల తిరపతిరావు మాట్లాడుతూ ఇరాన్ అను ఆయుధాలు తయారు చేస్తుందని రుజువులేని నిందారోపణలు వేసి ఏకపక్షంగా అమెరికా శక్తివంతమైన బాంబులతో ఇరాన్ పై విరుచుకుపడటం హేయమైన చర్య అని, ప్రపంచ దేశాల్ని తన గుప్పెట్లో పెట్టుకోవడం కోసం అమెరికా ఇలాంటి దాడులను నిర్వహించడం పరిపాటయిందని ఇలా దాడులు చేసే వారిని తన వెంట వేసుకొని తన యొద్ద పిపాసాన్ని నెరవేర్చుకుంటుందని తెలిపారు. ఇంత జరుగుతున్నా మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా దుశ్చర్యలను ఖండించకపోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. భారత్ ఇరుగుపొరుగు దేశాలతో సత్సంబంధాలు కలిగి ఉండాలనే స్పృహను కూడా కోల్పోయి అమెరికా చేతిలో కీలుబొమ్మ అయిందని ఆరోపించారు, ప్రజాస్వామ్య వాదులంతా ఈ ఇజ్రాయిల్ అమెరికా దురాక్రమణ దాడులను ముక్తకంఠంతో ఖండించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యురాలు పిన్నింటి రమ్య డివిజన్ కమిటీ సభ్యులు గాలి వెంకటాద్రి, కత్తుల అమరావతి, పోతురాజు వెంకటి, మండల కమిటీ సభ్యులు కుర్రి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట పోలీస్‌ల ఆధ్వర్యంలో పట్టణంలో 2కె రన్

**.నర్సంపేట, జూన్ 24 (నినాదం):** నర్సంపేటపోలీస్ ల ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా మంగళవారం 2కె రన్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు యువకులు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలకు బానిసలుగా మా రవద్దన్నారు. గంజాయి, డ్రగ్స్ పట్ల యువత ఆకర్షణ వల్ల జరిగే నష్టాల గురించి నిరోధక అవగాహన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఏసీపీ రవీందర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట టౌన్,రూరల్ సీఐ లు రఘుపతి రెడ్డి,సాయి రమణ , ఎస్ఐ లు గూడా



అరుణ, రవికుమార్, టీపీసీసీ సభ్యులైన పెండెం రామానంద్ , పోలీస్ సిబ్బంది, నర్సంపేట పట్టణంలోని ప్రముఖులైన వైద్యులు, వ్యాపారస్తులు, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, పెద్ద మొత్తంలో యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డ్రగ్స్‌పై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి

**.ఎల్కతుర్తి జూన్ 24(నినాదం న్యూస్):** డ్రగ్స్ పట్ల విద్యార్థులు యువకులు అప్రమత్తంగా ఉండా లని. సీఐ పులి రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్లో, 9వ తరగతి, పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులకు, అసిస్టెంట్ ప్రిన్సిపాల్ లలిత ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల జరిగే అనర్థాలను ప్రజలకు వివరించి, 15 సంవత్సరాల వయసు మొదలుకొని 25 సంవత్సరాల వయసున్న విద్యార్థి యువకులు డ్రగ్స్ కు అలవాటై చదువుకు దూరంగా ఉండటం, అనారోగ్యాలకు గురి కావడం, వాటి తీవ్రత ఎక్కువ కావడం వల్ల అర్ధాంతరంగా చనిపోవడం మూలంగా, ఎన్నో కలలు పెట్టుకున్న తల్లిదండ్రులు పిల్లలు లేని అనాథలుగా మిగిలిపోయి ఒంటరి వారు కావడం చాలా బాధాకరం అన్నారు. ప్రభుత్వ పరంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డ్రగ్స్ నిర్మూలన కోసం ఉక్కు పాదాన్ని మోపాలని పోలీస్ శాఖకు ఆదేశాలు ఇవ్వడం మూలంగా, పోలీస్ నార్కోటిక్ శాఖల వాళ్లు గంజాయి ఇతర మత్తు పదార్థాల సరఫరాను అణిచివేయడంలో కృతులైనట్లు, ఈ మధ్య దుబాయిలో జరిగిన 138 దేశాల సమ్మిట్ లో తెలంగాణ నార్కోటిక్



విభాగానికి మంచి గుర్తింపు రావడం తెలంగాణ ప్రభుత్వం డ్రగ్స్ పైన తీసుకున్న చర్యలకు నిదర్శనంగా భావించాలని పేర్కొన్నారు. ఒక ప్రభుత్వమే బాధ్యత తీసుకోవడం కాకుండా సమాజంలో ఉన్నటువంటి వివిధ వర్గాలు కుల సంఘాలు ప్రజా సంఘాలు ప్రధానంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు బాధ్యత వహించాలి. విద్యార్థులు సెల్ ఫోన్కు బానిస కాకూడదని హితవు పలికారు. 12 సంవత్సరాల వదులుకొని 19 సంవ త్సరాల ఉన్న పిల్లలు టీనేజ్ వయసులో ఇతర ఆకర్షణలకు లోనై విచక్షణ జ్ఞానాన్ని కోల్పోతారు న్నారు. ఈ ఏజ్ లోనే పిల్లలు చాలా జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణంలోనే కాకుండా పల్లెలకు కూడా గంజాయి మహమ్మారి పాకిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన వెంట ట్రైన్ ఎస్సై శ్రావణ్ కుమార్, హెడ్ కానిస్టేబుల్ విటల్, పోలీస్ సిబ్బంది విఖిల్, భాస్కర్, జ్యోతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటల సాగుతో అధిక ఆదాయం

**చింతపల్లి, జూన్ 24(నినాదం న్యూస్):** నీటి వసతి ఉన్న రైతులు ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని పతంజలి ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్ బొల్లంపల్లి శేఖర్ అన్నారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో మంగళవారం జరిగిన ఆయిల్ పామ్ రైతు అవగాహన సమావేశంలో ఆయన



మాట్లాడారు. జిల్లాలో సుమారు పది వేల ఎకరాల విస్తీర్ణం లో ఆయిల్ పామ్ తోటలు సాగు అవుతున్నాయని చెప్పారు. ఈ ప్రాంతం లోని రైతులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ తోటలను సాగుచేసి అధిక ఆదాయం పొందాలని కోరారు. ఆయిల్ పామ్ పంటకు కూలీ ఖర్చులు తక్కువ, కోతుల, దొంగల బెడదలేద ఉండదని ఆయన తెలిపారు. ఆయిల్ ఫామ్ పంటను ప్రభుత్వం నిర్ణయుంచిన ధరకు ప్రభుత్వం నియమించిన కంపెనీ వారే కొనుగోలు చేస్తారని, ఇందులో దళారుల ప్రమేయం ఉండబోదని ఆయన తెలిపారు.ప్రభుత్వం అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ పామ్ తోటలను సాగు చేసి నెల నెల ఆదాయం పొందాలని ఆయన సూచించారు.మాజీ సర్పంచ్ ఉజ్జిని లక్ష్మణ్ రావు,రైతులు జనార్దన్ రావు, మల్లయ్య సత్తయ్య,పతంజలి ఆయిల్ పామ్ క్షేత్ర సహాయకులు పేర్ల కృష్ణయ్య, భార్గవ్, రైతులు పాల్గొన్నారు.

# దరఖాస్తుల సత్వర పరిష్కారం పై దృష్టి సారించాలి

### -కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ ప్రతినిధి జూన్ 24 ( నినాదం న్యూస్) భూభారతి లో భాగంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం, టి బి ముక్త్ భారత్ కింద టిబి,(క్షయ)నివారణ పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో క్షయ వ్యాధి నివారణకు తీసుకో వాల్సిన చర్యల పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. అలాగే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,ప్రజలు టైఫాయిడ్,డెంగ్యూ తదితర వ్యాధుల బారిన పడకుండా అప్రమత్తం చేయాలని చెప్పారు.వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రత కార్యక్రమాలు పెంచాలన్నారు.ఎరువులకు ఇబ్బంది లేకుండా చూడాలని వ్యవసాయ అధికారిని, ఇందిరమ్మ ఇండ్లు వేగవంతం చేయాలని హౌసింగ్ పి డి ని ఆదేశించారు.వనమహోత్సవం కింద నాటే మొక్కలు,తదితర



అంశాలపై కలెక్టర్ సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఆన్ లైన్ ద్వారా హాజరైన రాష్ట్ర అనంతరం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గృహ నిర్మాణ ,వ్యవసాయ ,రెవెన్యూ ,సీజనల్ వ్యాధులు, టి బి నియంత్రణ పై సమీక్ష నిర్వహించారు.వ్యవసాయం కింద రైతు భరోసా, ఎరువుల నిర్వహణను ప్రతిరోజు పర్యవేక్షించాలని, ఎరువులు ఇతర జిల్లాలకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని, ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు ఎరువుల దుకాణాలను తనిఖీ చేయించాలని ,ఆయిల్ పామ్ తోటల లక్ష్యాలను సాధించాలని చెప్పారు.వన మహోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాటు, అధికారులందరూ హాజరయ్యేలా చూడాలని , లక్ష్యానికి మించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. రెవెన్యూ సదస్సులలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు . సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ తో పాటు, ఇతర సంబంధిత శాఖల సమన్వయంతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలని అన్నారు. అలాగే టి బి ముక్తి భారత్ కింద ప్రజలు టి బి వ్యాధి బారిన పడకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిచెప్పారు . రాష్ట్ర స్థాయి నుండి సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరు కాగా ,జిల్లా నుండి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తో పాటు, అదనపు కలెక్టర్లు జె. శ్రీనివాస్, నారాయణ అమిత్, జిల్లా అటవీశాఖాధికారి రాజశేఖర్, గృహనిర్మాణ శాఖ పిడి రాజకుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ కల్యాణ్ చక్రవర్తి ,జిల్లా సహకార అధికారి పత్యా నాయక్,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య, హార్టికల్చర్ డి డి అనంత రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## రైతు సంబరాలకు తరలిన కాంగ్రెస్ సేనలు

**.నల్గొండ ప్రతినిధి జూన్ 24 ( నినాదం న్యూస్):** హైదరాబాద్ సచివాలయం సమీపంలో రాజీవ్ గాంధీ విగ్రహ ప్రాంగణంలో 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా పథకం అమలు చేసి రైతులకు పెట్టుబడి సాయమందించిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రైతు భరోసా సంబురాలు కార్యక్రమానికి మిర్యాలగూడ ఎన్ఎస్పి రాజీవ్ స్టేడియం నుండి మంగళవారం ఉదయం బయలుదేరుతున్న రైతుల బస్సులను స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటయిన అతితక్కువ సమయంలోనే దేశంలోనే మొట్ట మొదటి సారి 2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేసి రైతు ప్రభుత్వమని



నిరూపించిందన్నారు. అలాగే రైతులకు పెట్టుబడి సాయంగా 9 వేల కోట్ల రూపాయలు అందించి మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వమని మరోసారి నిరూపించిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు ఆనందంతో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్, వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డి. సైదానాయక్, ఎంఎఓలు, ఎఇఓలు పాల్గొన్నారు.

## రైతు భరోసా నిధులపై రైతుల హర్షం

.చింతపల్లి, జూన్ 24(నినాదం న్యూస్) : తొమ్మిది రోజులలో 9 వేల కోట్లను రైతు భరోసా కింద రైతుబంధు డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని రైతులు ఎంతో ఆనందంగా మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిందాబాద్ అంటూ నినాదాలు చేస్తూ మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. అంతకుముందు రైతు వేదికలో తాసిల్దార్ రమాకాంత్ శర్మ సమక్షంలో జరిగిన వీడియో కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగం విన్న వెంటనే రైతులు రైతు వేదిక ప్రాంగణంలో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగ్రేకుల నాగభూషణం, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి



ముచ్చర్ల యాదగిరి, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యాచారం యాదయ్య గౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి. రియాజ్ పాషా, చెట్టుపల్లి రాములు,ఎండి అక్బర్, మునుకుంట నరసింహ, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, కురుమేటి కృష్ణయ్య, దవలయ్య, ప్రజా గాయకుడు ఆరె కంటి జగన్, బండ్ల నాగయ్య, గజ్జల వెంకటరెడ్డి, లోకేష్, ఏ ఈ ఓ లు మౌనిక, శ్రీలత పాల్గొన్నారు.

## డ్రగ్స్ పై అవగాహన సదస్సు

**కోదాడ(నినాదం న్యూస్):** కోదాడ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కొమరబండ తేజ విద్యాలయ లో డ్రగ్స్ వలన జరిగే అనర్థాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రొహిబిషన్, ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ సోమిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోదాడ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి




పాల్గొని మాట్లాడుతూ... డ్రగ్స్ వాడటం వలన జరిగే అనర్థాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డ్రగ్స్ వ్యతిరేకంగా నినాదాల పోటీని నిర్వహించడం జరిగింది. 225 మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సిఐ రజితారెడ్జి, ఎస్సై నవీన్ కుమార్, తేజ విద్యాలయ ప్రిన్సిపాల్ రమాదేవి, అధ్యాపకులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మహాదేవపూర్ జూన్ 24, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలకేంద్రంలో పలు కుటుంబాలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ మంగళవారం పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుడు కుమ్మరి సారయ్య తండ్రి ఎర్రయ్య ఇటీవల మరణించగా ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ఆ కుటుంబానికి అండగా ఉంటానని



భరోసానిచ్చారు. అంతేకాకుండా బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కుమ్మరి పోచమల్లు సతీమణి భాగ్యలక్ష్మి, జనగామ రాజబాపు లకు శస్త్ర చికిత్సలు కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలిమెల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జవ్వాజి తిరుపతి, మహాదేవపూర్ మండల పార్టీ అధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాసరావు, జక్కు రాకేష్, పెండ్యాల మనోహర్, ఆన్కారి ప్రకాష్, తడుకల రమేష్, అలీమ్ ఖాన్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### -మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి

**కోదాడ( అనంతగిరి),జూన్ 24 (నినాదం న్యూస్):** రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ఆ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రైతుల సంక్షేమం దృష్ట్యా ఎన్నికలలో ఇచ్చిన హామీల మేరకు నేటి వరకు 1 కోటి 49 లక్షల 39వేల 111 ఎకరాలకు 9 రోజులలో సుమారు రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులను విడుదల చేసి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని,దృఢ సంకల్పాన్ని చాటుకుందని శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రైతు భరోసా నిధులను విడుదల చేసిన సందర్భంగా రైతు విజయోత్సవ సంబరాల కార్యక్రమంలో భాగంగా అనంతగిరి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు రైతులు,కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి హర్షం వ్యక్తం చేస్తూ ఆయన ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి,మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి కి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం మాదిరిగా మాటలు చెప్పకుండా చేతలతో చేసి చూపిస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఆయన అన్నారు.ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలోనే రైతు రుణమాఫీ చేసి,ప్రస్తుతం రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల కళ్ళలో ఆనందాన్ని ఈ ప్రభుత్వం నింపిందని పేర్కొన్నారు.భవిష్యత్తులో కూడా మరిన్ని రైతు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సైతం రైతుల సంక్షేమంలో భాగంగానే ప్రభుత్వ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను పేదలకు అమలు పరుస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు దేగ కొండయ్య,బుర్ర నరసింహారెడ్డి,ఈదుల కృష్ణయ్య,మాజీ సర్పంచ్ లు,ఆయా గ్రామాలకు గ్రామ శాఖ అధ్యక్షులు సంగారెడ్డి కిరణ్ రెడ్డి,మట్టపల్లి రామకోటయ్య, కనగల వీరయ్య,సాదె కోటేశ్వరరావు,గద్దె రామా రావు, మండల వాణిజ్య సెల్ అధ్యక్షులు ఓరుగంటి హరిబాబు,బానోతు వెంకటేశ్వర్లు,బానోతు వేణు,రాజు నాయక్,కత్రం నాగేందర్ రెడ్డి,మట్టపల్లి శ్రీనివాస్ గౌడ్,కరిష రాజు, నారాయణ, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్‌కు వినతి

**కోదాడ,జూన్ 24(నినాదం న్యూస్):** బెస్ట్ అవైలబుల్ స్కీమ్ విద్యార్థులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజిక కార్యకర్త గుండెపంగు రమేష్ మంగళవారం జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ కోదాడలోని బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కు సంబంధించిన పాఠశాలల నిర్వాహకులు గత రెండు సంవత్సరాల నుంచి బెస్ట్ అవైలబుల్ స్కీం పిల్లలకు రావాల్సినటువంటి ఫీజు బకాయిలను ప్రభుత్వం చెల్లించడం లేదని తద్వారా మేము మీ పిల్లలకు చదువు చెప్పలేమని, పుస్తకాన్ని ఇవ్వలేమని, యూనిఫామ్స్ ఇవ్వలేమని, హాస్టల్ కల్పించలేమని,



చెప్పటంతో విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఎంతో మనోవేదనకు గురవుతున్నారు. రెక్కాడితే డొక్కాడని నిరుపేద ఎస్సీ తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు కోసం ఎన్నో కలలు కంటూ ఉన్నత స్థానంలో చూడాలని ఆశపడుతున్నటువంటి ఈతరణంలో పాఠశాలలో వారికి ఇవ్వాల్సినటువంటి మౌలిక వసతులను, సదుపాయాలు ఇవ్వలేమని చెప్పడంతో విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా కన్నీరు మున్నీరు అవుతున్నారని తెలిపారు. ఈ విషయంపై స్పందించిన కలెక్టర్ దీనికి సంబంధించిన అధికారులతో, స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి త్వరలోనే పేద పిల్లల భవిష్యత్తుకు ఒక మంచి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చినట్లుగా వారు తెలిపారు.ఇంకా ఈ కార్యక్రమంలో బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పిల్లల తల్లిదండ్రులు కుక్కల కృష్ణ, గంధం శ్రీను, కలకొండ సైదులు కుడుముల రాంబాబు, కందుకూరి. సురేష్, బ్రహ్మం,బాల సైదులు, కే. ఉపేందర్, శ్రీను, సైదులు, సుధీర్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి

### ఎంఈఓ బాల్నే ప్రకాష్ బాబు

**మహాదేవపూర్ జూన్ 24, ( నినాదం న్యూస్):** ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేసి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు మంచి పేరు తీసుకురావాలని మహాదేవపూర్ ఎంఈఓ బాల్నే ప్రకాష్ బాబు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల ఆవరణలో బడిబాట కార్యక్రమం పై పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్రైవేట్ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రైవేట్ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థుల కు మంచి నాణ్యమైన విద్యను అందించి ప్రభుత్వ పాఠశాలలపై మంచి నమ్మకాన్ని కలిగించాలని ప్రధానోపాధ్యా యులకు సూచించారు. ప్రైవేట్ పాఠశాలల నుండి 245 మంది విద్యార్థులు,



అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలల నుండి 328 మంది విద్యార్థులు నూతనంగా అడ్మిషన్ తీసుకున్నట్లు ఆయన తెలిపారు. అంకిత భావంతో పనిచేసే మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సముదాయపు ప్రధానోపాధ్యాయులు రాజిరెడ్డి, రాజేందర్, కళ్యాణి, రత్న తిరుపతిరెడ్డి, సరావత్ సుల్తానా, మొండయ్య, ఎర్రయ్య, పద్మ తదితర పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సై రామ్మూర్తిని కలిసిన వివిఆర్ చైర్మన్ వెంకట్రాములు




**చింతపల్లి, జూన్ 24( నినాదం న్యూస్)** మండలంలోని గడి య గౌరారం గ్రామా నికి చెందిన ప్రముఖ పత్తి వ్యాపారి, వివి ఆర్. ఫౌండేషన్ చైర్మ న్ వరికుప్పల వెంకట్రాములు మంగళ వారం స్థానిక ఎస్సై ఎం. రామ్మూర్తిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆయన ఎస్సై రామ్మూర్తిని శాలువాతో సత్కరించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే సామాజిక కార్యక్రమాల్లో తమ ఫౌండేషన్ సహకారం ఉంటుందన్నారు.

## కన్నవారి కలలను సాకారం చేయాలే

**మహా ముత్తారం జూన్ 24 (నినాదం):** పిల్లలను ఉన్నత స్థానంలో నిలిపేందుకు అనేక కష్టాలు ఎదుర్కొనే తల్లిదండ్రుల కలలను సాకారం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహాముత్తారం మండలం వజినేపల్లి గ్రామ మాజీ ఎంపీపీ మెండ వెంకటస్వామి కూతురు సౌమ్య ఎంబీబీఎస్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఆమెను శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. కన్నవారి కష్టాలను గుర్తించాల్సిన బాధ్యత వారి పిల్లలపై ఉందన్నారు. ఎంబీబీఎస్ పూర్తి చేసుకుని వైద్య వృత్తిలో అడుగుపెట్టే ప్రతి ఒక్కరు వైద్య వృత్తిని సేవా దృక్పతంతో చూడాలని, పేదవారికి సేవ చేయాలనే ఆలోచనతో అడుగు ముందుకు వేయాలని ఆయన సూచించారు. ఇటు కన్నవారి



కలలతో పాటు పేదవారికి సేవ చేయడంలో ఆత్మసంతృప్తి ఉంటుందనే విషయాన్ని గ్రహించాలని ఆయన సూచించారు. మారుమూల ప్రాంతానికి చెందిన ఓ ఆడబిడ్డ ఎంబీబీఎస్ పూర్తి చేసుకోవడం గర్వించదగిన విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కిందపడి వ్యక్తి మృతి

**కోదాడ (అనంతగిరి), జూన్ 24 (నినాదం న్యూస్):** మద్యం మత్తులో ప్రమాద వశాత్తు కింద పడడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన అనంతగిరి మండలం



అమీనాబాద్ గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన చిన్న పొంగు పుల్లయ్య(48) కూలి పని చేస్తూ జీవనం కొనసాగిస్తుండేవాడు. ఈనెల 21వ తారీకున రాత్రి సమయంలో మద్యం తాగి తన ఇంటికి నడుచుకుంటూ వెళుతుండగా ప్రమాదవశాత్తు కింద పడటంతో తల వెనుక బలంగా తగిలింది. ఇంటికి వెళ్ళినాక తనకు కొంచెం అస్వస్థత గా ఉందని కుటుంబ సభ్యులకు తెలపడంతో కుటుంబ సభ్యులు కోదాడ ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు వైద్యులు చూసిన మేరకు మెరుగైన చికిత్స కొరకు సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించారు గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈనెల 22వ తారీఖున మరణించిన ట్లుగా తెలిపారు మృతుడి తల్లి నారమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లుగా తెలిపారు.

## కాన్కూర్‌లో సోలార్ లైట్ ఏర్పాటు

**చెన్నూర్ జూన్ 24 (నినాదం న్యూస్)** జైపూర్ అటవీ అభివృద్ధి సంస్థ (టీజీ ఎఫ్ డీసీ ) ఆధ్వర్యంలో జైపూర్ మండలం లోని కాన్కూర్ గ్రామంలో మంగళవారం సోలార్ లైట్ ఏర్పాటు చేయడం జరిగింది, టీజీ ఎఫ్ డీసీ సామాజిక సేవ కార్యక్రమాల్లో భాగంగా సి. ఎస్. ఆర్ నిధులతో దీనిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్



ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, ఫీల్డ్ సూపర్ వైసర్ రాజేష్, వాచర్ లు శంకర్, సాయికిరణ్, రాకేష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

## రైతన్నను రాజును చేయడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయం

**మంగపేట, జూన్ 24 ( నినాదం న్యూస్ ) :** రైతన్నను రాజును చేయడమే కాంగ్రెస్ సర్కార్ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోక్ సూచనల మేరకు మంగళవారం మండల కేంద్రంలోని వైస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, మాజీ ఎం.పీ.టీ.సి చౌలం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలు నిర్వహించారు. రైతు భరోసా సంబరాలు కార్యక్రమంలో భాగంగా సీఎం రేవంత్



రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క , రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ), వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాష్ట్ర గృహ నిర్మాణ, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మైల జయరాం రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కోటి ముప్పై తొమ్మిది ఎకరాలకు సకాలంలో ఖరీఫ్ పంటకు పెట్టుబడి సాయం క్రింద ప్రతి ఎకరాకు 6 వేల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేశారన్నారు. రెండు లక్షల రూపా యల రుణమాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు క్విం టాకు 500 రూపాయలు బోనస్, ఉచిత కరెంట్ ఇలా అన్నదాతలకు కావాల్సి న పథకాలను అమలు చేస్తున్న ప్రజా ప్రభుత్వనికి రైతాంగం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు, మాజీ ఎం.పీ.టీ.సి చౌలం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# కృషితో నాస్తి దుర్భిక్షం

• రాక్ సాండ్ సహకారంతో గుంతలుపూడ్చిన యువకులు



**జిన్నారం/పటాన్‌చెరు, జూన్ 24 (నినాదం న్యూస్):** కృషితో నాస్తి దుర్భిక్షం.. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని వేచి చూడడం దుర్లభం. అనే నానుడి ఈ యువకులకు సరిపోతుందేమో..! వర్షాకాలం ప్రారంభం కావడంతో తరచూ కురుస్తున్న చిరుజల్లులకు తోడు అధికలోడు వాహనాలు తిరుగుతుండడం వల్లా మాదారం నుండి వడిగేపల్లి రోడ్డు గుంతల మయమై ఆ రోడ్డు గుండా ప్రయాణాలు సాగించే ప్రయాణికులు తరచూ ప్రమాదాల భారిన పడుతున్నారు. ఇక ఈ రోడ్డు గుండా రాత్రి సమయాల్లో ప్రయాణాలు సాగించే ప్రయాణికుల గోస వర్ణించలేనిది. ఈ విషయాన్ని పసిగట్టిన మాదారం గ్రామ యువకులు చేయి, చేయి కలిపి తమ గ్రామ పరిధిలో ఉన్న రాక్ సాండ్ క్రషర్ యాజమాన్యాన్ని కలిసి ఆ రోడ్డు దుస్థితిని వివరించారు. దీనికి అనుకూలంగా స్పందించిన రాక్ సాండ్ క్రషర్ యాజమాన్యం వెంటనే గుంతల్లో వేయడానికి మెటీరియల్, దీంతోపాటు జెసిబి ని సమకూర్చడంతో యువకులు గుంతలను పూడ్చి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎస్ విజయ్ గౌడ్, కే కుమార్, పి భాస్కర్, సిహెచ్ గణేష్, ఎం సుదర్శన్ ,సిహెచ్ మల్లేష్, శేఖర్, అజయ్ సింగ్, వికాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ యువకుడిని చితకబాదిన ఎస్సై

• నుదుటిపై బొట్టు తీయించాడని యువకుడి ఆరోపణ
• హిందుత్వాన్ని ఎస్సై వ్యతిరేకించారని హిందువుల నిరసన
• ఎస్సై డౌన్ డౌన్, జైశ్రీరాం అంటూ నినాదాలు



**కొడంగల్ జూన్, 24 (నినాదం న్యూస్):** సోషల్ మీడియాలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టు పెట్టిన బిఆర్ ఎస్ యువకుడు రవీంద్ర చారి ని బొంరాస్ పేట్ ఎస్సై అబ్దుల్ రవూఫ్ చితకబాదారు. పోస్టు పెట్టిన యువకుడు రవీంద్ర చారీ ని గత రెండు రోజుల క్రితం పోలీసులు తీసుకెళ్లి బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్ లో కూర్చోబెట్టారు.ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టు ఎందుకు పెట్టావనీ ఎస్సై అబ్దుల్ రవూఫ్ యువకుడిని చితకబాదారు. అంతేకాకుండా నుదటి పై బొట్టు కూడా తీయించాడని బాధితుడి రవీంద్ర చారీ హిందూ పరిషత్, ఆర్ ఎస్ ఎస్ వాళ్ళ కు తెలపడంతో పార్టీల కతీతంగా యువకులు, నాయకులు అందరూ కలిసి మంగళవారం బొంరాస్ పేట్ మండలం లోని పోలీసులు స్టేషన్ ముందర రోడ్డు పై ధర్నాకు దిగారు. హిందుత్వాన్ని కించపరిచిన ఎస్సై రవూఫ్ ను వెంటనే సస్పెండ్ చేయాలని, ఎస్సై డౌన్-డౌన్ అంటూ జైశ్రీరాం నినాదాలు చేస్తూ రోడ్డు పై బైటాయించారు. పరిస్థితి ని ముందుగానే పసిగట్టిన కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి,కొడంగల్, దౌల్తాబాద్, దుద్యాల ఎస్సై లతో సంఘటనా స్థలానికి చేరుకుని ధర్నా విరమించాలని కోరారు. ఎస్సై సస్పెండ్ అయితే గాని ధర్నా విరమించేది లేదని, అవసరమైతే ఎస్పీ కార్యాలయం ముట్టడి చేస్తామని పట్టుబట్టారు.సిఐ మాట్లాడుతూ, సమస్యను పై అధికారులకు చేరవేసి, విచారణ చేయిస్తామనీ, విచారణ లో తేలిన వివరాల ప్రకారం పై అధికారులు చర్యలు తీసుకుంటారనీ సర్ది చెప్పడంతో ధర్నా విరమించారు. విచారణ జరిగేంతవరకు బొంరాస్ పేట్ పోలీసు స్టేషన్లో ఎస్సై అబ్దుల్ రవూఫ్ విధులు నిర్వహించరాదనీ ధర్నా దిగిన నాయకులు ఖరాఖండిగా తేల్చిచెప్పారు.భాజపా నాయకులు బాబయ్య నాయుడు, ఆర్. ముకుంద, శ్రావణ్ గౌడ్, బిఆర్ ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి, శేరి నారాయణరెడ్డి, బండ శ్రీనివాస్, రవిగౌడ్,తలారి వెంకటయ్య, హీరునాయక్,లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

**యువకుడిపై ఎస్సై తీరు సరికాదు**
**- సల్లా మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు**




ఒకానొక పత్రికలో వచ్చిన పత్రిక క్లిప్ ను సోషల్ మీడియాలో పోస్టుచేసిన రవీంద్ర చారీ ని పోలీసులు పట్టుకెళ్ళి కొట్టడం సరికాదని బిఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సల్లా మహేందర్ రెడ్డి ఎస్సై అబ్దుల్ రవూఫ్ తీరును ఖండించారు. అధికారులు అధికార ప్రభుత్వానికి కొమ్ముకాయడం సరికాదని, ఎస్సై చేయి చేసుకోవడం ఆయన స్థాయికి సరికాదని, అన్నారు. పోలీసులు ప్రజలందరనీ సమానంగా చూడాలే కానీ ఏకపక్షంగా వ్యవహరించరాదనీ కోరారు. సోషల్ మీడియాలో పోస్టులు అన్ని పార్టీల యువకులు పెడుతున్నారనీ, కేవలం బిఆర్ ఎస్ యువకుడిని మాత్రమే తీసుకుని చేయి చేసుకోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ఎస్సై తీరు మానుకోవాలని, పోలీసులు కూడా ప్రజలందరినీ సమానంగా చూడాలనీ, ప్రజలను రాజకీయంగా ఇబ్బంది పెట్టరాదనీ హితువు పలికారు.

# కన్నతల్లిని కడతేర్చిన కసాయి కుమార్తె

• ప్రేమ వద్దన్నందుకు కన్నతల్లిని కర్కషంగా హత్య చేసిన దారుణ ఘటన





**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్):** హైదరాబాద్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకున్నది. మానవత్వం మంట గలిచి కనిపెంచి అల్లారుముద్దుగా పెంచుకున్న ఓ కసాయి కూతురు ప్రియుడితో కలిసి కన్నతల్లిని హత్య చేయించిన దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై జీడిమెట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ డివిజన్ ఎన్ ఎల్ బి నగర్‌లో నివాసముండే సట్ల అంజలీని ఆమె కుమార్తె తేజశ్రీ (16) తన ప్రియుడితో కలిసి గొంతు నులిమి, సుత్తితో తలపై కొట్టి అతికిరాతకంగా హత్య చేశారు. తన ప్రేమ వ్యవహారం ఇంట్లో తెలిసి తల్లి మందలించిందనే కోపంతో ఈ దారుణానికి పాల్పడింది. తేజశ్రీ తన ప్రియుడు పగిల్ల శివ(19), అతని తమ్ముడు పగిల్లా యశ్వంత్(18)తో కలిసి హత్యకు పాల్పడింది. అంజలిని హత్య చేసిన ముగ్గురు మైనర్లు కావడం విశేషం. మృతురాలు అంజలి కుమార్తె తేజశ్రీ (16) పదవ తరగతి చదువుతోంది. 8 నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్ లో పరిచయమైన లవర్ బాయ్, అతని సోదరుని తో కలిసి హత్య చేయించింది. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన ప్రదేశానికి చేరుకుని పోస్టుమార్టం నిమిత్తం మృత దేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ హత్యకు పాల్పడిన ముగ్గురు మైనర్లే కావడం గమనార్హం. ఈనెల 19న ఇంట్లో నుంచి మైనర్ బాలిక తేజశ్రీ ప్రియుడుతో ఏకాంతంగా గడిపేందుకు వెళ్లిపోయింది. కూతురు కనిపించకపోవడంతో తల్లి అంజలి అల్లాడిపోయింది తెలిసినవారు, కుమార్తె స్నేహితులు బంధువుల ఇండ్లలో కూతురి గురించి ఆరా తీసిన ప్రయోజనం లేకుండా పోయింది. ఫలితం లేకపోవడంతో మృతురాలు అంజలి జీడిమెట్ల పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాలికతల్లి అంజలి ఫిర్యాదు మేరకు జీడిమెట్ల పోలీసులు మిస్సింగ్ కేస్ నమోదు చేసుకొని ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి వారిని కనుక్కున్నారు. అమ్మాయి, అబ్బాయి ఇద్దరు మైనర్లు కావడంతో ఇరువురి తల్లిదండ్రులను పిలిపించి మందలించి అమ్మాయిని తల్లి అంజలికి అప్పగించారు. పోలీసులు శివకు నోటీసులు ఇచ్చి పంపించారు. ఈ క్రమంలో తమను విడదీస్తున్నతల్లిని చంపేయాలని కుమార్తె తేజశ్రీ నిర్ణయించుకుంది. ప్రియుడు శివ, అతని సోదరుడి సహాయంతో చున్నీతో మెడకు బిగించి హతమార్చాలని వారు ప్రయత్నించారు. అయితే అప్పటికి ఆమెకు ప్రాణం పోకపోవడంతో సుత్తితో తలపై పలుమార్లు బలంగా మోదీ హత్య చేశారు. విషయం తెలుసుకున్న జీడిమెట్ల పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు.

# మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి కార్యవర్గ సభ్యుల ఎన్నిక

• మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్
• జెఎంసి మండల ఇన్చార్జ్ శోభ రెడ్డి



**జవహర్‌నగర్, జూన్ 24( నినాదం న్యూస్):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులను మంగళవారం మేడ్చల్ జిల్లా రూరల్ బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ జవహర్ నగర్ ఈస్ట్ మండల ఇన్చార్జ్ శోభ రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పార్టీ కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మేడ్చల్ అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీకి విధేయతగా పనిచేసే వారిని క్రమశిక్షణతో పార్టీలో కష్టపడే వారికి స్థానం ఉంటుందని వారికి పదవులు వాటంతట అవే వెతుక్కుని వస్తాయని పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరికి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధన కొరకు పనిచేయాలని కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా బుద్ధి శ్రీనివాస్ కమిటీ సభ్యుల వివరాలు వెల్లడించారు. కార్పొరేషన్ పరిధిలోని నాచారం కాలనీ ఉపాధ్యక్షులుగా ఏ. లలిత, కార్మిక నగర్ ఉపాధ్యక్షులుగా మధ్యబోయిన రాజు, సిఆర్పిఎఫ్ ఉపాధ్యక్షులుగా రఘురాం చారి, బీజెర్ నగర్ ఉపాధ్యక్షులుగా తేలు శ్రీనివాస్, ఈస్ట్ కేఎన్ఆర్ కాలనీ ప్రధాన కార్యదర్శిగా బొమ్మ యాదగిరి, అంబేద్కర్ నగర్ ప్రధాన కార్యదర్శిగా పి. అనిల్ కుమార్ గుప్తా, దుర్గాభవాని కాలనీ కార్యదర్శులుగా మత్స్య అశోక్, గాంధీ నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శిగా ఏ. సదానందం, అంబేద్కర్ నగర్ కార్యదర్శిగా ఎం. మహేందర్, ఈస్ట్ కేఎన్ఆర్ కాలనీ కార్యదర్శిగా యం. కనకరాజు, గబ్బిలాల పేట కోశాధికారిగా మదన్ ల్ లాల్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దు

• సీఐ రవీందర్ రెడ్డి పిలుపు




**జిన్నారం/ పటాన్‌చెరు, జూన్ 24 (నినాదం న్యూస్):** మాదక ద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదని ఐడిఎ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం జూన్ 26ను పురస్కరించుకొని నిర్వహిస్తున్న వారోత్సవాలో భాగంగా బొల్లారంలోని శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఐడిఏ బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల వ్యతిరేక ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల వాడకంవల్ల కలిగే దుష్ఫలితాల గురించి ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి అవగహనా కల్పించారు. విద్యార్థి దశనుండే మత్తు పదార్థాల వినియోగం, వాటి దుష్ఫలితాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతియొక్కరి పై ఉందన్నారు. ప్రతి పౌరుడు తన బాధ్యతగా డ్రగ్స్ కి వ్యతిరేకంగా పోరాటం చేయాలని సూచించారు. ఎక్కడైనా ఎవరైనా డ్రగ్స్ వినియోగిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం మరియు సంగారెడ్డి జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ ఆదేశాల మేరకు బొల్లారం ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా మాదక ద్రవ్యాలకు బానిసను కామని,మాదక ద్రవ్యాలకు బానిసలూ కాకుండా భాద్యతగల పౌరులుగా ఉంటామని విద్యార్థులతో ప్రమాణం చేయించారు.

**మొక్కలు నాటిన ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి**

మాదక ద్రవ్యాల వ్యతిరేక వారోత్సవాల భాగంగా శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాలలో ఏర్పాటు చెసిన ప్రతిజ్ఞ కార్యక్రమం సందర్భంగా పాఠశాల ఆవరణలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి మొక్కలు నాటారు.పర్యావరణాన్ని పరిరక్షించడం అందరి భాద్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ దశరథ, కిష్ట రెడ్డి,శ్రీ శ్లోక ఇంటర్నేషనల్ పాఠశాల కరెస్పాండంట్ కొత్వాల్ హరికృష్ణ రెడ్డి,పోలీస్ సిబ్బంది , విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేకు బస్తివాసుల కృతజ్ఞతలు



**అల్వాల్, జూన్ 24 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ఆధ్వర్యంలో కలిసి గౌతమ్ నగర్ డివిజన్లోని జయ గిరి లక్ష్మి నరసింహ నగర్ మరియు న్యూ వెంకటేశ్వర్ నగర్, హిల్ టాప్ బస్తి వాసులకు దేవాదాయశాఖ భూములకు సంబంధించిన విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా నివసిస్తున్న వారికి బస్తివాసుల ఇళ్లకు తాళాలు వేసి నోటీసులు అందజేయగా అప్పుడు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పరిశీలించి తన సొంత ఖర్చులతో లాయర్ల ద్వారా పర్మినెంట్ స్టే ఆర్డర్ తెప్పించి శాశ్వత పరిష్కారం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్, నాయకులు జేపీసీ వెంకన్న బైరు అనిల్ సిద్దిరాములు,కృష్ణ గౌడ్, కాటంరాజు బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

• ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, యువకులు, వివిధ కాలనీల సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. అందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు.

# జిన్నారం మండల అభివృద్ధికి కృషి చేస్తా

• పటాన్‌చెరు ఎమ్మెల్యే జిఎమ్ఆర్ వెల్లడి



**జిన్నారం/ పటాన్‌చెరు, జూన్ 24 నినాదం న్యూస్):** జిన్నారం మండల అభివృద్ధిని ప్రత్యేక కార్యాచరణ ద్వారా జరిపి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. మంగళవారం జిన్నారం మండల ఉపాధ్యక్షుడు రాజు గౌడ్ ఆధ్వర్యంలో మాదారం గ్రామస్తులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా చూడాలని ఈ సందర్భంగా మాదారం గ్రామస్తులను ఉద్దేశించి పేర్కొన్నారు. త్వరలో జరగబోయే బల్దియా, ఎన్నికల్లో అర్హులైన కాంగ్రెస్ కార్యకర్తలకు కచ్చితంగా న్యాయం జరిగేలా చూస్తామని ఆయన అన్నారు. అంతే కాకుండా ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కార్యకర్తలుగా సేవలందిస్తున్న వారికి కచ్చితంగా న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. అంతేకాకుండా రాబోయే ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగిరేల కార్యకర్తలు కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయని మిగతా సమయంలో నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడుతున్నామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. జిన్నారం మండలం తోపాటు మాదారం గ్రామానికి సైతం ప్రత్యేక నిధులు మంజూరు చేసి అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిన్నారం మండల ఉపాధ్యక్షుడు రాజు గౌడ్ ఎమ్మెల్యే, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతారాం యాదవ్, రాజేందర్ సింగ్, కుమార్, నర్సింగరావు, దుర్గా సింగ్, నర్సింగ్ ముదిరాజ్, సత్యనారాయణ, గణేష్, రాజు , తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తా..

• ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నిజాం పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రగతి నగర్ లోని ఏరోనాటిక్స్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీ (ఏరో నగర్) సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని మౌళిక వసతులపై వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పదేళ్ల కాలంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్లు, వార్డుల్లోని అనేక ప్రాంతాలలో మౌళిక వసతులను కల్పించామని, రానున్న రోజుల్లో ఏరో నగర్లో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఏరోనాటిక్స్ ఎంప్లాయిస్ కో ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఏ.తిరుపతి రావు, సెక్రటరీ టి. రాజగోపాల్, కోశాధికారి కె. సాయి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఏ. వీరా రాణి, కాలనీ వాసులు సుబ్బు యార్లగడ్డ తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నాయీ బ్రాహ్మణ గ్రేవ్ యార్డు అభివృద్ధికి నిధులు మంజూరు

• నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి



**మేడ్చల్ మల్కాజిగిరి, జూన్24(నినాదం న్యూస్):** ఉప్పల్ నియోజకవర్గం చిలకనగర్ డివిజన్ లోని నాయీబ్రాహ్మణుల గ్రేవ్ యార్డ్ కు నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో రూ.40 లక్షల నిధులు మంజూరు. మంగళవారం కులపెద్దలకు నిధుల మంజూరుకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను పరమేశ్వరరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం నిధులను మంజూరు చేయించారని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ నియోజకవర్గ మిగతా ప్రాంతాలలో అభివృద్ధి పనులను చేపట్టేందుకు కూడా ఇదే తరహాలో నిధులను మంజూరు చేయించనున్నట్టుగా వారు చెప్పారు. ఈ కార్యక్రమం లో ఉప్పల్ నాయీబ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు తురాయి చంద్ర మోహన్,పయ్యావుల మోహన్, తురాయి మహేందర్, తురాయి భాస్కర్, మురళి, రాకేష్, బద్రి నారాయణ, శ్రీకాంత్, మధు అరుణ్ కుమార్, తురాయి దాస్, దశరథ్, నాగరాజు కాంగ్రెస్ నాయకులు ఈగ ఆంజనేయులు ముదిరాజ్, ఆగం రెడ్డి, అమరేశ్వరి, దేవి రెడ్డి, జంగయ్య, అంజయ్య, మహేందర్ ముదిరాజ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ





**కుత్బుల్లాపూర్, జూన్ 24 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఆదివారం ఆత్మీయులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు, పార్టీ శ్రేణుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ లో, బాచుపల్లి మండల పరిషత్ పాఠశాల విద్యార్థులకు, మండల పరిషత్ ఇందిరానగర్ పాఠశాలలో, మండల పరిషత్ రాజీవ్ గాంధీ నగర్ పాఠశాలలోని విద్యార్థులకు కావలసిన నోటు పుస్తకాలను ఆగం పాండు ముదిరాజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థుల అభ్యున్నతి కోసం దాతలు ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కార్పొరేట్ విద్యార్థులతో సమానంగా పోటీపడి ఫలితాలు సాధించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు అధ్యాపకులు నిబద్ధతతో విద్యార్థులను తీర్చిదిద్ది అన్ని పోటీ పరీక్షలలో, క్రీడా పోటీలలో ధైర్యంగా పాల్గొని విజేతలుగా నిలిచేలా తీర్చిదిద్దాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వివి రామకృష్ణ, వి సంగీత రాణి, ఎల్ పద్మజాలత, గాలయ్య, అరుణ లతోపాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సెయింట్ ఆన్స్ స్కూల్ ఎదుట ఎమ్మెల్యే ధర్నా

• స్కూల్‌ను సీజ్ చేసిన ఎంఈఓ




**నాచారం, జూన్ 24 (నినాదం న్యూస్):** కుషాయిగూడ పారిశ్రామిక వాడలో అనుమతులు లేకుండా స్కూల్ నడుపుతున్న సెయింట్ ఆన్స్ స్కూల్ ముందు ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా నిర్వహించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న స్కూల్ నీ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎమ్మెల్యే ధర్నాతో స్కూల్ ను సీజ్ చేసిన కాప్రా మండల ఎంఈఓ బాపిరెడ్డి. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తో పాటు కార్పొరేటర్లు స్కూలు ఎదుట సుమారు రెండు గంటల ధర్నా చేశారు. పోలీసుల జోక్యంతో స్కూల్ లో ఇరువర్గాల మధ్య జరిగిన చర్చలతో తోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారితో ఫోన్ లో మాట్లాడి స్కూలు సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు శిరీష సోమ శేఖర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి , ప్రభుదాస్, సాయిజెన్ శేఖర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి వరద కాలువను కాపాడండి

- తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన 26వ వార్డు ప్రజలు



**జమ్మికుంట, జూన్24 (నినాదంన్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబందించిన భూమిని కబ్జా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్న భూ అక్రమార్కుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడాలని మంగళవారం జమ్మికుంట తహసిల్దార్‌ను కలిసి వినతి పత్రం అందించిన 26 వ వార్డు ప్రజలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జమ్మి కుంట పట్టణం లోని సర్వే నెంబర్ 647 లో గల శ్రీనివాస ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రక్కన ఉన్నటువంటి వరద కాలువ రోడ్డు స్థలాన్ని కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు కబ్జా చేసి తప్పుడు పత్రాలు సృష్టించి,ప్రభుత్వ స్థలంలో హద్దు రాయలు ఏర్పాటు చేసుకొని ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలని ప్రయత్నాలు చేయడం జరుగుతుందని ఇట్టి స్థలం ఆక్రమణకు గురైతే పైన నివాసం ఉండే వందలాది గృహ లకు వరద నీరు చెరి చాలా ఇబ్బందులు పడటం జరుగుతుందని మీరు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని వారు కోరారు. భూ అక్రమార్కుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడి వార్డు ప్రజలకు న్యాయం చేయాలని తహసిల్దార్ కు వార్డు ప్రజలు కోరారు.

## ఏసీపీ పింగళి ప్రశాంత్ రెడ్డికి శుభాకాంక్షల వెల్లువ

- ఖాకి చొక్కా వేసుకున్న మానవతావాది ప్రశాంత్ రెడ్డి
- డబ్ల్యూజేఐ మండల అధ్యక్షుడు అంబాల ప్రభాకర్




**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్):** ఇటీవల హన్మకొండ జిల్లా కాజీపేట ఏసిపి గా బాధ్యతలు స్వీకరించిన పింగళి ప్రశాంత్ రెడ్డి నీ జమ్మికుంట ప్రాంతానికి చెందిన ప్రముఖులు వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా జమ్మికుంట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ ఆధ్వర్యంలో మంగళ వారం తన కార్యాలయంలో మర్యాదపూ ర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్ప గుచ్చాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్మికుంట ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించిన సమయంలో ప్రజలకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజల మన్ననలు పొందుతూ గొప్ప మానవతవాదిగా పేరునుందారు. అదే సమయంలో జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం నిత్య జన గణ అనే మహత్తర కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టి జమ్మికుంట ఖ్యాతిని ప్రపంచ వ్యాప్తంగా నిలిపారు. అదేవిదంగా కాజీపేట ఏసీపీగా ,ఈ ప్రాంతానికి కూడా ప్రజలకు విశేష సేవలు అందిస్తూ గొప్ప ఖ్యాతిని పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ నర్సిని కేదారి, ఆలయ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గాదె గుణసాగర్ అంబాల ప్రభాకర్ (ప్రభు),జగన్.. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్నంలో గొడ్డు కారం

- ఇల్లందకుంట ప్రభుత్వ పాఠశాలలో ఘటన • సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన తహసీల్దార్



**జమ్మికుంట, జూన్24 (నినాదం న్యూస్) :** ఇల్లందకుంట మండలం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనం నిర్వహించే నిర్వాహకులు కూరలు సరిపడా వండ కుండా మధ్యలోనే కర్రీ అయిపోవడంతో గొడ్డు కారం కలిపి విద్యార్థులకు వడ్డించారు. కారం కలిపిన ఆహారం తిన్న విద్యార్థులు నోటి మంటతో ఇబ్బందులు పడ్డారు. ఈ విషయం తెలుసుకున్న మండల తాసిల్దార్ రాణి మండల విద్యాధికారి రాములు మధ్యాహ్న భోజన నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరొకసారి ఇలాంటివి పునరావృతం అయితే కఠిన చర్యలు తీసుకుం టామని అధికారులు వారిని హెచ్చరించారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వారికి ప్రత్యేక మెనూ అందించాలని అధికారులను ఆదేశించి అమలు చేయాలని ప్రయత్నం చేస్తుండగా అందుకు విరుద్ధంగా ఇల్లంతకుంట లోని ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకులు మాత్రం అందుకు భిన్నంగా నాణ్యమైన భోజనం అందించకుండా కూర సరిపోవడం లేదని గోడ్డు కారం వేసి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వ ఆశయానికి తూట్లు పెడుతూ మధ్యాహ్న భోజన నిర్వాహకులు రుచి లేని ఆహారాన్ని పిల్లలకు అందిస్తుంటే ఉపాధ్యాయులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మనస్థాపంతో వాటర్ ట్యాంక్ ఎక్కిన జీపీ ఉద్యోగి మల్లేష్



**జమ్మికుంట, జూన్24 (నినాదం న్యూస్) :** ఇల్లందకుంట మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో పర్లపల్లి మల్లేష్ అనే వ్యక్తి వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని నిరసన వ్యక్తం చేశాడు. స్థలంలోని శ్రీరాములపల్లి గ్రామ పంచాయితీ లో పని చేస్తున్న పారిశుధ్య కార్మికుడైన పర్లపల్లి మల్లేష్ గత 15 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తున్నాడు . కాగా తన తరువాత విధుల్లో చేరిన కొందరు కార్మికులని పెర్మనెంట్ చేసి తనను పర్మినెంట్ చేయలేదని తనకు అన్యాయం చేశారని ఉద్దేశం తో మనస్తాపం చెంది శ్రీరాములపల్లి గ్రామం లో గల వాటర్ ట్యాంక్ మీదకి ఎక్కి గడ్డి మందు తాగుతానని ఆత్మ హత్య చేసుకుంటానని నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న ఇల్లంతకుంట ఎస్ఐ సంఘటన స్థలానికిపోలీస్ సిబ్బంది అక్కడకి చేరుకొని బాధితున్ని నచ్చచెప్పి అధికారులతో మాట్లాడి తగిన న్యాయం చేస్తామని కిందకి దింపి చికిత్స నిమ్మితం హాస్పిటల్ కి పంపించడం జరిగింది.

## రైతు కళ్ళల్లో ఆనందం ప్రభుత్వం ధ్యేయం

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ల పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ బాబు ఆదేశానుసారం మంగళవారం ఇల్లందకుంట మండలం కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మంత్రుల నాయకుల చిత్ర పటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా పేల్చి స్వీట్స్ పంపిణీ చేసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఒకటైన రైతు భరోసా పథకంతో రైతులకి నేరుగా వారి అకౌంట్లో 12 వేల రూపాయలు జమ చేయడం జరిగింది ఈ పథకం 16వ తేదీన నిధుల విడుదల ప్రారంభించాం.. ఈరోజుకి 100 శాతం వ్యవసాయ భూములకు రైతు భరోసా నిధుల విడుదల పూర్తి చేయడం జరిగింది రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి, ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కింది ఇల్లంతకుంట మండలానికి సంబంధించిమా 10670 మంది రైతులకు గాను 11 కోట్ల 42 లక్షల 17 వేల 328 రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది మాప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు గారడి ప్రభుత్వం కాదు పేద ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడే ప్రభుత్వం రైతుల కళ్ళల్లో ఆనందం చూడడం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో మాత్రమే సాధ్యం అయింది అని తెలియజేసారు. దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు ఎక్కేటిసంజీవరెడ్డి గూడెపు ఓదెలు పెద్ది శివకుమార్ ధర్మకర్త లు గుడిశాల పరమేశ్వర్ సింగిరెడ్డి గోపాల్ రెడ్డి ఎడ్ల కిషన్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు మీసా రాజయ్య మర్రి వీరారెడ్డి గోరుకుంట్ల స్వామి మిట్ట మోహన్ రావు మూడెడ్ల రమేష్ బండి మల్లయ్య మేకల సురేష్ అరె రమేష్ రెడ్డి సారంగం గుత్తికొండ రవికుమార్ భోగం రాజేందర్ పెద్దిఅభిలాష్ మారేపల్లి వంశీ భోగం పృథ్వీరాజ్ రావుల రాజబాబు తాడెం దిలీప్ జిల్లాల జలంధర్ రెడ్డి దంసాని తిరుపతి ధార లక్ష్మణ్ ఉప్పులాయిలారెడ్డి కంకణాల ముకుంద రెడ్డి శనిగరపు రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- రైతు లేనిదే రాష్ట్రం లేదు దేశానికి వెన్నముక రైతే
- వీడియో కాన్ఫరెన్స్‌లో రేవంత్ రెడ్డి



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలంలోని ఆబాది జమ్మికుంట తనుగుల వావిలాల, రైతు వేదికలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ను రైతులతో పాటు అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సంక్షేమానికి అనేకమైన పథకాలను అమలు చేస్తుందని రైతు సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వారిని ఆదుకోవడం కోసం రైతు భరోసా లాంటి కార్యక్రమాలను విప్లవాత్మకంగా చేపట్టడం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతి ఒక్క రైతు సుఖసంతోషాలతో ఉన్నప్పుడే రాష్ట్రం దేశం అభివృద్ధి దిశలో ముందుకు పోతుందని రైతు సంక్షేమం కోసం రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట తహసిల్దార్ వెంకట్ రెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి ఏవో ఖాదర్ హుస్సేన్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ గడ్డం శంకర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరమనేని పరుశరాములు ఏఈఓ అచ్యుత్ తో పాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అర్బన్ బ్యాంకు పాలకవర్గం పదవీకాలం పొడిగింపు

- గడ్డం విలాస్ రెడ్డి చైర్మన్, కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, కరీంనగర్



**కరీంనగర్, జూన్ 24 (నినాదం న్యూస్) :** కోపరే టివ్ అర్బ న్ బ్యాంక్ కరీం నగర్ యొక్క పిక్ కమిటీ పదవి కాలాన్ని పొడిగిస్తూ జిఓ.285 జూన్ 23 రోజున ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినది. కమిటీని పొడిగించిన ప్రభుత్వానికి ముఖ్యంగా ఈ కమిటీ పొడిగింపు ఆదేశాలు ఇచ్చినటు వంటి మంత్రి పొన్నం ప్రభాకర్, ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మా నియ మకానికి సహకరించిన అధికారులకు, అనధి కారులకు , కాంగ్రెస్ పార్టీ నాయకులకు, మిత్రులకు, శ్రే యోభి లాషులకు పేరు పేరునా ఈ సందర్భంగా కృత జ్ఞతలు తెలిపిన అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంజాల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో రైతు భరోసా సంబురాలు



**కరీంనగర్, జూన్ 24(నినాదం న్యూస్):** కొత్త పెల్లి మండలం కమాన్ పూర్ గ్రామంలో మండల అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నారు, ఈ సందర్భంగా పంజాల స్వామి గౌడ్ మాట్లాడుతూ, రైతు భరోసా పథకం కింద ప్రతి ఒక్క రైతు భరోసా అకౌంట్లో జమ అయినందున రైతులందరీ పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ , తుమ్మల నాగేశ్వరరావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపినారు.

## ఉద్యమకారుల సంక్షేమమే మా లక్ష్యం

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం
- ఉద్యమకారుల జమ్మికుంట కమిటీ ఎన్నిక



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్):** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర చైర్మన్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు జమ్మికుంట మండల కమిటీని ప్రకటించడం జరిగిందని ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి జమ్మికుంట మండల నూతన కమిటీకి నియామాకపు ఉత్తర్వులు అందజేశారు. జమ్మికుంట మండల ఉపాధ్యక్షులుగా యామ రవీందర్, బొమ్మకంటి రవీంద్రాచారి నీ, ప్రధాన కార్యదర్శిగా పాకాల మల్లారెడ్డి ని నియమిస్తూ ఉత్తర్వులు జారీచేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం ఉద్యమకారుల ఆత్మగౌరవం కోసం విశేష కృషి చేస్తుందని అన్నారు. డాక్టర్ చీమ శ్రీనివాస్ గారి నాయత్వం లో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర వ్యాప్తంగా బలోపేతం అవుతుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను గౌరవించాలని అన్నారు, ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఉద్యమకారుల ఫోరం నిత్యం కృషి చేస్తుందని తెలిపారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ అమలు చేయాలని, ఉద్యమకారుల గుర్తింపు కార్డులు ఇవ్వాలని, దీనికోసం వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర టఫ్ ఉపాధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, టఫ్ రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్, మండల అధ్యక్షులు పొట్టాల మల్లేష్, టౌన్ అధ్యక్షులు మారపల్లి అంజన్న, బొమ్మకంటి రవీంద్రాచారి, పాకాల మల్లారెడ్డి,మొగిలి, మల్లయ్య, పవన్, జావేద్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసాతో రైతుల సంబురాలు

- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన రైతులు
- ప్రజా ప్రభుత్వానికి రైతుల సంపూర్ణ మద్దతు : పొన్నగంటి మల్లయ్య



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెం గ్రామం లో రైతు భరోసా సంబరాలు రైతులు ఘనంగా నిర్వహించారు. స్థానిక నాయకులు పొన్నగంటి మల్లయ్య ఆధ్వర్యంలో రైతు భరోసా సంబరాలను రైతుల సమక్షంలో నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు నియోజకవర్గం ఇన్చార్జి ప్రణవ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లో 9వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసిన సందర్భంగా మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొనగంటి మల్లన్న ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, నాయకులు మాట్లాడుతూ, ఇప్పటివరకు ఒక కోటి 49 లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ శ్రీధర్ బాబు కి, డిసిసి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు మానకొండూర్ శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణకి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ కి , ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అందియడం జరుగుతుందని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి స్థానిక ఎన్నికలలో అత్యధిక విజయాలు అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పొనగంటి సురేష్, బిట్ల మోహన్,రాజకొమురు, కుమార్, వెంకన్న, సతీష్ మరియు కాంగ్రెస్ పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు తోట స్వప్న కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు మోత్కులగూడెం రైతు సోదరులు భారీగా పాల్గొనడం జరిగింది

## 26న నైట్ వాచ్ ఉమెన్ పోస్ట్‌కు ఇంటర్వ్యూ

- మండల విద్యాధికారి హేమలత...



**జమ్మికుంట, జూన్24 (నినాదంన్యూస్) :** జమ్మి కుంట పట్టణం లోని కస్తూర్బా పాఠశాలలో ఖాళీగా ఉన్న నైట్ వాచ్ ఉమెన్ (మహిళ) పోస్టుకు దరఖాస్తు చేసిన అభ్యర్థులందరికీ స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఈనెల 26 గురువారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు నిర్వహించబడునని మండల విద్యాధికారి మంతెన హేమలత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఈ పోస్టుకు అప్లై చేసిన అభ్యర్థులందరూ తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో తహసిల్దార్, ఎంపీడీవో, ఎంఈఓ ల తో ఏర్పాటుచేసిన త్రిసభ్య కమిటీ ముందు ఇంటర్వ్యూకు హాజరు కావాలని ఆమె తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలకు ఎంపికైన శిశుమందిర్ విద్యార్థులు



**కరీంనగర్, జూన్24 (నినాదం న్యూస్):** శ్రీ సరస్వతీ శిశు మందిర్ హై స్కూల్, విద్యార్థులు కిక్‌బాక్సింగ్ టోర్న మెంట్ లో విశేష ప్రతిభ కనబరిచారు. తాజాగా నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించారు. భవానీ 2 బంగారు పతకాలు, రజత పతకం, అధిరాజ్ బంగారు పతకం, అఖిల బంగారు పతకం సాధించారని పాఠశాల ప్రిన్సిపాల్ రాజమౌళి తెలిపారు. వీరందరూ ఈ నెల 28, 29 వ తేదీలలో మహబూబ్ నగర్ లో జరగబోయే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారు. విద్యార్థుల కృషి, పట్టుదల వల్ల ఈ విజయాలు సాధ్యమయ్యాయని, రాష్ట్ర స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభను కనబరచాలని ఆకాంక్షించారు. పాఠశాల సిబ్బంది, తల్లి దండ్రులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి ఇతర కమిటీ సభ్యులు తెలిపారు.

## పొన్నం కృషితోనే శాతవాహన యూనివర్సిటీకి ఇంజనీరింగ్, లా కాలేజీ

- జిల్లా ఆర్టిఏ మెంబెర్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్




**కరీంనగర్, జూన్ 24(నినాదం న్యూస్):** శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల లకు ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభిస్తూ, తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర ఆధ్వర్యంలో నేడు నగరంలోని ఇందిరా చౌక్ వద్ద సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, జిల్లా ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ హాజరై జిల్లా యూత్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ తో పాటు, కాంగ్రెస్ నేతలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ చిత్రపటాలకు పాళాభిషేకం చేసి, మిఠాయిలు పంచి, బాణాసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ, శాతవాహన యూనివర్సిటీ కి సంబంధించి కరీంనగర్ కి లా కాలేజి ఆడిషన్లు, హుస్నాబాద్ కి ఇంజనీరింగ్ కాలేజి ప్రారం భిస్తూ, కేబినెట్ నిర్ణయం తీసుకోవడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, సహచర మంత్రులకు ముఖ్యంగా జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్ కు జిల్లా యూత్ కాంగ్రెస్ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. గత 10 సంవత్సరాలుగా కరీంనగర్ కు ఒక్క విద్య సంస్థ కూడా రాకపోవడంతో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైందని కానీ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విద్య కి ప్రథమ ప్రాధాన్యత కల్పిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలియజేసినారు. ఆ దిశగా ప్రభుత్వం ఏర్పడగానే జిల్లా కు శాతవాహన యూనివర్సిటీ, ఇంజనీరింగ్ కాలేజీ, లా కాలేజీ ను మంజూరు చేస్తూ, మార్చ్ 24 ,2025 న ప్రభుత్వం జీవో విడుదల చేశారు. అన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్ గౌడ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో గడచిన పదేళ్లలో విద్యా వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయ్యిందని, యూనివర్సిటీలకు కనీసం వైస్ ఛాన్సలర్ లను కూడా నియమించలేదని, కానీ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన కొద్దిరోజుల్లోనే విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల ఆరోగ్యం సంక్షేమం విషయంలో ఎన్నో విప్లవత్మక మార్పులు తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ అసెంబ్లి అధ్యక్షులు పంజాల కృపా సాగర్, నగర అధ్యక్షులు ఉప్పరి విశాల్, జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్, జిల్లా ప్రధాన కార్యదర్శి అజీమ్, జిల్లా అధికార ప్రతినిధి మాదుగుల ప్రవీణ్, కరీంనగర్ ఉపాధ్యక్షులు అఖిలేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొయ్యేడి వేణు, రూరల్ మండల అధ్యక్షులు ప్రశాంత్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల ఉదయ్,తిమ్మాపూర్ మండల అధ్యక్షులు మణికంట, రామడుగు మండల అధ్యక్షులు పరశురాం , కరీంనగర్ జిల్లా లోని వివిధ నియోజకవర్గ , మండల, నాయకులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రితో ముఖాముఖి కార్యక్రమానికి హాజరైన కలెక్టర్

**కరీంనగర్, జూన్24 (నినాదం న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమంలో భాగంగా ప్రవేశ పెట్టిన “రైతు భరోసా పథకం కింద కేవలం.9 రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా 9,000 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని మంగళవారం హైదరాబాద్ లో నిర్వహిస్తున్న రైతు భరోసా సంబరాలలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులతో నిర్వహించే ముఖాముఖి కార్యక్రమానికి దుర్శెడ్ గ్రామం నందు కరీంనగర్ జిల్లా రైతు వేదిక నుండి హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీమతి పమెల సత్పతి ,జిల్లా వ్యవసాయ అధికారిణి, అధికారులు, ప్రజా ప్రతినిధులు,రైతులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇళ్ళతో పేదోడి కల సాకారం



**వెల్గటూర్,జూన్24(నినాదం న్యూస్):** పేదవాడి సొంతింటి కల ఇందిరమ్మ ఇండ్ల మంజూరితో సాకారమైందని మండల అధికారులు,నాయకులు పేర్కొన్నారు. మండలంలోని కుమ్మరి పల్లి గ్రామంలో ఎంపికైన , లబ్ధి దారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రోసిడింగ్స్ ని రాష్ట్ర సంక్షేమం శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు అధికారులు, కాంగ్రెస్ నాయకులు అందజేశారు. పేదోడి చిరకాల వాంఛ సొంత ఇల్లు అని,కాంగ్రెస్ ప్రభుత్వ పేదల సంక్షే మం కోసం కృషి చేస్తోందని,లక్ష్మణ్ కుమార్ పేదల సంక్షే మం కోసం అహర్నిశలు కృషి చేస్తారని, అధికారులు, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వేల్పుల రవి పేర్కొన్నారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, పాల్గొన్నారు.

అవని



# 30 రోజులు కమలాపండు తింటే..
# రెట్టింపు అందం.. ఆరోగ్యం

ఆరోగ్యానికి మేలు చేసే పండ్లలో నారింజ ముందు వరుసలో ఉంటుంది. నారింజలో ఉండే విటమిన్లు మనల్ని అనేక రకాల ఆరోగ్య సమస్యల నుండి రక్షిస్తాయి. నారింజలో విటమిన్ సి, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వరుసగా 30 రోజుల పాటు క్రమం తప్పకుండా నారింజ తీసుకుంటే శరీరంలో మీరు ఊహించని అద్భుత మార్పులు జరుగుతాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. నెల రోజుల పాటు క్రమం తప్పకుండా నారింజ తినటం వల్ల కలిగే లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. రోజుకో ఆరెంజ్ తినటం వల్ల లెక్కలెనన్నీ లాభాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. నారింజ సీజనల్ వ్యాధులకు చెక్ పెడుతుంది. జలుబు, దగ్గు వంటి వైరల్ ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షిస్తుంది. ఇందులో విటమిన్ సి సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరాన్ని డీటాక్స్ చేసేందుకు, వివిధ రకాల వ్యాధుల్నించి రక్షించేదుకు దోహదపడుతుంది. వెయిట్ లాస్ ప్రక్రియలో వారికి కూడా నారిజం అద్భుతంగా పనిచేస్తుంది. ఇందులో కేలరీలు తక్కువగా ఉండి ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. దీంతో అతిగా తినకుండా ఆకలిని అరికడుతుంది. క్రమంగా బరువు తగ్గేందుకు తోడ్పడుతుంది. రోజు ఒక నారింజ తినడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. ఇందులో పొటాషియం, ఫైబర్ పుష్కలంగా ఉండి, కొలెస్ట్రాల్ నియంత్రిస్తుంది. చర్మ సంరక్షణలోనూ నారింజ ఎంతో మేలు చేస్తుంది. చర్మానికి సహజసిద్ధంగా నిగారింపును ఇస్తుంది. చర్మం ముడతలు తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. ఆరెంజ్ తినడం వల్ల మలబద్ధకం, గ్యాస్, అజీర్తి వంటి సమస్యలు దరి చేరకుండా ఉంటాయి.

## స్ట్రాబెర్రీలో అనేక ఆరోగ్యప్రయోజనాలు

స్ట్రాబెర్రీ..ఎరుపు రంగులో ఎంతో అదంగా కనిపించే ఈ పండు కేవలం రుచికరంగా ఉండటం మాత్రమే కాదు.. ఎంతో ఆరోగ్యకరమైనది అంటున్నారు పోషకాహార నిపుణులు. స్ట్రాబెర్రీలు ఎక్కువగా చల్లని ప్రాంతాల్లో పండిస్తారు. మన దేశంలో దీనిని ప్రధానంగా హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్, జమ్మూ కాశ్మీర్, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలలో సాగు చేస్తున్నారు. స్ట్రాబెర్రీలలో విటమిన్ సి, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఇవి మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తాయి. స్ట్రాబెర్రీలలో ఫైబర్ అధికంగా ఉండటం వల్ల జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం పొందడంలో సహాయపడతాయి. ఇది కడుపుని తేలికగా ఉంచుతుంది. జీర్ణక్రియను సరిగ్గా చేస్తుంది. స్ట్రాబెర్రీలలో కేలరీలు తక్కువగా ఉంటాయి. ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతుంది. అతిగా తినకుండా నిరోధిస్తుంది. స్ట్రాబెర్రీలలో ఉండే యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, ఎలాజిక్ ఆమ్లం చర్మ కణాలను ఫ్రీ రాడికల్స్ నుండి రక్షిస్తాయి. ఇది ముడతలను తగ్గించడంలో, మచ్చలను తగ్గించి చర్మాన్ని కాంతివంతం చేయడంలో, చర్మ ఛాయను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఈ పండ్లలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. ఇది వ్యాధులతో పోరాడే శరీర సామర్థ్యాన్ని పెంచడంలో సహాయపడుతుంది. ఇది జలుబు, దగ్గు, ఇతర కాలానుగుణ వ్యాధుల నుండి రక్షించడంలో సహాయపడుతుంది.



## దానిమ్మ పండు ఆకులతో..
## మీ ఆరోగ్యం పదిలం





దానిమ్మ పండు పోషకాలు మెండు.. దానిమ్మ పండుతింటే.. ఆరోగ్యానికి మేలు అన్న సంగతి తెలిసిందే. అయితే దానిమ్మ పండు మాత్రమే కాదు.. ఆకులు, బెరడు కూడా అనేక వ్యాధ్యులను నివారిస్తుంది. ఇక దానిమ్మ పండులాగే ఆకు కూడా ఎరుపు రంగులో చిన్నగా, గుండ్రంగా ఉంటుంది. ఈ ఆకు పసరు వాసన వస్తుంది. ఈ పత్రి విశిష్టత ఆయుర్వేదంలో చెప్పబడింది. దానిమ్మ ఆకులతో ఏఏ ఆరోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చో తెలుసుకుందాం. ఆయుర్వేదంలో దానిమ్మ ఆకుని కుష్టు వ్యాధి, చర్మ రోగాల నివారణకు ఉపయోగిస్తారు.దానిమ్మ ఆకుల కషాయంగా చేసుకుని రోజుకు రెండు సార్లు తాగితే.. సీజనల్ దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. నిద్ర లేమి వారికి దివ్య ఔషధం దానిమ్మ ఆకుల పేస్ట్ తో చేసిన కాషాయం.. మూడు వంతుల నీటిలో దానిమ్మ ఆకుల పేస్ట్ ని వేసి.. ఆ నీరు అర వంతు వచ్చే వరకూ మరిగించి.. ఈ నీటిని రోజూ రాత్రి నిద్ర పోయేముందు తాగితే సుఖ నిద్ర మీ సొంతం. గజ్జి, తామర వంటి స్కిన్ సంబంధ వ్యాధులతో ఇబ్బంది పడుతుంటే.. దానిమ్మ ఆకులను పేస్ట్ ను అప్లై చేస్తే నయం అవుతుంది. అంతేకాదు శరీరం మీద ఉన్న పుండ్లు, గాయాలు త్వరగా తగ్గుతాయి. చెవి, నొప్పి ఇన్ఫెక్షన్ తో ఇబ్బంది పడేవారు దానిమ్మ ఆకుల నుంచి రసం తీసుకుని.. అందులో నువ్వుల నూనె లేదా ఆవ నూనె కలిపిఆ మిశ్రమాన్ని రెండు చుక్కలు రెండు చెవుల్లో వేస్తుంటే.. చెవి నొప్పి, ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. నోటి సంబంధిత వ్యాధుల నుంచి మంది ఉపశమనం లభిస్తుంది. నోటి దుర్వాసన, చిగుళ్ల సమస్య, నోటిలో పుండ్లు ఉంటె.. దానిమ్మ ఆకుల రసాన్ని నీటిలో కలిపి ఆ నీటితో పుక్కిలిస్తుండాలి. దీంతో నోటి సమస్యలు నివారింపబడతాయి. ముఖంపై మొటిమలు తగ్గడానికి బెస్ట్ చిట్కా దానిమ్మ ఆకుల పేస్ట్‌ను మొటిమలపై రాస్తుంటే మొటిమలు తగ్గిపోతాయి. అజీర్ణం, మలబద్ధకం, గ్యాస్, విరేచనాలు వంటి సమస్యలు తరచుగా ఏర్పడుతుంటే.. దానిమ్మ ఆకుల జ్యూస్ రోజుకు రెండు టి స్పూన్లు మేర తాగవచ్చు.

నినాదం మార్కెట్



## ఇక ఎలక్ట్రిక్ విమానాలు కూడా వచ్చేస్తున్నాయ్..

### ఛార్జ్ కేవలం రూ.694 మాత్రమే!

ప్రపంచంలో స్థిరమైన, సరసమైన విమానయానం వైపు అమెరికా ఒక పెద్ద అడుగు వేసింది. మొదటిసారిగా పూర్తిగా ఎలక్ట్రిక్ విమానంలో నలుగురు ప్రయాణికులను 130 కిలోమీటర్లు విజయవంతంగా రవాణా చేసింది. అత్యంత ప్రత్యేకమైన విషయం ఏమిటంటే ఈ ప్రయాణ ఖర్చు కేవలం రూ. 694 మాత్రమేనని తెలిపింది. ఈ చారిత్రాత్మక విమానాన్ని బీటా టెక్నాలజీస్‌కు చెందిన అలియా CX300 విమానం నిర్వహించింది. ఇది తూర్పు హాంప్టన్ నుండి న్యూయార్క్‌లోని JFK విమానాశ్రయానికి కేవలం 30 నిమిషాల్లో ప్రయాణాన్ని కవర్ చేసింది. అమెరికా చరిత్రలోనే కాకుండా న్యూయార్క్ పోర్ట్ అథారిటీ చరిత్రలో కూడా ఎలక్ట్రిక్ విమానం ప్రయాణికులను విమానంలో తీసుకెళ్లడం ఇదే తొలిసారి. ఫాక్స్ న్యూస్ నివేదిక ప్రకారం, అదే ప్రయాణం హెలికాప్టర్‌లో జరిగితే, ఇంధన ధర మాత్రమే రూ. 13,000 కంటే ఎక్కువగా ఉండేదని తెలుస్తోంది.

**ఈ విమానం ఎంత చౌకగా..**

బీటా టెక్నాలజీస్ వ్యవస్థాపకుడు, సీఈవో అయిన కైల్ క్లార్క్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ విమానాన్ని ఛార్జ్ చేసి ఇక్కడ ఎగరడానికి కేవలం %వి%8 (రూ. 694) మాత్రమే ఖర్చయింది. అయితే, పైలట్, విమానానికి అదనపు ఖర్చు ఉంటుంది. కానీ ప్రాథమికంగా ఇది సాంప్రదాయ విమానాల కంటే చాలా చౌకగా ఉంటుందని అన్నారు. ఈ విమానం చౌకగా ఉండటమే కాకుండా పూర్తిగా ప్రశాంతంగా కూడా ఉంది. సాంప్రదాయ విమానం లాగా పెద్ద ఇంజిన్ శబ్దం, మండే ఇంధన వాసన ఉండదు. దీని కారణంగా ప్రయాణికులు విమానంలో ప్రయాణించేటప్పుడు ఒకరితో ఒకరు హాయిగా మాట్లాడుకోగలిగారు. ఈ లక్షణం వ్యాపార ప్రయాణాలకు, రోజువారీ ప్రయాణికుల భవిష్యత్తులో పెద్ద మార్పుగా ఉండనుంది. వెర్మోంట్‌కు చెందిన బీటా టెక్నాలజీస్ 2017 నుండి ఎలక్ట్రిక్ ఏవియేషన్ టెక్నాలజీపై పనిచేస్తోంది. కంపెనీ ఇటీవల $318 మిలియన్ల (సుమారు రూ. 2,656 కోట్లు) నిధులను సేకరించింది. తద్వారా దాని విమానాల ఉత్పత్తి, వాణిజ్య ప్రయోగాన్ని వేగవంతం చేయవచ్చు. CX300 అని పిలువబడే ఈ విమానం సాంప్రదాయ టేకాఫ్, ల్యాండింగ్ మోడల్ ఈ సంవత్సరం చివరి నాటికి US ఏవియేషన్ రెగ్యులేటర్ FAA నుండి సర్టిఫికేషన్ పొందే అవకాశం ఉంది. ఈ విమానం ఒకే ఛార్జ్‌లో 250 నాటికల్ మైళ్లు (సుమారు 463 కిలోమీటర్లు) దూరాన్ని కవర్ చేయగలదు. ఈ సామర్థ్యం చిన్న నగరాలు, అంతర్-నగర మార్గాలకు మెరుగైన ఎంపికగా చేస్తుంది.

## రుణాలకు పెరుగుతున్న డిమాండ్..

సాధారణంగా బ్యాంకుల వద్ద విద్యారుణం తీసుకుని ఉన్నత విద్యను అభ్యసిస్తారు. మరికొందరు ? వ్యక్తిగత రుణాలను తీసుకుని, వాటిని చదువుకు ఉపయోగిస్తారు. ఈ నేపథ్యంలో ఈ రెండు రకాల రుణాల మధ్య తేడాలేమిటి, రెండింటిలో ఏది మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం. విద్యా రుణాలను చదువుకోవటానికి మాత్రమే మంజూరు చేస్తారు. వీటిని ఉపయోగించుకుని మన దేశంతో పాటు విదేశాల్లో కూడా చదువు కోవచ్చు. తక్కువ వడ్డీ రేటుతో పాటు రుణం తీర్చడానికి ఎక్కువ సమయం ఉంటుంది. విద్యార్థులు తమ చదువు పూర్తయిన తర్వాత, ఉద్యోగం చేరిన అనంతరం విద్యా రుణాన్ని చెల్లించడం మొదలుపెట్టవచ్చు. అయితే బ్యాంకుల నుంచి విద్యారుణం పొందటానికి వివిధ పత్రాలు చాలా అవసరం. అడ్మిషన్ నిర్ధారణ, కోర్సు ఫీజు షెడ్యూల్ తదితర సమగ్రమైన డాక్యుమెంట్లు సమర్పించాలి. అన్నిపత్రాలను పరిశీలించిన తర్వాతనే రుణం మంజూరు చేస్తారు. పర్సనల్ రుణాలను వ్యక్తిగత ఖర్చులు, అవసరాల కోసం తీసుకుంటారు. వివాహం, ఇంటి నిర్మాణం, చదువు, వైద్యం.. ఇలా అన్ని అవసరాలకూ వీటిని వాడుకోవచ్చు. వ్యక్తిగత రుణాలను బ్యాంకులు త్వరగానే మంజూరు చేస్తాయి. కానీ వీటికి వడ్డీరేటు ఎక్కువ. మంచి క్రెడిట్ స్కోర్ ఉంటే ఒక్క రోజు లోనే రుణం పొందే అవకాశం ఉంటుంది. ఈ రుణ వాయిదాలు చెల్లింపులకు సమయం ఉండదు. రుణం తీసుకున్న తర్వాత నెల నుంచే ఈఎంఐల రూపంలో కట్టడం ప్రారంభించాలి. విద్యారుణాలు, వ్యక్తిగత రుణాల మధ్య తేడా ఏమిటంటే వాటి వడ్డీరేటు, చెల్లించే కాలపరిమితి అని చెప్పవచ్చు. విద్యారుణాలను సుమారు 15 ఏళ్ల వరకూ తక్కువ వడ్డీతో చెల్లించే అవకాశం ఉంటుంది. నెలవారీ వాయిదాలు కూడా చాలా తక్కువగా ఉంటాయి. మరో వైపు వ్యక్తిగత రుణాలకు వడ్డీరేటు ఎక్కువ. సుమారు ఐదేళ్ల వరకూ మాత్రమే కాలవ్యవధి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలో సెక్షన్ 80ఈ ప్రకారం.. విద్యా రుణాలపై చెల్లించే వడ్డీకి మినహాయింపు లభిస్తుంది. అప్పు చెల్లించడం ప్రారంభించిన రోజు నుంచి ఎనిమిదేళ్ల వరకూ ఈ అవకాశం ఉంటుంది. చదువు పూర్తి చేసుకుని, ఉద్యోగంలో చేరిన తర్వాత నుంచి వాయిదాలు కట్టడం ప్రారంభించవచ్చు. కానీ వ్యక్తిగత రుణాల విషయంలో ఈ అవకాశం లేదు. ఈ నేపథ్యంలో ఉన్నత చదువుల కోసం విద్యారుణాలే ఉపయోగంగా ఉంటాయి. అయితే తక్కువ ఖర్చు గల కోర్సులు చేసే వారు వ్యక్తిగత రుణాలను వినియోగించుకోవచ్చు.




## ఆయుధ తయారీలో..
## భారత్ మార్క్



**• పెరుగుతున్న తయారీ కేంద్రాలు**

భారతదేశంలో హైదరాబాద్, పూణే, జబల్పూర్, బెంగళూరు, నాగ్‌పూర్ మరియు కొచ్చి వంటి నగరాలు వాటి ఐటీ, పారిశ్రామిక బలానికి మాత్రమే కాకుండా ఆధునిక ఆయుధాల ఉత్పత్తికి కీలక కేంద్రాలుగా కూడా వేగంగా గుర్తింపు పొందుతున్నాయి. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ), హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్(హెచ్‌ఏఎల్), భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ వంటి ప్రధాన రక్షణ సంస్థలు, అనేక ప్రైవేట్ సంస్థలు ఈ ప్రాంతాల్లో తయారీ కేంద్రాలను నెలకొల్పాయి. ఇటీవల బెంగళూరులోని హెచ్‌ఏఎల్ అభివృద్ధి చేసిన 'తేజస్' ఫైటర్ జెట్‌ను భారత వైమానిక దళంలో చేర్చారు. పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన తేజస్, క్షిపణి లాంచర్లు, స్మార్ట్ రాడార్ వ్యవస్థలు, సూపర్‌సోనిక్ సామర్థ్యాలతో సహా అధునాతన లక్షణాలతో రూపొందించారు. భారతదేశ వైమానిక పోరాట నౌకాదళాన్ని మరింత బలోపేతం చేయడానికి హెచ్‌ఏఎల్ ఇప్పుడు మరింత అధునాతన వెర్షన్ 'తేజస్ మార్క్ 2'పై పని చేస్తోంది. తమిళనాడులోని అవడిలో ఉత్పత్తి చేసిన అర్జున్ ట్యాంక్, పాకిస్తాన్ ట్యాంకుల కంటే యుద్ధంలో అత్యుత్తమమైనదిని పరిగణిస్తున్నారు. అలాగే జబల్పూర్‌లోని గన్ క్యారేజ్ ఫ్యాక్టరీ 'ధనుష్' ఫిరంగిని అభివృద్ధి చేసింది. దీనిని 'స్వదేశీ బోఫోర్స్' అని పిలుస్తారు. అలాగే హైదరాబాద్‌లో డీఆర్‌డీఓ, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) సంయుక్తంగా ఆకాశ్ మరియు నాగ్ క్షిపణులను ఉత్పత్తి చేస్తున్నాయి. ఆకాశ్ క్షిపణి వాయు రక్షణ కోసం రూపొందించారు. బ్రహ్మోస్ క్షిపణి ప్రారంభంలో భారతదేశం, రష్యా మధ్య జాయింట్ వెంచర్ అయినప్పటికీ ఇప్పుడు దీనిని దేశీయంగా తయారు చేస్తున్నారు. భారతదేశపు మొట్టమొదటి స్వదేశీ విమాన వాహక నౌక, ఐఎన్ఎస్ విక్రాంత్, కొచ్చిలో నిర్మించారు. అదనంగా విశాఖపట్నంలో నిర్మించిన అణు జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిహంత్‌ను స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. భారతదేశం సముద్రంలో సూపర్ పవర్‌గా మారుతుందని నిపుణులు చెబుతున్నారు. అలాగే చండీగఢ్, కాన్పూర్‌లోని ఆయుధ కర్మాగారాల్లో ఇప్పుడు ఐఎన్ఎస్ఏఎస్ రైఫిల్, ఏకే-203, కార్బైన్‌ల వంటి చిన్న ఆయుధాలను తయారు చేస్తున్నారు.

## 2028 నుంచి ఇన్‌కం ట్యాక్స్ విధించనున్న ఒమన్

2028 సంవత్సరం నుంచి గల్ఫ్ దేశం ఒమన్ లో వార్షిక ఆదాయం 42 వేల ఒమన్ రియల్స్ దాటితే 5 శాతం ట్యాక్స్ విధించనున్నట్లు పేర్కొంది. సంపన్నులను లక్ష్యంగా చేసుకుని ఇన్ కం ట్యాక్స్ ను విధించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వార్త సంస్థ బ్లూంబర్గ్ తెలిపింది. 42 వేల ఒమన్ రియల్స్ అంటే యూఎస్ డాలర్లలో 1.09 లక్షల వరకు అవుతాయి. ఇప్పటి వరకు ఇక్కడ ప్రవాసులు ఎక్కువ ఉద్యోగాలు చేయడానికి కారణం ఎలాంటి ఇన్ కంట్యాక్స్ లేకపోవడమే అని తెలుస్తోంది.

**పెట్రో ఆధారిత ఆదాయం నుంచి బయటపడేలా ప్లాన్..**

పెట్రో ఆధారిత ఉత్పత్తుల ఆదాయం నుంచి వేరే ఆదాయ మార్గాలు వెతుకుతూ ఒమన్ ఈ నిర్ణయం తీసుకుంది. గల్ఫ్ దేశాల్లో (%+జజ%) ఆదాయపు పన్ను విధించే తొలి దేశంగా అడుగులు వేస్తోంది. ఒమన్ ఆర్థిక మంత్రి సయీద్ బిన్ మహ్మద్ అల్ సక్రీ ప్రకారం.. ఈ నిర్ణయం ముడి చమురు ఎగుమతులపై దేశానికున్న ఆధారాన్ని తగ్గించడమే కాకుండా, ప్రజా సేవలపై వ్యయాన్ని కొనసాగించడానికి సహాయపడుతుంది. వ్యయ నిధులు, ఆరోగ్య సౌకర్యాలు, సామాజిక అవసరాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గల్ఫ్ సహకార మండలిలోని (%+జజ%) ఆరు దేశాలూ




ఇప్పటివరకు ఆదాయ పన్ను విధించకపోవడంతో, ఒమన్ ఈ నిర్ణయం తీసుకోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది.


**ఫైనాన్షియల్ గా కీలక నిర్ణయం**

అబుదాబీలోని కమర్షియల్ బ్యాంక్‌కి చెందిన చీఫ్ ఎకనామిస్ట్ మోనికా మాలిక్ మాట్లాడుతూ.. ఈ నిర్ణయం ఆర్థిక పరంగా చాలా కీలకమని, పన్నుల విధానం ద్వారా ఒమన్ అవసరమైన సంస్కరణలు చేపట్టగలదని వ్యాఖ్యానించారు. గల్ఫ్ దేశాల్లో ధనికులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రాంతీయ పోటీకి భంగం కలగకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ కూడా గల్ఫ్ దేశాలు భవిష్యత్తులో ఆదాయపు పన్ను విధించాల్సిన అవసరం ఎదురయ్యే అవకాశముందని సూచించింది. ముఖ్యంగా ప్రపంచవ్యాప్తంగా ఇంధన వినియోగం తగ్గుతుండటంతో, ఆయిల్ ఆధారిత ఆదాయాన్ని తగ్గించాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. బహుశా గల్ఫ్ దేశాల్లో ప్రభుత్వాలు ఆర్థికంగా స్థిరంగా ఉన్నప్పటికీ సౌదీ అరేబియా, బహ్రెయిన్ లలో బడ్జెట్ లో లోపాలు కనిపిస్తున్నాయి.

**ఒమన్ భవిష్యత్తు కోసమే ఇలా..**

ఒమన్ కొన్ని సంవత్సరాలుగా భవిష్యత్తు కోసం ప్రణాళికలు వేస్తోంది. ఆస్తుల అమ్మకాలు, ప్రైవేటీకరణ ద్వారా నిధులను సమకూర్చుకుంటోంది. ఒమన్ 2023లో ప్రభుత్వానికి చెందిన ఇంధన సంస్థను పబ్లిక్ లిస్టింగ్ చేయడం ద్వారా రూ. 2 బిలియన్ డాలర్ల విలువైన పెట్టుబడులను సమీకరించి ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఒమన్ తీసుకున్న ఈ నిర్ణయం మిగతా గల్ఫ్ దేశాలు కూడా అనుసరించే సమయం దగ్గరలోనే ఉన్నట్లు అర్థమవుతోంది.

## ఖాస్తులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలి



**మంథని జూన్ 24( నినాదం న్యూస్):** మంథని మండలం బిట్టుపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 47 లో గల భూములకు బిట్టుపల్లి జిల్లెలపల్లి, సూర్యయ్యపల్లి, కాకర్లపల్లి, ఎక్లాస్పూర్ గ్రామాల రైతులు దాదాపు గత 35 సంవత్సరాల నుండి ఖాస్తు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని రైతులు మంగళవారం మంథని తహశీల్దార్ జే. కుమార స్వామికి దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన భూభారతి చట్టం ప్రకారం రెవెన్యూ సదస్సులో రైతులు దరఖాస్తు చేసుకున్నప్పుడు అధికారులు తిరస్కరించినట్లు తెలిపారు. ఇదే క్రమంలో జిల్లా కలెక్టర్ ను కలిసి విషయం విన్నవించుకోగా, వెంటనే స్పందించిన కలెక్టర్ .రైతుల దరఖాస్తులను తీసుకోవాలని మంథని తహశీల్దార్ కు ఆదేశాలు జారీ చేశారని రైతులు పేర్కొన్నారు. పట్టాలు లేక రైతులకు ఎలాంటి ప్రభుత్వ సంక్షేమం అందడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత 15 సంవత్సరాల నుండి ఈ విషయంపై ఉద్యమాలు చేస్తున్నమని ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని తమకు పట్టాలు ఇప్పించగలరని రైతులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బీట్టుపల్లి మాజీ సర్పంచ్ పోగుల సదానందం,మంథని సదయ్య, ఏట అర్జయ్య, ఆర్ల లింగయ్య, తోటపల్లి శంకర్, తోటపల్లి బాపు, కొయ్యాల దుర్గయ్య, రవి, రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గంజాయి మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

### -సిపి అంబర్ కిషోర్ ఝూ

**చెన్నూర్ జూన్ 24 (నినాదం న్యూస్):** జైపూర్ మండలం లో రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝూ పర్యటనలో భాగంగా డ్రగ్స్ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు భాగస్వామ్యులై భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో మత్తుపదార్థాల నిర్మూలన వారోత్సవాల లలో భాగంగా రామగుండం పోలీస్ కమీషనరేట్ లో అవగాహనా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అందులో బాగంగా మంగళవారం జైపూర్ మండలంలోని సోషల్ వెల్ఫేర్ స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝూ ఐపిఎస్ ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా సీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్తు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలన నేటి తరం విద్యార్థుల చేతిలోనే ఉంది అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని సీపీ గారు సూచించారు. గంజాయి డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని కావున చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యం గా రామగుండం కమీషనరేట్ పోలీస్ శాఖ కృషి చేస్తోందని




అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావితం, చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దు. గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత/విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను కుటుంబ సభ్యులకు, స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఎక్కువ సమయంలో స్కూల్స్, హాస్టల్ లలో ఉంటారు కావున ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. కొంతమంది వ్యక్తులు యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతూన్న వారిపై కేసులు నమోదు చేశాం అన్నారు. ఎవరైనా మత్తు పదార్థాలు అమ్మిన, సరఫరా చేసిన, సేవించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.సందర్భంగా విద్యార్థులు అధికారుల తో కలిసి మాదక ద్రవ్యాలు, గంజాయి వాడకంపై పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం మేము డ్రగ్స్ తీసుకోము, బంధుమిత్రులు, చుట్టుపక్కల వారు, స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం అని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించారు. మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ ఐపిఎస్., జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు,స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లా రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్, నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, జైపూర్ ఎస్ ఐ శ్రీధర్, బీమారం ఎస్ఐ శ్వేతా, శ్రీరాంపూర్ ఎస్ఐ సంతోష్, సిసి హరీష్, కస్తూర్బా ప్రిన్సిపాల్. ఫణి బాల, సాంఘిక సంక్షేమ ప్రిన్సిపాల్. కోలా నాగేశ్వరరావు, సాంఘి క సంక్షేమ కోటపల్లి ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించరాదు




**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 24 :** ప్రభుత్వ పాఠశాల పనితీరును పర్యవేక్షించడానికి ఉపాధ్యాయులను నియమించడం సరికాదని తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రాసపల్లి రవి పేర్కొన్నారు.పాఠశాలల తనిఖీకై ఉపాధ్యాయులను వినియోగించాలనే అసంబద్ధ ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.పక్క రాష్ట్రం ఏపీ తరహాలో ప్రతి మండలానికి ఇద్దరు ఎంఈఓ లను నియమించాలని ఒకరు పాలనపరమైన బాధ్యతలను చూస్తే మరొకరు కేవలం పాఠశాల పర్యవేక్షణ కోసం నియమించబడాలనీ పేర్కొన్నారు.ఆ రాష్ట్రంలో పగడ్బందీగా అమలవుతున్న ఈ విధానాన్ని మన రాష్ట్రంలో అమలు పరచాలనిఅంతేకాకుండా ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక తరగతి గది ఉండాలి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించి ప్రాథమిక విద్యను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు.ఉన్నత పాఠశాల పర్యవేక్షణను బలోపేతం చేసేందుకు ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒకటి చొప్పున డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పోస్టులను మంజూరు చేయాలని పేర్కొన్నారు. అంతేకానీ కిందిస్థాయి అధికారులతో పై స్థాయి అధికారుల పనితీరును పర్యవేక్షించే ఈ తిరోగమన ఉత్తర్వులను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను కొనసాగించే ఎంఈఓ పోస్టులను ఏళ్ల తరబడి ఇన్చార్జిలతో కొనసాగిస్తూ ఉన్నత పాఠశాలలను పర్యవేక్షించే డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్స్ పోస్టులను ప్రమోషన్స్ ద్వారా నింపకుండా ఏళ్ల తరబడి విద్య వ్యవస్థను కొనసాగిస్తున్న ప్రభుత్వం వెంటనే మండలానికి ఇద్దరు ఎంఈఓ పోస్టులను, శాసనసభ నియోజకవర్గానికి ఒక్క డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ పోస్టు లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

## ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడీ అరికట్టాలి



**.మంచిర్యాల ప్రతినిధి, జూన్ 24 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లాలో విద్యను వ్యాపారంగా మార్చుకొని విద్యార్థుల తల్లి తండ్రుల నుంచి లక్షల్లో ఫీజులు వాసులు చేస్తున్న అధికారులు పట్టించుకోవడం లేదని మాదిగ స్టూడెంట్ ఫోరం – జిల్లా అధ్యక్షులు వడ్లకొండ సంజయ్ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో విద్యను విద్య లాగా చూడకుండా వ్యాపారంగా మార్చుకొని అధిక దోపిడీ చేస్తున్న విధానాన్ని అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలలో బుక్స్, యూనిఫామ్, స్టేషనరీ అమ్ముతున్న పెట్టుకోకుండా నిమ్మకు నిరేత్తినట్టు చూసి చూడనట్టు వ్యవహారిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తల్లి తండ్రుల నుంచి రక్తం తగినట్టు అధిక మొత్తంలో ఫీజుల వాసులు చేస్తున్నారు. ఇకనైనా జిల్లా విద్య అధికారులు స్పందించి అక్రమాలకు పాల్పడుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో...కొండ్ర ఉదయ్ మాదిగ ,అట్కాపురం సమ్మయ్య మాదిగ,సిపెల్లి సాజన్ మాదిగ పాల్గొన్నారు.

### బిజెపి మున్సిపాలిటీ ప్రధాన

## కార్యదర్శిగా కందునూరి కుమార్



**సుల్తానాబాద్, జూన్ 24 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్య దర్శిగా పట్టణానికి చెందిన కందునూరి కుమార్ ఎన్నికయ్యారు. మంగళవారం జిల్లా బిజెపి అధ్య క్షులు సంజీవరెడ్డి కమిటీని ప్రకటించారు. ఈ సం దర్భంగా నూతనంగా నియామకం అయిన కందు నూరి,కుమార్ మాట్లాడుతూ బిజెపి బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. రానున్న మున్సిపల్ ఎ న్నికల తో పాటు సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నిక ల్లో బిజెపి పార్టీ విజయమే లక్ష్యంగా పనిచేస్తాన న్నారు. తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డికి ఇతర నాయకులకు కం దునూరి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

## మాదకద్రవ్యాల జోలికి వెళ్లొద్దు




**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 24(నినాదం న్యూస్):** మాదకద్రవ్యాల వినియోగంతో జీవితం అంధకారం అవుతుందని నస్పూర్ ఎస్ఐ ఉపేందర్ రావు పేర్కొన్నారు. మంగళవారం తీగల్ పహాడ్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు డ్రగ్స్ తో కలిగే అనార్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి, గుట్కా ఇతర మాదకద్రవ్యాలను వినియోగిస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాలకు విద్యార్థులు యువత ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు వారి ప్రవర్తనను నిశితం గా పరిశీలించాలని పేర్కొన్నారు. డ్రగ్స్ వినియో గానికి సంబంధించిన సమాచారం ఉంటే పోలీసులకు తెలపాలన్నారు.

### రైతు భరోసా నిధుల విడుదల చేయడంపై

## హర్షం వ్యక్తం చేసిన రైతులు

**చెన్నూర్ జూన్ 24 (నినాదం న్యూస్):** కోటపల్లి మండలంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల వేళ ఇచ్చిన హామీ మేరకు రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు వేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్న కోటపల్లి మండల రైతులు, కాంగ్రెస్ నాయకులు కోటపల్లి మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ వంశీ కృష్ణ చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన రైతులు కాంగ్రెస్ నాయకులు రైతు భరోసా పథకం కింద కేవలం 9 రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వం రూ.9వేల కోట్లను రైతుల ఖాతాల్లో నేరుగా జమ చేయడం విశేషంరైతు భరోసా పథకం ద్వారా రైతులు అప్పుల ఊబిలో నుంచి బయటపడే అవకాశం ఉంది.రైతులు ప్రభుత్వంపై నమ్మకం పెంచుకునేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు...చెన్నూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



కుర్మ రాజమల్ల గౌడ్ కోటపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ ప్రసాద్ తివారి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆలూరి సంపత్ దుర్గం వెంకటస్వామి బన్సీ నాయక్ తోట అశోక్ కామెర సంపత్ బోయిని నగేష్ దొర ఆకుదారి రమేష్ శశి పాల్ రెడ్డి కొండు వెంకటేష్ గుర్రం సమ్మయ్య పటేల్ రాళ్ళబండి వెంకటేష్ పాయిడ మహేష్ జెల్ల వెంకటస్వామి మళ్ళీ కార్జున్ పోచం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వర్షపు నీటితో ఇబ్బంది అవుతోంది

- ఇండ్లలో నీరు రావడం చర్యలు తీసుకోవాలి
- హైవే రోడ్డు పై బైఠాయించి కాలనీవాసుల ధర్నా



**ఆసిఫాబాద్, జూన్ 24 (నినాదం న్యూస్):** వర్షపు నీరు ఇండ్లలో రాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వాంకిడి మండలం బంబార గ్రామంలోని ఎస్సీ కాలనీవాసులు జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేక వర్షపు నీరంతా వచ్చి ఇండ్లలో చేరడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై పలు అధికారులు దృష్టి తీసుకెళ్ళిన ఎవరు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. దీంతో ఏటా వానాకాలంలో అవస్థలు పడాల్సి వచ్చిందని వాపోయారు. అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. గంట సేపు రోడ్డు పై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. తహసీల్దార్ కవిత వచ్చి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో కాలనీవాసులు ఆందోళన విరమించారు.

## అన్నదాతకు అండ కాంగ్రెస్ పార్టీ జెండా

**గోదావరిఖని జూన్ 24 (నినాదం న్యూస్):** పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ఆదేశాలతో అంతరాం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు హనుమాన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతుపండుగ కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిపారు. టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం, కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్ మాట్లాడుతూ, ప్రజా పాలన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ శాఖ



మాత్యులు శ్రీధర్ బాబు ల నాయకత్వంలో ప్రతి ఒక్క రైతుకి మంచి చేయాలనే ఉద్దేశంతో ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేయడం జరిగింది. అలాగే సన్నగింజలు వేసిన వారికి బోనస్ తో పాటు రైతు భరోసా పేరుతో తొమ్మిది రోజుల కాలంలో, తొమ్మిది వేల కోట్ల రూపాయలు వేసి అన్నదాతకు అండగా కాంగ్రెస్ పార్టీ జెండా అనే విధంగా ఇచ్చిన మాట ప్రకారం చేసి చూపించిన ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి రైతులందరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారూ. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు హనుమాన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్ది తిరుపతి గౌడ్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సత్తయ్య గౌడ్, అంతర్గం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొదురుపాక పవన్, సింగం కిరణ్ గౌడ్, దుర్శేటి శ్యాం, బరుపాటి శ్రీనివాస్, మెరుగు కుమారు, తమలవేణి కోటి, ఊరేటి మహేష్, వేముల కనకయ్య, అధిక సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాట తప్పని మడమ తిప్పని సీఎం రేవంత్ రెడ్డి

- రైతు భరోసా 9 రోజుల్లో రూ.9 వేల కోట్లు 70 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాలో జమ
- కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్



**సుల్తానాబాద్, జూన్ 24(నినాదం న్యూస్):** మాట తప్పని మడమతిప్పని ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చి లుక సతీష్ కొనియాడారు. ఆయన నేతృత్వంలో ని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి నిబద్ధ తగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. పెద్దపల్లి ఎ మ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశా ల మేరకు మంగళవారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద మండల కాం గ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి రైతు సంబరాలు ఘనంగా నిర్వహిం చారు. అనంతరం బస్టాండ్ వరకు ర్యాలీ గా వె ళ్లారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ. సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన మాట తప్పకుండా నిలబెట్టుకుంటున్నారు. రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, ప్రజల మనసు గెలు స్తున్నారని అన్నా రు. 70 లక్షల మంది రైతులకు 9 రోజుల్లో 9 వేల ఓట్ల రూపాయల రైతు భరోసా బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం, ప్రశంసనీ య మని ఆయన వెల్లడించారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దన్ నాయక్ దామోదర్ రావు, కిసాన్ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్య క్షుడు పన్నాల రాములు, బిరుదు కృష్ణ, పొన్నం చంద్రయ్య గౌడ్,అమిరీశెట్టి రాజలింగు, మీసా సత్యనారాయణ, తొర్రికొండ ప్రభాకర్, నన్ను బ య్, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## మొక్కలు నాటిన సోమారపు లావణ్య

**గోదావరిఖని జూన్ 24 (నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ మహిళా మోర్చా ఆదేశాల మేరకు మంగళవారం గౌట్ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో అమ్మ పేరు మీద మొక్కలు నాటడడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని మహిళా మోర్చా నాయకురాలు సోమరపు లావణ్య ఆధ్వర్యంలో 200 మొక్కల పైగా, కాలేజీ ప్రిన్సిపాల్ జై పాశం, లెక్చరర్స్ బి జె పి నాయకుల,స్కాట్స్, మహిళలు చేత నాటడం జరిగింది. తదనంతరం బస్టాండ్ ప్రాంగణంలో మహిళా మోర్చా ఆధ్వర్యంలో మారేడు, తులసి, ఉసిరి మరియు పూల మొక్కలు పంచడం జరిగింది . ఈ కార్యక్రమంలో లో స్టేట్ కౌన్సిల్



మెంబర్ సుల్వా లక్ష్మీనారాయణ, స్టేట్ ఎస్సీ మోర్చా నాయకులు కాశీపేట శివాజీ, పెద్దపల్లి రవీందర్, మహవ్వద రామన్న,మాజీ మాడల్ అదేక్ష్యులు గోపగాని నవీన్ గౌడ్, దాసరి శ్రీనివాస్, మేకల శివ, మేడి రాజు,శ్రవణ్, సిహెచ్ మంజుల, వనజ పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్‌కు ఎంపికైన విద్యార్థిని



**మంథని టౌన్ జూన్ 24 (నినాదం న్యూస్) :** దేశవ్యాప్తంగా ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉన్నత విద్యను అందించాలని లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ (ఎన్..ఎం..ఎం.. ఎస్) కు మంథని పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాల లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని గుడ్ల కీర్తనప్రియ ఎంపిక అయింది. గత నవంబర్లో దేశవ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షా ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. వీటిలో మంథని మండలం నుంచి ఒకే విద్యార్థి ఎంపిక కావడం విశేషం. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభగల పేద విద్యార్థులకు అందించే ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రతి సంవత్సరం రూ. 12 వేలు నాలుగు సంవత్సరాల అందనున్నాయి. భవిష్యత్తు చదువు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్షిప్ ను ప్రవేశపెట్టింది. ఈ స్కాలర్షిప్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన కీర్తనా ప్రియను ఆమె తల్లిదండ్రులను , విద్యార్థి ని ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు సన్మానించారు.

### రైతు భరోసా

## నిధుల విడుదలతో రైతుల్లో ఉత్సాహం

- ముఖ్యమంత్రి రేవంత్ శ్రీధర్ బాబు, తుమ్మల చిత్రపటాలకు పాలాభిషేకం
- సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



**మంథని జూన్ 24 (నినాదం న్యూస్):** రైతు భరోసా నిధుల విడుదల రైతుల్లో ఎనలేని ఆనందం నింపిందని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. మంగళవారం సాయంత్రం రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా మంథని మండలం సూరయ్య పల్లి రైతు వేదిక వద్ద రైతు నాయకులు భీముని వెంకటస్వామి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల చిత్రపటాలకు రైతులు, పలువురు నాయకులు పాలాభిషేకం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు తన సందేశం ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది రోజుల్లోనే 9,000 కోట్లను బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమ చేయడం విశేషమని అన్నారు. రైతు భరోసా తో రైతుల్లో భరోసా నిండిందని అన్నారు. ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమలు చేస్తున్న రైతు భరోసా పథకం నిధుల విడుదల ఈరోజుతో పూర్తయిందని తెలిపారు. ఈ సందర్భంగా రైతులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సురేష్, ఏడిఏ అంజని, ఏవో నవ్య, టీజీఇఆర్సి మెంబర్ శశిభూషణ్ కాచే, ఏఎంసి మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, పిఎసిఎస్ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్, ఆకుల రాజబాబు,నాయకులు మూల పురుషోత్తం రెడ్డి,గుండా పాపారావు, గుండా రాజు , కృష్ణ వంశీ, క్రాంతి, రవి, చాట్లపల్లి సంతోష్, గొల్లపల్లి శ్రీనివాస్, ఏఈవోలు,పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక సభ్యురాలి కుటుంబానికి బీమా అందజేత

**మంచిర్యాల ప్రతినిధి, జూన్ 24(నినాదం న్యూస్):** స్వయం సహాయక సంఘాల సభ్యుల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రుణ భీమా, ప్రమాద భీమా క్రింద మృతి చెందిన స్వయం సహాయక సంఘాల సభ్యుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్తో కలిసి చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రుణ భీమా క్రింద బ్యాంక్ రుణం తీసుకొని సక్రమంగా చెల్లిస్తున్న సమయంలో అకస్మాత్తుగా మృతి చెందినట్లయితే సభ్యురాలు చెల్లించవలసిన మిగిలిన రుణాన్ని గరిష్టంగా 2 లక్షల వరకు ప్రభుత్వం స్త్రీ నిధి ద్వారా చనిపో యిన సభ్యురాలి స్వయం సహాయక సంఘాల ఖాతాలో జమ చేస్తుందని, ప్రమాద భీమా క్రింద సభ్యురాలు నామినీగా నమోదు చేసిన కుటుంబ సభ్యులకు 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి విడతలో జిల్లాలోని బెల్లంపల్లి మండలం లో ఇద్దరు సభ్యులకు సంబంధించిన సంఘ సభ్యు లకు చెక్కులు అందజేసినట్లు తెలిపారు.

# 'ఉత్తమ జీపీ'గా గుర్తింపునకు పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**



**ములుగు (ప్రతినిధి, (నినాదం) :** ఎస్ఎస్‌జి సర్వేకు సంబంధించిన ఉత్తమ గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందడానికి గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టడమే కాకుండా వంద శాతం మరుగుదొడ్లను ప్రజలు వినియోగించుకునేలా గ్రామపంచాయతీ సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంపత్ రావుతో కలిసి స్వచ్ఛ సర్వేక్షణ్ 2025 వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు, గ్రామ పంచాయతీ సెక్రటరీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఎస్‌జి 2025 గాను వెయ్యి మార్కులకు 540 మార్కులు సాధించడానికి ఎంపీడీవోలు, ఎంపీఓలు, గ్రామ కార్యదర్శులు ప్రతి గ్రామంలో వంద శాతం మరుగుదొడ్లు ఉండేటట్లు చూసుకోవాలన్నారు. ప్రతి గ్రామాన్ని, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాలు, ప్రజలు సంచరించే ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రతి చోట ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజలను చైతన్యం చేయడానికి గోడలపై వాల్ పెయింట్ వేయించాలని ఆదేశించారు. ఎస్ఎస్ జి 2025 సర్వే పురస్కరించుకొని జిల్లాలకు ర్యాంకింగ్ ఇవ్వడం జరుగుతుందని, ప్రతి గ్రామాన్ని మంచి పరిశుభ్రతను పాటించే విధంగా కృషి చేస్తూ అవార్డు పొందేటట్లు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపిఓ దేవరాజు, డిప్యూటీ సిఈఓ రాజు, ఎంపిడిఓలు, ఎంపిఓలు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

**ప్రత్యేక బస్ టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలి**

జిల్లా ప్రజలు ప్రత్యేక బస్సు టూర్ ప్యాకేజీని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో ప్రత్యేక టూర్ ప్యాకేజీ పోస్టర్, ప్రచార కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూట్-1లో రామప్ప- భోగతా జలపాతం -మల్లూరు ఎక్స్‌ప్రెస్ బస్సు ద్వారా సందర్శనకు ఒక్కొక్కరికి రూ.530, అదే విధంగా రూట్-2 ద్వారా పంచారామాలు ప్రసిద్ధ 5 శివా క్షేత్రాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోట సందర్శనకు ఒక్కొక్కరికి రూ.2300లతో రెండు రోజు లు భక్తులు ఈ సౌకర్యాన్ని వినియోగించు కోవాలని ఆయన కోరారు. హనుమకొండ బస్సు స్టాండ్ నుండి ఈ నెల 27న పంచా రామాలు యాత్ర బస్సు బయలుదే రుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్-2 డిపో మేనేజర్ జ్యోత్స్న, కలెక్టరేట్ పరిపాలనా అధికారి రాజ్ కుమార్, జిల్లా అధికార, తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా రైతుల ఖాతాల్లో రూ.96.63 కోట్ల జమ**

రైతు భరోసా పథకం కింద మంగళవారం నాటికి జిల్లాలో 78,347 మంది రైతుల ఖాతాల్లో రూ.96 కోట్ల 63 లక్షలు నేరుగా జమ అయినట్లు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలిపారు. రైతుల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు భరోసా పథకం కింద ఈ నిధు లు పంపిణీ చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఈ సాయంతో రైతులు విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు అవసరాలు తీర్చుకునేందుకు అవకాశం కలుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ కావడం వల్ల పారదర్శకత సాధ్యమైం దని కలెక్టర్ వివరించారు. వ్యవసాయానికి ఈ నిధులు ఎంతగానో ఉపయోగపడతా యని ఆయన స్పష్టం చేశారు.

# గిరిజన ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తా..

**గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్‌కుమార్**





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం) :** రాష్ట్రంలోని గిరిజన ఉద్యోగులు ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మినిస్టర్ క్వార్టర్స్ లో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయనకు విన్నవించారు. గిరిజన సంక్షేమ గురుకులాల్లో గత 24 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిపై ఉద్యోగం చేస్తున్న 450 మంది నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులకు టైం స్కేల్ ఇంప్లిమెంట్ చేయాలని, 12 నెలల జీతాలు అమలు చేయాలని ,450 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులకు గ్రూపు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, నాన్ టీచింగ్ ఉద్యోగులు ఎవరైనా మరణిస్తే 40,000 వేల తక్షణ ఆర్థిక సాయం అందించాలని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. అలాగే నాన్ టీచింగ్ ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ 20 లక్షలు అందించాలాని, నాన్ టీచింగ్ కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులేషన్ చేయాలని కోరుతూ మంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన ఆయన అధికారులతో సమావేశమై సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

**మంత్రి గడ్డం వివేక్‌కు సన్మానం...**

ఎల్‌హెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక, ఉపాధి, మైనింగ్ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. మంత్రి అడ్లూరిని కలిసిన అనంతరం మినిష్టర్ క్వార్టర్స్‌లో ఉన్న మంత్రి వివేక్‌ను కలిసి శుబాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు అజ్మీర సుశీలభాయి, రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్‌నాయక్, ఖమ్మంజిల్లా అధ్యక్షులు తేజావత్ రాందాస్ నాయక్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు. ధరావత్ కిషన్‌నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు జర్పుల రాజ్‌కుమార్ నాయక్, ఖమ్మం మహిళా జిల్లా అధ్యక్షురాలు ధారావత్ జ్యోతిబాయ్ , ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జి తేజావత్ స్వాతిభాయ్, ఖమ్మం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ శేఖర్ నాయక్, మంచిర్యాల జిల్లాఅధ్యక్షులు జరుపుల రాజ్‌కుమార్ నాయక్, జరుకుల దసరు నాయక్, యేసుకుమార్, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీరమాన్ సింగ్ నాయక్ పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డు సమస్యకు ప్రత్యేక చర్యలు

**నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్**



**కరీంనగర్, జూన్ 24 (నినాదం న్యూస్) :** డంపింగ్ యార్డు సమస్యను పరిష్కరించేం దుకు నగరపాలక సంస్థ ద్వారా ప్రత్యేక చర్యలు తీస్కోవడం జరుగుతుందని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి, పారిశుద్యంలో భాగంగా మంగళవారం రోజు ఉదయం కమీషనర్ అధికారులతో కలిసి నగరంలో పర్యటించారు. పలు ప్రాంతాల్లో డంపింగ్ యార్డు కోసం స్థలాల అన్వేషణ చేశారు. నగరంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య పనులను తనిఖీ చేసి పరిశీలించారు. మొదటగా నగరంలోని జ్యోతిబా పూలే పార్కును సందర్శించి... పారిశుధ్యం, పార్కు నిర్వహణను పరిశీలించారు. గ్రీనరి, మొక్కల సంరక్షణ చేపడుతూ, పార్కు నిర్వహణ సక్రమంగా చేయాలని నిర్వహాకులను ఆదేశించారు. అనంతరం మంచిర్యాల చౌరస్తా, ఆదర్శనగర్ లో పారిశుధ్య పనులను పరిశీలించారు. పరిసరాల పై చెత్త వేసిన మెడికల్ షాపుకు జరిమాన విధించాలని ఆదేశించారు. అనంతరం డంపింగ్ యార్డు స్థల అన్వేషణ లో భాగంగా చింతకుంట, మల్కాపూర్ డంపింగ్ యార్డులను సందర్శించి పరిశీలించారు. డంపింగ్ యార్డుల స్థల వివరాలను అడిగి తెలుసుకొని అధికారులకు సలహాలు సూచనలు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, నగర ప్రజలకు డంపింగ్ యార్డు సమస్య పరిష్కరించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. చింతకుంట, మల్కాపూర్ డంపింగ్ యార్డులను సర్వే చేయాలని రెవెన్యూ శాఖ అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తిచేసి డంపింగ్ యార్డు విస్తీర్ణం వివరాలను అందించడంతో పాటు వాటి హద్దులను ఫిక్స్ చేయాలని కోరారు. అంతే కాకుండా నగర పారిశుధ్య పనుల పై అధికారులు సిబ్బంది ని ఆదేశించారు. నగర పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చెత్త కనబడకుండ అధికారులు సిబ్బంది చర్యలు తీస్కోవాలన్నారు. ఎక్కడైన చెత్త కనిపిస్తే సంబంధిత అధికారుల పై చర్యలు తప్పవన్నారు. చెత్త రోడ్లు, పరిసర ప్రాంతాల్లో వేయకుండ చూడాలని ఎవరైన చెత్తను ఎక్కడ పడితే అక్కడ నేస్తే వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. ఎక్కడ చెత్త పడిన ఎప్పటి కప్పుటు లిఫ్ట్ చేసి తరలించాలని కోరారు. ప్రతి స్వచ్ఛ ఆటోలు, ట్రాక్టర్లలో చెత్త వేరు చేయబడిన తర్వాతే డంపింగ్ యార్డుకు తరలివెల్లాలని అధికారులను కోరారు. నగర వ్యాప్తంగా సెగ్రిగేషన్ ప్రక్రియ సమర్థవంతంగా జరిగితేనే డంపింగ్ యార్డుకు చెత్త తగ్గుతుందని ఆ దిశగా తగిన చర్యలు తీస్కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమీషనర్ వేణు మాధవ్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ స్వామీ తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంట పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన కరీంనగర్ పోలీస్ కమిషనర్

**స్వాగతం పలికిన ఏసీపీ మాధవి, సీఐ రామకృష్ణ గౌడ్**

**ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం**

**సీసీ కెమెరాలను ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం**



**జమ్మికుంట, జూన్ 24 (నినాదం న్యూస్) :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని జమ్మికుంట పోలీస్ స్టేషన్‌ను మంగళవారం కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి ఇన్స్పెక్టర్ రామకృష్ణ గౌడ్ పూల మొక్కను అందించి కమీషనర్‌కు స్వాగతం పలికారు. అనంతరం సాయుధ దళ పోలీసుల గార్డు అందించిన గౌరవ వందనం ఆయన స్వీకరించారు. పోలీస్ స్టేషన్ హాజరు ఉన్న సిబ్బంది పరేడ్‌ను పర్యవేక్షించి, పరిసరాలను పరిశీలించారు. సిబ్బందికి అందించిన కిట్లను తనిఖీ చేసి, కేటాయించబడిన రెయిన్‌జాకెట్ వంటి వాటిని సక్రమంగా వినియోగించుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను పోలీస్ కమీషనర్ ప్రారంభించారు. ఈ కెమెరాలన్నీ పోలీస్ స్టేషన్‌లోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించబడి, 24 గంటలపాటు రికార్డు అయ్యేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని చోట్ల సీసీ కెమెరాల సంఖ్యను పెంచుతామని జమ్మికుంట ఇన్స్పెక్టర్ రామకృష్ణ వెల్లడించి నట్లు కమీషనర్ తెలిపారు. కెమెరాల ఏర్పాటుకు కృషి చేసిన ఇన్స్పెక్టర్ రామకృష్ణను పోలీస్ కమీషనర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలోని పలు కేసుల్లో పట్టుబడి స్వాధీనంలో ఉన్న వాహనాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హాజరులో ఉన్న సిబ్బందితో మాట్లాడి, వారికి కేటాయించిన విధులు, రికార్డుల నిర్వహణ, సీసీటీఎన్ఎస్ లో నమోదైన కేసుల వివరాలను సక్రమంగా పొందుపరచాలని సూచించారు. తెలంగాణ పోలీసులు వినియోగించే సీసీటీఎన్ఎస్ - 2.0, పిటిషన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఈ-సమన్ల జారీ, టీఎస్-కాప్, హెచ్ఆర్ఎంఎస్, ఈ-సాక్ష్య, టెక్ డాటం, ఐరాడ్ దర్పణ్, సీఈఐఆర్, సైబర్ క్రైమ్‌లో ఆర్థిక, ఆర్థికేతర నేరాలు, సీడీఆర్, పోర్టబుల్ ఫింగర్ ప్రింట్ డివైస్, బాడీ వార్న్ కెమెరాలు వంటి అన్ని రకాల సాఫ్ట్‌వేర్ అప్లికేషన్లపై పూర్తి స్థాయిలో పట్టు సాధించి, వాటిని రోజువారీ విధుల్లో విరివిగా వినియోగించాలని ఆదేశించారు. ఎఫ్.ఐ.ఆర్ ఇండెక్స్‌ను పరిశీలించి, పెండింగ్ కేసులపై సమీక్ష జరిపారు. వాటికి గల కారణాలను తెలుసుకొని, త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. నమోదైన సైబర్ నేరాల గురించి తెలుసుకొని, విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. నూతనంగా విధుల్లో చేరిన కానిస్టేబుళ్లకు పలు సూచనలుచేశారు. పోలీస్‌స్టేషన్‌లో అన్ని రకాల విధులను సక్రమంగా నేర్చుకోవాలన్నారు. రికార్డు నిర్వహణ, సీసీటీఎన్ఎస్, రిసెప్షన్, కోర్టు డ్యూటీ, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, బీట్, పెట్రోలింగ్, సమన్లు వంటి విధులను సీనియర్ల ద్వారా తెలుసుకోవాలని సూచించారు. నిజాయితీ, క్రమశిక్షణ, సమయపాలన తప్పనిసరని తెలిపారు. రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. ప్రతి నెలా వారికి సంబంధించిన నూతన సమాచారం ఎప్పటికప్పుడు సేకరించి నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట టౌన్ ఇన్స్పెక్టర్ రామకృష్ణలతో పాటు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

NINADAM CINEMA

# ధనుష్.. మీరెంత మంచి వారో..

**ప్రశంసలతో పోస్ట్ చేసిన రష్మిక**



కోలీవుడ్ స్టార్ ధనుష్, నాగార్జున, రష్మిక ప్రధాన పాత్రలో, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో రూపొందించిన తాజా చిత్రం 'కుబేర' సినిమా జూన్ 20న ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి షో నుంచే పాజిటివ్ టాక్‌ని సొంతం చేసుకున్న కుబేర.. మంచి వసూళ్లతో సత్తా చాటుతోంది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాల్లో అదిరిపోయే కలెక్షన్లు రాబడుతోంది. ఈ మూవీ ద్వారా నాగ్‌లో కొత్తకోణం కనిపించింది. ఇక ధనుష్ యాక్టింగ్‌కి తెలుగు ప్రేక్షకులు అయితే ఫిదా అయ్యారు. ఇందులో సమీరా పాత్రలో నటించిన రష్మిక కూడా ప్రేక్షకులను మెప్పించింది. అయితే తాజాగా తన కోస్టార్ ధనుష్ గురించి ఒక ఎమోషనల్ పోస్ట్‌ను సోషల్ మీడియాలో పంచుకుంది రష్మిక. 'మీతో అంత పెద్ద సినిమా చేసినప్పటికీ మనిద్దరిది ఒక్క సెల్ఫీ మాత్రమే ఉంది. మీరు అద్భుతమైన వ్యక్తి, మనం మట్లాడుకున్న ప్రతిసారీ వేర్వేరు నగరాల్లో ఉన్నాం. ఇద్దరం వేర్వేరు పనులు చేసుకుంటూ మాట్లాడుకునేవాళ్లం. విశ్రాంతి ఎంత ముఖ్యమో చర్చించేవాళ్లం. కానీ, విశ్రాంతి మాత్రం తీసుకోలేదు. కుబేర నటనపరంగానే కాదు.. నిజ జీవితంలోనూ మీరు చేసే పనులు ఎంతోమందికి ఆదర్శం. చుట్టూ ఉన్న వారితో ఎంతో మర్యాదపూర్వకంగా నడుచుకుంటారు. ముఖ్యంగా మీరు సెట్‌ల్లో నాకోసం తెచ్చిన లడ్డులను ఎప్పటికీ గుర్తుంచుకుంటాను. నాకు తమిళ డైలాగుల్లో మీరు చేసిన సహాయం.. నేను ఏదైనా డైలాగ్ చెప్పినప్పుడు మీరు ప్రశంసించిన తీరు. ఇవన్నీ చిన్న చిన్న విషయాలు కావచ్చు. కానీ, జీవితమంతా గుర్తుంటాయి' అంటూ ధనుష్ దిగిన సెల్ఫీ ని షేర్ చేశారు రష్మిక. తాజాగా రష్మిక మాటలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.





# విజయ్ లవ్‌లో త్రిష...

**అంటూ పుకార్లు**



ఓ స్టార్ హీరోతో హీరోయిన్ త్రిష రిలేషన్‌లో ఉన్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. సదరు హీరోతో కలిసి దిగిన ఫొటోను సోషల్ మీడియాలో త్రిష పంచుకుంటూ బర్త్‌డే విషెస్ తెలియజేయడం, అదే ఫొటోను ఆమె తల్లి షేర్ చేస్తూ హార్ట్ ఎమోజీ జోడించడం అందుకు కారణం. ఆ రూమర్స్‌పై త్రిష పరోక్షంగా స్పందించారు. ఇన్‌స్టాగ్రామ్ వేదిక గా ప్రేమపై పోస్టు పెట్టారు. పూర్తిగా ప్రేమలో మునిగిపోతే, అది కొందరిని తికమక చేస్తుందని పేర్కొన్నారు. తాజాగా కోలీవుడ్ హీరోయిన్ త్రిష చేసిన ఓ పోస్ట్ సోషల్ మీడియాలో రచ్చకు కారణమైంది. జూన్ 22న విజయ్ బర్త్ డే సందర్భంగా హ్యాపీ బర్త్ డే బెస్టెస్ట్ అని హగ్ సింబల్ జత చేసి విజయ్‌తో పక్క పక్కనే కూర్చున్న పిక్ షేర్ చేసింది త్రిష. అంతేనా ఈ ఫోటోకు త్రిష తల్లి సైతం లవ్ సింబల్స్ జోడించి ఇన్ స్టా స్టోరీ పెట్టింది. దాంతో త్రిష, విజయ్ మధ్య లవ్ అఫైర్ ఉందని నెటిజన్స్ వీరిని లవర్స్‌గా కన్ఫామ్ చేసారు. ఈ ఇద్దరూ డేటింగ్ చేస్తున్నారని చాలా కాలం వార్తలు వినిపిస్తున్నాయి. కానీ ఈ ఇద్దరు ఎప్పుడు వాటిని ఖండించలేదు. విజయ్ అండ్ త్రిష లవ్ బర్డ్స్ అంటూ ఇప్పటి నుండే కాదు.. ఎప్పటి నుండో గాసిప్స్ వినిపిస్తూనే ఉన్నాయి. ఇద్దరూ కలిసి జర్నీ చేయడం, కీర్తి సురేష్ పెళ్లికి గోవా వెళ్లడం కూడా వీరిద్దరూ ప్రేమలో ఉన్నారని కన్ఫర్మ్ చేస్తున్నారు నెటిజన్లు. రీసెంట్లీ గుడ్ పీపుల్, గుడ్ టైమ్స్ అంటూ ఓ పోస్ట్ పెట్టింది త్రిష. బర్త్ డే రోజు విజయ్ కుక్క పిల్లని ఎత్తుకున్న ఫోటో షేర్ చేసింది. కుక్క పిల్లను ఈ ఏడాదే ఫిబ్రవరిలో త్రిష దత్తత తీసుకుంది. అంటే ఆ ఫోటో రీసెంట్ గా తీసుకుంది. ఇద్దరు కలిసి త్రిష ఇంట్లో పార్టీ చేసుకున్నారన్న టాక్ నడుస్తోంది. త్రిష, విజయ్ 2004లో గిల్లీ సినిమాలో తొలిసారి జతకట్టారు. 2006లో ఆదితో పాటు రీసెంట్లీ లియోలోను కలిసి నటించారు. తన 25 సంవత్సరాల కెరీర్లో ఇప్పటి వరకు స్పెషల్ సాంగ్ చేయని త్రిష గోట్‌లో విజయ్ కోసం నర్తించింది. దీంతో ఈ ఇద్దరి మధ్య సమ్‌థింగ్ సమ్‌థింగ్ అనే చర్చకు బలం చేకూరింది.

# హిందీలో మజ్దూర్‌గా వస్తున్న రజనీకాంత్



తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఆగష్టు 14న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి వరుస ప్రమోషన్స్ నిర్వహిస్తున్నారు మేకర్స్. ఇదిలావుంటే ఈ సినిమాకు సంబంధించి తాజాగా హిందీలో టైటిల్‌ను మార్చారు మేకర్స్. హిందీలో ఈ సినిమాను 'మజ్దూర్' అనే పేరుతో తీసుకురాబోతున్నట్లు సమాచారం. మజ్దూర్ అంటే హిందీలో కార్మికుడు అని అర్థం. అయితే కూలీ అనే టైటిల్ బాగానే ఉన్నప్పటికి పేరు మార్చడంపై చాలా మంది నెటిజన్లు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు గతంలో వచ్చిన అమితాబ్ బచ్చన్ కూలీ (1983), గోవిందా కూలీ నెం. 1 (1995), వరుణ్ ధావన్ కూలీ నెం. 1 (2020) వంటి చిత్రాల కాపీరైట్ సమస్యల వల్లే ఈ పేరు మార్పు జరిగిందని కొన్ని నివేదికలు చెబుతున్నాయి.

# అనుపమ మూవీకి సెన్సార్ కష్టాలు



మలయాళ నటులు అనుపమ పరమేశ్వరన్, కేంద్రమంత్రి సురేష్ గోపి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ'. ప్రవీణ్ నారాయణన్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాను కాస్మోస్ ఎంటర్‌టైన మెంట్స్ నిర్మిస్తుండగా.. శృతి రామచంద్రన్, మాధవ్ సురేష్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జూన్ 27 ఈ సినిమా విడుదల కావాల్సి ఉండగా.. సెన్సార్ అభ్యంతరం వలన సినిమా వాయిదా పడినట్లు తెలు స్తుంది. ఈ సినిమాలో బాధితురాలి పాత్రకు జానకి అని దైవ సంబంధమైన పేరుని పెట్టడంపై ముంబై సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసింది. ఈ చిత్రంలో జానకి అనే పేరుతో ఓ మహిళ అత్యాచార బాధితురాలిగా న్యాయపోరాటం చేస్తుందని, అయితే 'జానకి' అనేది సీతాదేవికి మరో పేరు కావడంతో, అలాంటి పేరును అత్యాచార బాధితురాలికి పెట్టకూడదని సెన్సార్ బోర్డు పేర్కొన్నట్లు తెలుస్తోం ది. ఈ విషయంపై దర్శకుడు ప్రవీణ్ నారాయణన్ తన ఫేస్‌బుక్ పోస్ట్‌లో స్పందిస్తూ, జూన్ 27న విడుదల కావాల్సిన సినిమా వాయిదా పడిందని ధృవీకరించారు. ఈ నిర్ణయంపై మలయాళ సినీ పరిశ్రమలో తీవ్ర చర్చ జరుగుతోంది. ఫిల్మ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆఫ్ కేరళ జనరల్ సెక్రటరీ బి.ఉన్నికృష్ణన్ సెన్సార్ బోర్డు నిర్ణయాన్ని విమర్శించారు. దేవుళ్ల పేర్లు కలిగిన పాత్రలకు ఇటువంటి నిబంధనలు పెట్టడం విడ్డూరంగా ఉందని, ఇది కళాత్మక స్వేచ్ఛను అడ్డుకుంటుందని ఆయన అన్నారు. ఇలాంటి నిబంధనలు ఉంటే, హిందూ మతానికి చెందిన పాత్రలకు పేర్లు ఎంపిక చేసు కోవడం కష్టమవుతుందని ఆయన ప్రశ్నించారు. తిరువనంతపురంలోని ప్రాంతీయ సెన్సార్ కార్యాలయం ఈ చిత్రానికి v/+ సర్టిఫికేట్ జారీ చేసినప్పటికీ, ముంబైలోని ప్రధాన కార్యాలయం ఈ టైటిల్‌ను మార్చాలని డిమాండ్ చేయడంతో ఈ సమస్య తలెత్తింది. పేరు మార్చాల్సి వస్తే, సినిమాలోని అనేక సంభాషణలను కూడా మార్చాల్సి వస్తుందని మేకర్స్ ఆందోళన చెందుతున్నారు.

# మీనాకుమారి బయోపిక్‌లో కియారా అద్వానీ



బాలీవుడ్‌లో మళ్లీ బయోపిక్‌ల ట్రెండ్ జోరుగా కొనసాగుతున్నది. ఈ నేపథ్యంలో మరో బయోపిక్ తెరమీదకి రాబోతుంది. దివంగత నటి, 'ట్రాజెడీ క్వీన్' గా ప్రసిద్ధి చెందిన మీనా కుమారి జీవితం ఆధారంగా ఒక బయోపిక్ రాబోతున్నట్లు తెలుస్తుండగా.. ఈ చిత్రంలో కియారా అద్వాణీ మీనాకుమారి పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అలనాటి 'ట్రాజెడీ క్వీన్' మీనా కుమారి గురించి సినీ ప్రియులకు ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. 'బైజుబాన్రా', 'పాకీజా' వంటి క్లాసిక్ చిత్రాలతో భారతీయ సినిమా చరిత్రలో తనకంటూ ఒక సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మీనా కుమారి. ఆమె జీవితంలో దాగి ఉన్న భావోద్వేగాలు, బాధలు, కీర్తి, ప్రేమ.. ఇలా అన్నీ వెండితెరపై మరోసారి ప్రతిభావంతంగా ఆవిష్కరిం చేందుకు బాలీవుడ్ సిద్ధమవుతోంది. ఈ భారీ బయోపిక్‌కు ప్రఖ్యాత ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా స్వయంగా నిర్మించి, దర్శకత్వం వహించబోతున్నట్లు సమాచారం. ఫ్యాషన్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన మనీష్, ఇప్పుడు సినిమా దర్శకత్వంలో అరంగేట్రం చేయనుండగా, ఆయన తొలి చిత్రమే 'మీనా కుమారి' బయోపిక్ కావడం విశేషం. తాజా సమాచారం ప్రకారం, ఈ ప్రతిష్టాత్మక బయోపిక్‌లో కియారా అద్వాణీనే కథానాయికగా ఎంపికైనట్లు ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. మీనా కుమారి పాత్రలో నటించేందుకు పలువురు హీరోయిన్‌లు ఆసక్తి చూపినప్పటికీ, ఆ పాత్రకు అవసరమైన భావోద్వేగం, విలువ, గంభీరత కియారా నుంచే రావచ్చని చిత్ర బృందం బలంగా నమ్ముతోందట. ప్రస్తుతం స్క్రిప్ట్ పనులు తుది దశలో ఉన్నాయని, దీనిపై అధికారిక ప్రకటన త్వరలో వెలువడనుందని కియారా సన్నిహిత వర్గాలు వెల్లడించాయి.



# నవీన్ చంద్ర షో టైమ్ ట్రైలర్ విడుదల



టాలీవుడ్ యువ నటుడు నవీన్ చంద్ర, పోలిమేర ఫేం కామాక్షి భాస్కర్ల ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'షో టైమ్'. ఈ సినిమాకు మదన్ దక్షిణామూర్తి దర్శకత్వం వహిస్తుండగా.. నరేష్, రాజా రవీంద్ర ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. ఈ ట్రైలర్ చూస్తుంటే.. అనుకోకుండా మర్డర్ చేసిన నవీన్ చంద్ర కామాక్షి దంపతులు.. ఆ సమస్య నుంచి ఎలా బయటపడ్డారు అనే కథతో ఈ సినిమా రాబోతుంది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741